


www.aksharamtelugudaily.com

సుఖం అక్షరం
సామాన్యుడి అస్త్రం తెలుగు దినపత్రిక

సోమవారం 03 జూన్ 2024 ఎడిటర్ : షేక్ యాకూబ్ పాషా

పేజీలు : 12 సంపుటి : 07 సంచిక : 74 వెల : రూ.3/- కొత్తగూడెం తెలంగాణ

CIRCULATED BY : ADILABAB,, ASIFABAD, BHADRADRI KOTHAGUDEM, HYDERABAD, JAGITYAL, JAYASHANKER, JOGULABMA, KAMAREDDY, KHAMMAM, MAHABUBABAD, MAHABOODNAGAR, MANCHIRYAL, MEDCHAL, MALKAJGIRI, NAGARKARNOOL, NALGONDA, NIRMAL, NIJAMABAD, RAJANNA SIRICILLA, RANGAREDDY, SANGA REDDY, SIDDIPET, SURYAPET, VIKARABAD, WANAPARTHY, WARANGAL (RURAL), WARANGAL (URBAN), YADADRI

## అమరులకు సిఎం రేవంత్, మంత్రుల నివాళి

- **గన్‌పార్క్ వద్ద పుష్పాంజలి ఘటించిన నేతలు**

హైదరాబాద్,జూన2అక్షరం న్యూస్)

తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తోంది. ఇందులో భాగంగా తొలుత సీఎం రేవంత్‌రెడ్డి గన్‌పార్క్ అమరవీరుల స్థూపం వద్ద అమరులకు ఘనంగా నివాళి అర్పించారు. పుష్పగుచ్ఛం ఉంచి నివాళి

➤ మిగతా 2వ పేజిలో..

# బానిసత్వాన్ని తెలంగాణ సమాజం అంగీకరించదు

- ప్రేమను పంచడమే తప్పు..పెత్తనాన్ని సహించదు
- తెలంగాణ అస్థిత్వానికి, ఆత్మగౌరవానికి పట్టాభిషేకం
- పాలకులకు, ప్రజలకు మధ్య అడ్డుగోడలను బద్దలు కొట్టాం
- యువత ఆకాంక్షల మేరకు టిఎస్ స్థానంలో టిజిని తీసుకుని వచ్చాం
- మెగా డిఎస్సీ, ఉద్యోగా కల్పన సాకారం చేస్తున్నాం
- మద్దతు ధరలకు సకలంలో ధాన్యం కొంటున్నాం
- మూడు జోన్లుగా తెలంగాణ అభివృద్ధికి కృషి
- తెలంగాణ ఇచ్చిన మన్మోహన్, సోనియాలకు కృతజ్ఞతలు
- అందెశ్రీ జయజయహే తెలంగాణ రాష్ట్ర గీతంగా ఆవిష్కరణ
- పరేడ్ మైదానంలో జెండా ఆవిష్కరించి ప్రసంగించిన సిఎం రేవంత్ రెడ్డి





హైదరాబాద్,జూన2అక్షరం న్యూస్)

తెలంగాణ జీవనశైలి స్వేచ్ఛ అని.. ఇక్కడి ప్రజలు బానిసత్వాన్ని భరించరని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. ప్రేమను పంచడం, పెత్తనాన్ని ప్రశ్నించడం రాష్ట్ర ప్రజల తత్వమని చెప్పారు. సంక్షేమం ముసుగులో చెరబట్టాలని చూస్తే ఇక్కడి సమాజం సహించదన్నారు. పరేడ్ గ్రౌండ్‌లో నిర్వహించిన రాష్ట్ర ఆవిర్భావ వేడుకల్లో ఆయన మాట్లాడారు. జాతీయ జెండా ఆవిష్కరించి, పోలీస్ గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం మాట్లాడుతూ..కాంగ్రెస్ పాలనలో పాలకులు, పాలితుల మధ్య ఉన్న అడ్డుగోడలు బద్దలు కొట్టామని వివరించారు. ఇందిరా పార్కులో ధర్నాలకు అనుమతినిచ్చినట్లు చెప్పారు. ప్రతిపక్షానికి గౌరవం ఇచ్చామన్నారు. తెలంగాణ అస్థిత్వానికి, ఆత్మగౌరవానికి పట్టాభిషేకం జరిగి పదేళ్లు అవుతోందని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. ప్రత్యేక రాష్ట్రం కోసం ప్రాణాలర్పించిన అమరులకు నివాళులు అర్పించారు. ఆరు దశాబ్దాల కలను నెరవేర్చిన ఆ నాటి ప్రధాని మన్మోహన్ సింగ్, యూపీఏ చైర్ పర్సన్ సోనియా గాంధీకి కృతజ్ఞతలు తెలిపారు.బానిసత్వాన్ని తెలంగాణ భరించదని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. తెలంగాణ యువత కోరుకున్నట్టుగా టీఎస్ స్థానంలో టీజీ ఏర్పాటు చేశామని వివరించారు. తమ ప్రభుత్వం అధికారం చేపట్టే సమయానికి రాష్ట్రం 7 లక్షల కోట్ల

➤ మిగతా 2వ పేజిలో..



## ఎన్నికల్లో గెలుపోటములు సహజం

- అధికారంలో ఉన్నా లేకున్నా ప్రజలకోసం పనిచేస్తాం
- బస్సు యాత్రతో ప్రజల్లో మళ్లీ కదలిక వచ్చింది
- ఇప్పటికిప్పుడు ఎన్నికలు పెడితే 105 సీట్లు వస్తాయి
- ప్రొఫెసర్ జయశంకర్ సార్ లాంటి వారి వల్లనే తెలంగాణ ఉద్యమం
- ఎదరో పోరాటంలో ముందుకు దూకారు..నాటి పరిస్థితులే పురిగొల్పాయి
- తెలంగాణ భవన్‌లో బిఆర్ఎస్ అధినేత కెసిఆర్

హైదరాబాద్,జూన2అక్షరం న్యూస్)

ఎన్నికల్లో గెలుపోటములు సహజమని.. అధికారంలో ఉన్నా లేకున్నా ప్రజల కోసం పని చేయాలని బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ అన్నారు. హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో నిర్వహించిన రాష్ట్ర అవతరణ దశాబ్ది వేడుకల్లో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రజలందరికీ శుభాకాంక్షలు తెలిపారు. మనకు మనమే కాదని.. ప్రతి ఒక్కరికీ శుభాకాంక్షలు చెప్పుకోవాలని అన్నారు. కొన్ని క్షణాలు చాలా గొప్పగా ఉంటాయన.. కొన్ని క్షణాలు బాధగా ఉంటాయని చెప్పారు. అవి ఊహించుకుంటే ఇప్పుడు కూడా దుఃఖం వచ్చేలా ఉందని పేర్కొన్నారు. ప్రొఫెసర్ జయశంకర్ ఆజన్మ తెలంగాణ వాది అని.. ఈ సమయంలో ఆయన్ను స్మరించుకోకుండా ఉండలేమని అన్నారు.25 ఏళ్ల సుదీర్ఘ ప్రస్థానం ఈ గులాబీ జెండాది అని కేసీఆర్ అన్నారు. 'బీఆర్ఎస్ మహావృక్షం. అసెంబ్లీ ఎన్నికల్లో ఓడిపోయాక కొంత నైరాశ్యంలో ఉన్నాం. ఆ తర్వాత నేను బస్సు యాత్ర మొదలు పెట్టగానే మళ్లీ అదే గర్జన కనిపించింది. మోకాళ్ల ఎత్తు కూడా లేనోళ్లు ఏదేదో మాట్లాడుతున్నారు. బీఆర్ఎస్ ఖతం అయితది అంటున్నారు. వందకు వంద శాతం మళ్లీ బీఆర్ఎస్ ప్రభుత్వం వస్తుంది

➤ మిగతా 2వ పేజిలో..

## మోడీ వంద రోజుల భవిష్యత్ ప్రణాళిక

**పనులపై అధికారులతో సమీక్ష**

న్యూఢిల్లీ,జూన2(అక్షరం న్యూస్)

కేంద్రంలో మూడోసారి అధికారం భాజపాదేనంటూ ఎగ్జిట్ పోల్స్ అంచనాలు వెలువడడంతో కమలం పార్టీలో నూతనోత్సా హం కనిపిస్తోంది. ముందే చెప్పిన విధంగా వందరోజుల భవిష్యత్ ప్రణాళికపై ప్రధాని మోడీ దృష్టి సారించారు. అధికారం చేపట్టగానే

➤ మిగతా 2వ పేజిలో..

## స్థానిక ఎమ్మెల్సీలో బిఆర్ఎస్ విజయం

**కాంగ్రెస్ అభ్యర్థి మన్నె జీవన్‌రెడ్డినూ నవీన్ కుమార్ గెలుపు**

మహబూబ్‌నగర్,జూన2అక్షరం న్యూస్)

మహబూబ్‌నగర్ స్థానిక సంస్థల నియోజకవర్గ ఎమ్మెల్సీ ఉప ఎన్నికలో భారాస విజయం సాధించింది. కాంగ్రెస్ అభ్యర్థి మన్నె జీవన్‌రెడ్డిపై భారాస అభ్యర్థి నవీన్‌కుమార్‌రెడ్డి 109 ఓట్ల తేడాతో గెలుపొందినట్లు సమాచారం. మార్చి 28న పోలింగ్ నిర్వహించగా.. ఆదివారం ఓట్ల లెక్కింపు చేపట్టారు. ఉదయం 8 గంటల నుంచి మహబూబ్‌నగర్‌లోని

➤ మిగతా 2వ పేజిలో..

## ఫలితాల తరవాత బిఆర్ఎస్ ఖాళీ

- ఆ పార్టీలో ఒక్కరు కూడా మిగలరు
- మంత్రి పదవి రాకనే కెసిఆర్ తెలంగాణ ఉద్యమం
- సోనియాను పొగిడిని నోటితోనే తిడుతున్నారు
- ఫోన్‌ట్యాపింగ్‌లో ప్రభాకర్ రావు కీలకం
- ఆయన రాకుండా అడ్డుకుంటున్న కెసిఆర్
- హరీష్ రావును అమెరికా పంపి ఆపించిన కెసిఆర్
- మంత్రి కోమటిరెడ్డి సంచనల విషయాలు వెల్లడి

హైదరాబాద్,జూన2 అక్షరం న్యూస్)

లోక్‌సభ ఎన్నికల ఓట్ల లెక్కింపు తర్వాత భారాసలో ఎవరూ ఉండరని మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి అన్నారు. హైదరాబాద్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. భారాస అధినేత కేసీఆర్‌కు తెలంగాణ ప్రజలపై ఏమాత్రం ప్రేమ లేదన్నారు. మంత్రి పదవి రాలేదనే కారణంతోనే అప్పట్లో తెలంగాణ ఉద్యమం చేపట్టారని, అమాయకులను రెచ్చగొట్టారని విమర్శించారు. ఉద్యమ సమయంలో కేసీఆర్‌తో భోజనం చేయాలంటే రూ.లక్ష వసూలు చేసేవారని దుయ్యబట్టారు. తెలంగాణ ప్రజలంతా సోనియాగాంధీకి రుణపడి ఉండాలని చెప్పిన కేసీఆర్.. ప్రత్యేక రాష్ట్రం ఏర్పాటైన తర్వాత కుటుంబ సభ్యులతో కలిసి వెళ్లి ఆమె కాళ్లు మొక్కారని గుర్తు చేశారు. ' అధికారంలోకి వచ్చాక కేసీఆర్.. చేపలు, గొర్రెల పంపిణీ పేరిట రూ.వేల కోట్లు తిన్నారు. ప్రపంచంలో వింత అని చెప్పిన మేడిగడ్డ మూడేళ్లలో కూలిపోయింది. మేడిగడ్డకు మరమ్మతులు చేసినా గ్యారంటీలేదని ఎన్డీఎస్ఏ నివేదిక ఇచ్చింది. భారాస చేసిన రైతు రుణమాఫీ వడ్డీలకే సరిపోయింది. వందల ఎకరాలు ఉన్నవారికి కూడా రైతుబంధు వేశారు. 70 వేల మంది

➤ మిగతా 2వ పేజిలో..

## ఎగ్జిట్ పోల్స్ అంచనాలపై డైలాగ్ వార్

- కూటమికే అధికారం ఖాయం అన్న బుద్దా వెంకన్న
- కూటమి అధికారంలోకి రాకుంటే నాలుక కోసుకుంటానని సవాల్

విజయవాడ,జూన్2అక్షరం న్యూస్)

ఎగ్జిట్ పోల్స్ అంచనాల ఆంధ్రప్రదేశ్‌లో వైసీపీ- టీడీపీ నేతల మధ్య డైలాగ్ వార్‌కు దారితీసింది. ఒకరికొకరు పరస్పరం విమర్శలు గుప్పించుకుంటున్నారు. ఏపీలో వైసీపీ మరోసారి అధికారం చేపడుతుందని ఆరా మస్తాన్ ప్రకటించిన సంగతి తెలిసిందే.



➤ మిగతా 2వ పేజిలో..

## పనికి మాలిన చర్చలతో మనసు పాడుచేసుకోవద్దు

**ఎగ్జిట్‌పోల్ ఫలితాలకు వ్యతిరేక చర్చలపై పికె సలహా**

న్యూఢ్లీ,జూన్2అక్షరం న్యూస్)

కొందరు చేపట్టే అనవసర రాజకీయ చర్చలు వింటూ సమయం వృథా చేసుకోవద్దని ప్రశాంత్ కిశోర్ ప్రజలకు సలహా ఇచ్చారు. పలు ఎగ్జిట్ పోల్స్ ఫలితాలు తన అంచనాలకు అనుకూలంగా వెలువడిన తర్వాత ఆయన సామాజిక మాధ్యమం ఎక్స్‌లో తొలిసారి స్పందించారు. ఈసారి ఎప్పుడైనా ఎన్నికలు.. రాజకీయాలపై చర్చలు జరుగుతుంటే బూటకపు జర్నలిస్టులు, నోరేసుకుపడే రాజకీయ నాయకులు, స్వయం ప్రకటిత సోషల్ మీడియా మేధావుల పనికిమాలిన చర్చలు, విశ్లేషణలపై మీ సమయం వృథా చేసుకోవద్దని ప్రజలకు పీకే సలహా ఇచ్చారు. సార్వత్రిక ఎన్నికల్లో భాజపా 300కు పైగా సీట్లు సాధిస్తుందని ప్రశాంత్ కిశోర్ మొదటి నుంచి చెబుతున్న సంగతి తెలిసిందే. ఇటీవల కూడా ఆయన చేసిన ఎక్స్ పోస్టులో తన అంచనాల్లో ఎలాంటి మార్పు ఉండదనే ఉద్దేశం కనిపించింది. కానీ, కొన్నాళ్ల క్రితం ఒక ఇంటర్వ్యూలో.. ప్రశాంత్ కిశోర్ గతంలో చేసిన అంచనాలు తలకిందులైన విషయాన్ని ప్రస్తావించారు. ఆ క్రమంలోనే జర్నలిస్టుకు, కిశోర్‌కు మధ్య తీవ్ర వాగ్వాదం జరిగింది. ఈ నేపథ్యంలో ఆయన ప్రత్యర్థులను సవాలు చేస్తూ సోషల్ మీడియాలో పోస్టులు కూడా పెట్టారు. నిరాశలో కూరుకుపోయిన వారికి ఒక సలహా ఇచ్చారు. 'జూన్ 4న మీ గొంతు తడారిపోకుండా నీళ్లు దగ్గర పెట్టుకోండి' అని ఎద్దేవా చేశారు. 2021లో వెస్ట్ బెంగాల్‌లో తృణమూల్ కాంగ్రెస్ మెజార్టీ సాధిస్తుందని ఆయన వేసిన అంచనా నిజమైందని ఈ సందర్భంగా గుర్తుచేశారు. ఆంధ్ర ప్రదేశ్‌లో కూడా వైకాపా ప్రభుత్వానికి ఎన్నికల ఫలితాలు షాక్ ఇస్తాయని ఆయన జోస్యం చెప్పిన విషయం తెలిసిందే. ఇక్కడ ఎన్డీఏ కూటమి భారీగా సీట్లను సాధిస్తుందని పేర్కొన్నారు. ఇక దేశ వ్యాప్తంగా తూర్పు, దక్షిణ భారతంలోనూ భాజపా సీట్లు, ఓట్లశాతం పరంగా గణనీయమైన పురోగతి కనబరుస్తుందని తెలిపారు. భాజపాను అడ్డుకునేందుకు ప్రతిపక్షానికి అవకాశాలు ఉండేవని.. కానీ, బద్ధకం, తప్పుడు వ్యూహాలతో వాటిని కాలదన్నుకుందని విశ్లేషించారు.



# బానిసత్వాన్ని తెలంగాణ సమాజం అంగీకరించదు

➢ మొదటి పేజీ తరువాయి



అప్పుల్లో ఉందని రేవంత్ గుర్తుచేశారు. రాష్ట్ర సంపద పెంచడం, ఆర్థిక పునరుజ్జీవనం సాధించడం కోసం కృషి చేస్తున్నామని స్పష్టం చేశారు. తెలంగాణ అభివృద్ధికి కంకణబద్ధులై పనిచేస్తున్నామని వివరించారు. తెలంగాణ రాష్ట్రాన్ని మూడు జోన్లుగా విభజిస్తున్నామని సీఎం రేవంత్ స్పష్టం చేశారు. హైదరాబాద్ నుంచి ఔటర్ రింగ్ రోడ్ వరకు అర్బన్ తెలంగాణగా ఉంటుందని వివరించారు. ఔటర్ రింగ్ రోడ్ నుంచి రీజనల్ రింగ్ రోడ్ వరకు సబర్బన్ తెలంగాణ అని.. రీజనల్ రింగ్ రోడ్ నుంచి తెలంగాణ సరిహద్దు వరకు గల ప్రాంతాన్ని గ్రామీణ తెలంగాణగా పరిగణిస్తామని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. అంతకుముందు జాతీయ పతాకాన్ని సీఎం ఆవిష్కరించి పోలీసుల నుంచి గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం రాష్ట్ర గీతం 'జయ జయహే తెలంగాణ'ను సీఎం రేవంత్ విడుదల చేశారు. తెలంగాణ డ్రీమ్-2050 మాస్టర్ ప్లాన్ తయారు చేస్తున్నామని చెప్పారు. తెలంగాణ వచ్చి పదేళ్లయినా రాష్ట్ర గీతం లేదు. అందెశ్రీ రాసిన 'జయ జయహే తెలంగాణ' రాష్ట్ర గీతంగా ఉండాలని అనుకున్నాం. ఇప్పుడు రాష్ట్ర గీతంగా అధికారికంగా ప్రకటిస్తున్నాం. జాతి చరిత్రకు అద్దంపట్టేదే రాష్ట్ర చిహ్నం. జాతి చరిత్ర మొత్తం నిక్షిప్తమై ఉండేది అందులోనే. సూచనలకు అనుగుణంగా నూతన చిహ్నాన్ని రూపొందిస్తున్నాం. ప్రజల ఆకాంక్షల మేరకు టీఎస్‌ను.. టీజీగా మార్చాం.

సగటు గ్రామీణ మహిళా రూపమే తెలంగాణ తల్లి రూపంగా ఉండాలని రేవంత్ అన్నారు. తెలంగాణను 3 జోన్లుగా విభజన చేస్తున్నట్లు సీఎం రేవంత్‌రెడ్డి ప్రకటించారు. హైదరాబాద్ ఓఆర్ఆర్ పరిధిలో ఉన్న ప్రాంతం అర్బన్ తెలంగాణ, ఓఆర్ఆర్ నుంచి రీజినల్ రింగ్‌రోడ్డు ప్రాంతం వరకు సబ్ అర్బన్ తెలంగాణ, రీజినల్ రింగ్ రోడ్డు నుంచి తెలంగాణ సరిహద్దు వరకు గ్రామీణ తెలంగాణగా ఏర్పాటు చేస్తామని తెలిపారు. మూడు ప్రాంతాలకూ త్వరలో అభివృద్ధి ప్రణాళికలు ప్రకటిస్తామని తెలిపారు. త్వరితగతిన రీజినల్ రింగు రోడ్డు పూర్తిచేస్తామన్నారు. తాలు, తరుగు లేకుండా ధాన్యం కొంటున్నాం. తడిసిన ధాన్యాన్ని కూడా మద్దతు ధరకే కొంటున్నాం. రైతుల ఖాతాల్లో రూ.7,500 కోట్లు జమ చేశాం. మూసీ సుందరీకరణ కార్యక్రమాన్ని చేపడతాం. దీనికోసం రూ.వెయ్యి కోట్లు కేటాయించాం. ప్రజల అవసరాలకు తగినట్లు మెట్రో విస్తరణ జరుగుతుంది. తక్కువ ఖర్చుతో ఎక్కువ నీరు ఇచ్చే ప్రాజెక్టులకు తొలి ప్రాధాన్యత ఇస్తాం. డ్రగ్స్, గంజాయిని ఉక్కుపాదంతో అణచివేస్తాం అని వివరించారు. ఈ అంశంలో ఎంతటి వారున్నా వదిలిపెట్టం. మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం, ఆరోగ్యశ్రీ పరిధి రూ.10లక్షలకు పెంపును అమలు చేశాం. తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్‌ను ప్రక్షాళన చేశాం. 30వేల మందికి ఉద్యోగ అవకాశాలు కల్పించాం. 11,062 పోస్టులతో మెగా డీఎస్సీకి నోటిఫికేషన్ ఇచ్చాం. ఈ ఏడాది 4.50లక్షల ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేసి రూ.22,500కోట్లు కేటాయించాం. మండల కేంద్రాల్లో అంతర్జాతీయ మోడల్ స్కూళ్ల నిర్మాణం మా బాధ్యత. స్కిల్ యూనివర్సిటీలను ఏర్పాటు చేస్తున్నాం అని రేవంత్‌రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపిలు, రాజకీయ పార్టీల నేతలు. సిఎస్ శాంతి కుమారి, డిజిపి రవిగుప్తా తదితరులు పాల్గొన్నారు.

# అమరులకు సిఎం రేవంత్, మంత్రుల నివాళి

➢ మొదటి పేజీ తరువాయి



అర్పించి శ్రద్ధాంజలి ఘటించారు. ఆయనతోపాటు మంత్రులు, ఇతరులు కూడా పుష్పాంజలి ఘటించారు. రాష్ట్ర సాధన కోసం ప్రాణాలర్పించిన వారి సేవలను గుర్తు చేశారు. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, పొన్నం ప్రభాకర్, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, దామోదర రాజనర్సింహ, సీతక్క, తుమ్మల, కాంగ్రెస్ ఎమ్మెల్యేలు అమర వీరుల స్తూపానికి నివాళి అర్పించారు. అమరుల స్థూపాన్ని సర్వాంగ సుందరంగా పూలతో అలంకరించారు. మరోవైపు వేడుకల్లో భాగంగా హైదరాబాద్‌లోని ట్యాంక్‌బండ్ పరిసరాలను సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దారు. అనంతరం పరేడ్ మైదానంలో జాతీయ జెండా ఆవిష్కరణ, ఇతర కార్యక్రమాల్లో సిఎం పాల్గొన్నారు. ట్యాంక్‌బండ్‌పై ఉత్సవాలను వైభవంగా నిర్వహించేలా ఏర్పాట్లు చేశారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలు ఉట్టిపడేలా రాష్ట్రంలోని వివిధ జిల్లాలకు చెందిన కళాబృందాలతో ప్రత్యేక ప్రదర్శనలు ఏర్పాటు చేసారు.

# ఫలితాల తరవాత బిఆర్‌ఎస్ ఖాళీ

➢ మొదటి పేజీ తరువాయి

టీచర్లు రిటైర్ అయినా డీఎస్సీ నిర్వహించలేదు' అని కోమటిరెడ్డి విమర్శించారు. కానీ తాము అలా కాకుండా పంద్రాగస్టుకు రూ.2 లక్షల రుణమాఫీ చేయబోతున్నామని పునరుద్ఘాటించారు. ఇకపోతే ఫోన్ ట్యాపింగ్ కేసులో సంచలన విషయాలను మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డిబయటపెట్టారు. ఈ కేసు విషయంలో అన్ని విషయాలు ఒక్కొక్కటిగా బయటకు వస్తుండటంతో మాజీ మంత్రి హరీశ్‌రావు దొంగచాటుగా గత సీఎండీ ప్రభాకర్ రావును అమెరికా వెళ్లి కలిసి వచ్చారని ఆరోపించారు. మే 26న ఎమిరేట్స్ విమానంలో హరీశ్‌రావును కేసీఆర్ అమెరికా పంపారని విమర్శించారు. గత సీఎండీ ప్రభాకర్‌కి ఎప్పుడు ఫోన్ చేసినా హాస్పిటల్లో ఉన్నానని చెప్పేవాడన్నారు. అసెంబ్లీకి వచ్చే మొహం కేసీఆర్‌కి లేదన్నారు. అమెరికా వెళ్లి ప్రభాకర్ రావును కలవలేదని ప్రమాణం చేయడానికి హరీశ్ సిద్ధమా అని సవాల్ విసిరారు. ఎవరికి చెప్పకుండా అమెరికా వెళ్లాల్సిన అవసరం హరీశ్‌రావుకి ఏమొచ్చిందని నిలదీశారు. ఎన్ని రోజులైనా కేసీఆర్‌ని వదిలిపెట్టేది లేదని హెచ్చరించారు. ప్రభాకర్ రావును వెంటనే వచ్చి పోలీసులకు లొంగిపోవాలని కేసీఆర్ చెప్పాలన్నారు. కేసీఆర్ కూడా తన తప్పు ఒప్పుకోవాలని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి కోరారు. ఫోన్ ట్యాపింగ్ చేసిన ప్రభాకర్ రావును కలవడానికే హరీష్ అమెరికా వెళ్లారని ఆరోపణలు చేశారు. మంత్రి కోమటిరెడ్డి నివాసంలో ఆదివారం మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కోమటిరెడ్డి మాట్లాడుతూ.... ప్రభాకర్ రావు ఇండియాకు రాకుండా ఆపేందుకే హరీష్ అమెరికా వెళ్లారన్నారు. ట్యాపింగ్ చేస్తూ భార్యాభర్తల ఫోన్లు కూడా విన్నారని... ప్రభాకర్ రావు అప్రూవర్‌గా మారితే ఇబ్బంది అవుతుందని కేసీఆర్ భయపడు తున్నారన్నారు. కేసీఆర్‌కు తెలంగాణ ప్రజలపై ప్రేమ లేదని చెప్పారు. తెలంగాణ జిన్నా లాగా కేసీఆర్ మారారని ఎద్దేవా చేశారు. జిన్నా కూడా ఒకరోజు ముందే స్వాతంత్ర్య దినోత్సవాన్ని చేసుకునే వారని సెటైర్లు గుప్పించారు. కేసీఆర్ కూడా ఒకరోజు ముందే తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం చేసుకున్నారని విమర్శించారు. రాక్షస పాలన పోయిందని తెలంగాణ ప్రజలు భావిస్తున్నారన్నారు. మంత్రి పదవి రానందుకే కేసీఆర్ తెలంగాణ వాదం ఎత్తుకున్నారని దెప్పిపొడిచారు. ఉద్యమంలో కేసీఆర్ కోట్ల రూపాయలు వసూలు చేశారని విమర్శలు గుప్పించారు. ఉద్యమ సమయంలో కేసీఆర్ రాజీనామాలు చేసింది కలెక్షన్ల కోసమేనని విమర్శించారు. ఏఐసీసీ అగ్రనేత సోనియాగాంధీ లేకపోతే తెలంగాణ వచ్చేది కాదని కేసీఆర్ అసెంబ్లీలో చెప్పాలేదా అని ప్రశ్నించారు. కేసీఆర్ హయాంలో ఒక్క డీఎస్సీ కూడా ప్రకటించలేదని అన్నారు. జగన్ చేసిన మోసంతో కేసీఆర్ తెలంగాణను ఎండబెట్టారని ఆరోపణలు చేశారు. వరి వేస్తే ఉరే అని రైతులకు చెప్పి కేసీఆర్ మాత్రం వరి వేసుకున్నారని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి పేర్కొన్నారు.

# ఎన్నికల్లో గెలుపోటములు సహజం

➢ మొదటి పేజీ తరువాయి

రైతు బంధు ఊరికనే ఇవ్వలేదు. స్థిరీకరణ కోసం ఇచ్చాం. చేప పిల్లలు, గొర్రెలు ఇస్తుంటే కూడా అవమానించారు. బీఆర్ఎస్ హయాంలో గ్రామీణ ఆర్థిక వ్యవస్థను పరిపుష్టం చేశాం. ఎన్ని చేసినా కొంత విష గాలి వస్తుంది. ఆ గాలికి జనం కొంత అటు వైపు మొగ్గుచూపారు. గులాబీ జెండా పుట్టిందే తెలంగాణ రక్షణ కోసం. ప్రజలు ఏ పాత్ర ఇస్తే ఆ పాత్రలో పని చేయాలి. కరెంట్ విషయంలో ప్రభుత్వం తీరు బాధాకరం. రైతులకు విత్తనాలు గత పదేళ్లలో సక్రమంగా ఇచ్చాం. మళ్లీ ఇప్పుడు కాంగ్రెస్ హయాంలో లైన్లో నిల్చోవాల్సిన పరిస్థితి వచ్చింది. ఈ ప్రభుత్వానికి రోజులు దగ్గర పడ్డాయి. ఇప్పటికిప్పుడు ఎన్నికలు జరిగితే బీఆర్ఎస్ కు 105 అసెంబ్లీ సీట్లు వస్తాయ్. మహబూబ్ నగర్ ఎమ్మెల్సీ గెలిచాం. నల్గొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో రాకేష్ రెడ్డి విజయం ఖరారైంది. లోక్ సభ ఎన్నికల్లో ఎన్ని సీట్లు వచ్చినా ఇబ్బంది లేదు. నూతన ఉద్యమ పంథా అవివాహకరించాల్సిన అవసరం ఉంది. తెలంగాణ ప్రజల పరిరక్షణెళి ధ్యేయంగా పనిచేద్దాం.' అని కేసీఆర్ బీఆర్ఎస్ శ్రేణులకు పిలుపునిచ్చారు. '1999లో అంతకు ముందు కాలంలో తెలంగాణ అనుభవించిన బాధ ఊహించుకుంటే ఇప్పుడు దుఃఖం వచ్చే పరిస్థితి ఉంది. యావత్ తెలంగాణ కరువులు, వలసలు, కరెంట్ కోతలు, ఆత్మహత్యలు, చేనేత కార్మికుల ఆకలి చావులకు నెలవుగా ఉండేది. సరైన వ్యూహం లేకపోవడం వల్లే 1969 ఉద్యమం విఫలమైంది. 2001లో కాదు. 1999లోనే తెలంగాణ ఉద్యమం ప్రారంభమైంది. ఉద్యమ రూపాలు గుర్తు చేసుకుంటే ఇప్పటికీ ఒళ్లు పులకరిస్తుంది.' అని కెసిఆర్ పేర్కొన్నారు. మన భాష మాట్లాడుతుంటే నవ్వుతారో ఏమో అనుకునే స్థాయి ఆనాడు ఉండేదని కేసీఆర్ అన్నారు. గతంలో తెలంగాణ అనే పదాన్ని పలకవద్దని అప్పటి స్పీకర్ అసెంబ్లీలో అన్నారని.. ఇక్కడి భాష స్వచ్ఛమైన తెలుగు కాదని కొందర హేళన చేశారని గుర్తు చేశారు. 'వలసలు పోతుంటే ఆనాటి కాంగ్రెస్ ప్రభుత్వం, నాయకులు కనీసం ఆపలేదు. స్ట్రీట్ ఫైట్ కాదు స్టేట్ ఫైట్ అయితే చేస్తా అని వచ్చా. మళ్లీ ఉద్యమం నేను మొదలుపెట్టాను. అనేక పోరాటాల తర్వాత ప్రత్యేక రాష్ట్రం సాధించుకున్నాం. పాతాళంలో ఉన్న తెలంగాణను పైకి తీసుకొచ్చాం. పాటతోనే మొత్తం తెలంగాణ చరిత్ర తెలిసేది. చరణంలోనే మొత్తం తెలవాలి. అందుకే తెలంగాణ పాటతో పుట్టింది.' అని అన్నారు.తెలంగాణ జాతిపిత జయశంకర్ సార్‌ను ఆజన్మ తెలంగాణవాదిగా బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ కీర్తించారు. జయశంకర్ సార్ తెలంగాణ గురించి చేసిన పోరాటాలను గుర్తుచేశారు. ఈ సందర్భంగా కేసీఆర్ భావోద్వేగానికి గురయ్యారు. ఆ రోజుల్లో తెలంగాణ గురించి మాట్లాడుడే కష్టంగా ఉండెనని, నాటి శాసనసభ స్పీకర్ యనమల రామకృష్ణుడు తెలంగాణ అనే పదం ఉపయోగించవద్దని చెప్పారని, వెనుకబడిన ప్రాంతం అనాలని శాసనసభముఖంగా వ్యాఖ్యానించారని కేసీఆర్ గుర్తుచేశారు. జయశంకర్ సార్ గురించి ఇంకా చాలా విషయాలు చెప్పారు.'ఆనాడు నా సలహాదారుగా, సహచరుడిగా రాజీలేని పోరాటం చేసిన వ్యక్తి మాన్యులు ప్రొఫెసర్ జయశంకర్ సార్. అయన అన్ని సందర్భాల్లో నాతోపాటు ఉండేవారు. ఆయన చాలా గొప్పవారు. కఠోరమైన సిద్ధాంతాలను నమ్మే పెద్దలు కూడా ఒక సందర్భం వచ్చిందంటే దాన్ని పక్కనపెట్టి కొన్ని పనులు చేస్తారు. ప్రొఫెసర్ జయశంకర్ గారి గొప్పతనం ఏమిటంటే ఆయన ఆజన్మ తెలంగాణ వాది. 14, 15 ఏళ్లు నేను ఆయనతో కలిసి పనిచేసిన. అనేక సందర్భాల్లో ఆయన తెలంగాణ వ్యథల గురించి చెప్పేవారు. ఈ సందర్భంలో ఆయనను స్మరించుకోకుండా నేను ఉండలేను. అలాంటి మనుషులు ప్రపంచంలో అరుదుగా ఉంటారు' అని కేసీఆర్ అన్నారు. మీ ప్రస్థానం ఎలా మొదలైంది సార్ అని జయశంకర్ సార్‌ను అడిగితే.. ఆంధ్రావాళ్లు చేసిన హేళనల గురించి చెప్పారు. నాడు హైదరాబాద్ రాష్ట్రంలో తన బాల్యంలో వరంగల్‌లోని మర్కజి స్కూల్‌లో జరిగిన సంఘటన గురించి చెప్పారు. నాడు ఆ స్కూల్‌లో ఆయన విద్యార్థి. ఆ పాఠశాలకు ఆంధ్రా ప్రాంతం నుంచి అయ్యదేవర కాళేశ్వర్‌రావు లాంటి వాళ్లు వచ్చి తెలంగాణను ఎగతాళి చేసేవారు. తెలంగాణ వాళ్లను ఆంధ్రాతో విలీనానికి మానసికంగా సిద్ధం చేసే ప్రయత్నాలు జరిగాయన్నారు. అలాంటి ప్రయత్నంలో భాగంగానే ఒకసారి అయ్యదేవర కాళేశ్వర్‌రావు మర్కజి స్కూల్‌కు వచ్చి తెలంగాణ భాష గురించి అవమానకరంగా మాట్లాడారని, దాంతో తోటి విద్యార్థులతో కలిసి తాము జై తెలంగాణ నినాదాలు చేశామని, అతనిపై రాళ్లు విసిరామని చెప్పారు. అప్పుడు తమపై లాఠీచార్జి చేశారని తెలిపారు. అదే తెలంగాణ ప్రాంతంలో జరిగిన తొలి లాఠీ చార్జి' అని కేసీఆర్ చెప్పారు. ఆ సంఘటనతో ఆయన తెలంగాణ అస్థిత్వం కోల్పోవద్దని, తెలంగాణ తెలంగాణగనే ఉండాలని నిర్ణయించుకుని పోరాట పంథా ఎంచుకున్నారు. నాటి ముఖ్యమంత్రి బ్రహ్మానందరెడ్డి పిలిచి బెదిరించినా జయశంకర్ సార్ బెదరలేదు. పోరాట పంథాను వీడలేదు. అలా అనేక సందర్భాల్లో ఆయన బెదిరింపులను ఎదుర్కొన్నారు. తెలంగాణ కోసం జరిగిన పోరాటాన్ని అణచడం కోసం నాటి ప్రభుత్వాలు చేసిన ఘోరాలు అన్నింటికి ఆయన సాక్షి. 1969 ఉద్యమంలో కూడా చాలా మంది పెద్దలు పోరాటం చేశారు. నల్లగొండ జిల్లాకు చెందిన విజయసింహారెడ్డి తండ్రి కృష్ణారెడ్డి పోరాటంలో అగ్రభాగాన ఉండేవారు. పోచారం శ్రీనివాస్‌రెడ్డి 1969లో ఇక్కడి పాలిటెక్నిక్ కాలేజీలో ఇంజినీరింగ్ విద్యార్థిగా ఉంటూ అనేకసార్లు లాఠీ దెబ్బలు తిని, జైలుకు వెళ్లారు. ఇలా అనేక మంది తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం కోసం కొట్లాడింద్రు. వాళ్లందరికి మనం తలెత్తి మొక్కాల్సిందే' అని కేసీఆర్ అన్నారు.

# స్థానిక ఎమ్మెల్సీలో బిఆర్‌ఎస్ విజయం

➢ మొదటి పేజీ తరువాయి

ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాలలో కౌంటింగ్ నిర్వహించారు. ఈ ఎమ్మెల్సీ స్థానం పరిధిలో మొత్తం 1,439 మంది ఓటర్లు ఉండగా.. 1,437 మంది ఓటుహక్కు వినియోగించుకున్నారు. కౌంటింగ్ కోసం మొత్తం ఐదు టేబుళ్లు ఏర్పాటు చేశారు. 1437 ఓట్లలో 21 చెల్లనివిగా గుర్తించారు. మిగిలిన 1416 ఓట్లలో నవీన్‌కుమార్‌రెడ్డికి 762, మన్నె జీవన్‌రెడ్డికి 653, స్వతంత్ర అభ్యర్థికి ఒక్క ఓటు వచ్చాయి. భారాస అభ్యర్థి విజయాన్ని అధికారికంగా ప్రకటించాల్సి ఉంది.మహబూబ్‌నగర్ స్థానిక సంస్థల ఎమ్మెల్సీగా ఉన్న కసిరెడ్డి నారాయణరెడ్డి శాసనసభ ఎన్నికల్లో కల్వకుర్తి నియోజకవర్గం నుంచి కాంగ్రెస్ తరఫున పోటీచేసి ఎమ్మెల్యేగా గెలుపొందడంతో ఉప ఎన్నిక అనివార్యమైంది

# ఎగ్జిట్ పోల్స్ అంచనాలపై డైలాగ్ వార్

➢ మొదటి పేజీ తరువాయి

మస్తాన్ వ్యాఖ్యలను తెలుగుదేశం పార్టీ సీనియర్ నేత బుద్దా వెంకన్న ఖండించారు. మస్తాన్ చేత సీఎం జగన్ చెప్పించారని విమర్శించారు. ఆంధ్రప్రదేశ్‌లో కూటమి అధికారంలోకి వస్తోందని బుద్దా వెంకన్న ధీమా వ్యక్తం చేశారు. కూటమి అధికారంలోకి రాకుంటే నాలుక కోసుకుంటానని ఛాలెంజ్ చేశారు. ఒకవేళ కూటమి అధికారంలోకి వస్తే మస్తాన్ నాలుక కోసుకుంటారా అని అడిగారు. తన సవాల్‌ను స్వీకరించాలని బుద్దా వెంకన్న డిమాండ్ చేశారు. క్రిమినల్ ఆలోచనలతో జగన్ ఫేక్ సర్వే చేయించాడని విరుచుకుపడ్డారు. అసెంబ్లీ ఎన్నికల్లో వైసీపీ ఓడిపోతే అసెంబ్లీలో అడుగు పెట్టనని చెప్పే దమ్ము ధైర్యం జగన్‌కు ఉందా అని బుద్దా వెంకన్న నిలదీశారు. 'సర్వేల్లో మెజార్టీ కూటమి అధికారంలోకి రావడం ఖాయం అని చెప్పాయి. ఆరా మస్తాన్ సర్వే ఇందుకు విరుద్ధంగా ఉంది. ఓటమి తప్పదనే నిరాశలో వైసీపీ క్యాడర్ ఉంది. వైసీపీ శ్రేణుల్లో ఉత్సాహం నింపేందుకు ఆరా సర్వే చెప్పించారు. ఇది ఫేక్ సర్వే అని వైసీపీ ముఖ్య నేతలకు తెలుసు. బెట్టింగ్ కాసేందుకు మైండ్ గేమ్ ఆడుతున్నారు. వైసీపీ కీలక నేతల అనుచరులు మాత్రం టీడీపీ గెలుస్తోందని అంటున్నారు. ఈ సర్వే ద్వారా వైసీపీ అభిమానులు జగన్ తరఫున బెట్టింగ్ కాస్తారు. ఆరా మస్తాన్ ఫేక్ సర్వేని నమ్మి డబ్బులు పోగొట్టుకోవద్దు. ఫేక్ సర్వేలతో వైసీపీ అభిమానుల జీవితాలను నాశనం చేస్తున్నారు. మీ ధన దాహానికి మీ వారినే బెట్టింగులతో దోచుకుంటారా..? కూటమికి 130 సీట్లకు పైగా వస్తాయి, ప్రజల్లో వేవ్ వచ్చింది. ఎగ్జిట్ పోల్స్ కోసం గతంలో ప్రజలు ఎదురు చూసే వారు కాదు. నిన్న మాత్రం చూశారు. కౌంటింగ్ కోసం వెళ్లే విపక్ష పార్టీల ఏజెంట్లను భయపెట్టాలని చూస్తున్నారు. చంద్రబాబు మళ్లీ సీఎంగా అడుగుపెడతానని గతంలో ప్రకటించారు. అది నిజం అవుతుంది. కూటమి అధికారంలోకి రాగానే ఆరా మస్తాన్ ప్రజలకు క్షమాపణ చెప్పాలి. ఫేక్ సర్వే ఎవరు చెప్పించారో వెల్లడించాలి. కొన్ని జిల్లాల్లో వైసీపీ ఖాతా తెరవదు. వైసీపీ ఇచ్చిన నివేదికను ఆరా మస్తాన్ చదివాడు. ఆరా మస్తాన్ నీకు చిత్తశుద్ధి ఉంటే జూన్ 4వ తేదీన సాయంత్రం వాస్తవాలు వెల్లడించాలి అని' బుద్దా వెంకన్న తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు.

# మోడీ వందరోజుల భవిష్యత్ ప్రణాళిక

➢మొదటి పేజీ తరువాయి

చేసే ప్రాధాన్యతాంశాలపై ఉన్నతస్థాయిలో చర్చిస్తున్నట్లు సమాచారం. ఈ క్రమంలోనే కన్యాకుమారిలో దాదాపు 45గంటల పాటు ధ్యానం ముగించుకున్న ప్రధాని మోదీ.. వివిధ అంశాలపై సమీక్షలతో ఆదివారం షెడ్యూల్ బిజీ బిజీగా కొనసాగుతోంది. కొత్త ప్రభుత్వం ఏర్పాటు చేశాక అమలు చేయాల్సిన 'తొలి 100 రోజుల' ప్రణాళికపై ప్రధానంగా దృష్టి పెట్టనున్నట్లు సమాచారం. రెమాల్ తుపాను కారణంగా ఈశాన్య రాష్ట్రాల్లో వరదల ప్రభావంపై ఉన్నతాధికారులతో ప్రధాని మోదీ తొలుత రివ్యూ నిర్వహించనున్నారు. అనంతరం దేశవ్యాప్తంగా కొనసాగుతున్న అధిక ఉష్ణోగ్రతలు, వడగాల్పుల వల్ల అనేక రాష్ట్రాల్లో చోటు చేసుకుంటున్న మరణాలు, బాధిత కుటుంబాలకు సాయంపై సమీక్ష చేయనున్నారు. వీటితోపాటు జూన్ 5న ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసే కార్యక్రమాలపైనా ఉన్నతాధికారులతో చర్చించనున్నారు. మూడోసారి అధికారం చేపట్టిన తర్వాత.. మొదటి 100 రోజుల కార్యాచరణపైనా ఉన్నతాధికారులతో ప్రధాని మోదీ మేధోమథనం జరపనున్నట్లు సమాచారం. ఇందుకు సంబంధించిన ప్రణాళికను సిద్ధం చేయాలని ఎన్నికలకు ముందే కేంద్ర మంత్రులకు సూచించారు. వంద రోజుల్లో అమలు చేయాల్సిన కార్యక్రమాల ప్రాధాన్యతా క్రమాన్ని రూపొందించాలని ఆదేశించిన సంగతి తెలిసిందే.

# ఘనంగా దశాబ్ది ఉత్సవాలు




కరీంనగర్/చిగురుమామిడి/జూన్ 02( అక్షరం న్యూస్)

చిగురుమామిడి మండల వ్యాప్తంగా తెలంగాణ ఆవిర్భావ దశాబ్ది దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయం ఆవరణలో ఎంపీపీ కొత్త వినీత శ్రీనివాస్ రెడ్డి,తహశీల్దారు కార్యాలయంలో తహశీల్దారు ఇప్ప నరేందర్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. మండలంలోని 17 గ్రామపంచాయతీ కార్యాలయం ఆవరణంలో ఆయా గ్రామాల ప్రత్యేక అధికారులు జాతీయ జెండాను ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో జడ్పిటిసి గీకురు రవీందర్, సింగిల్ విండో చైర్మన్ జంగ వెంకటరమణారెడ్డి, వైస్ ఎంపీపీ బేతి రాజిరెడ్డి, ఎంపీడీవో మధుసూదన్, నయాబ్ తహశీల్దారు పార్థసారథి, సూపర్డెంట్ ఖాజా మొయినుద్దీన్, మండల వ్యవసాయ అధికారి రంజిత్ రెడ్డి, ఏపిఎం మట్టెల సంపత్,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కంది తిరుపతిరెడ్డి, అధికారులు, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన కలెక్టర్..



ఖమ్మం/ తల్లాడ జూన్ 2 (అక్షరంన్యూస్)

తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆదివారం

జిల్లా కలెక్టర్ వి పి. గౌతమ్, కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో జాతీయ పతాకావిష్కరణ చేశారు. అంతకుముందు కలెక్టర్ మహాత్మాగాంధీ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.

## పాల ఉత్పత్తి దారుల సహకార సంఘం అధ్యక్షుడిగా చింత పూల సాయన్న



కరీంనగర్ /చిగురుమామిడి/జూన్ 02 (అక్షరం న్యూస్)

చిగురుమామిడి మండలం ఇందుర్తి గ్రామం లో అది వారం రోజు పాల ఉత్పత్తి దారుల సహకార సంఘం ఎన్నికలు నిర్వహించగా, అధ్యక్షుడిగా చింత పూల సాయన్న 11వ సారి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. డెరైక్టర్ లు గా వీర్ల సుగుణ, చింత పూల కిరణ్ , ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో హుస్నాబాద్ మేనేజర్ చింత పూల నాగయ్య, రూట్ సూపర్వైజర్ అప్పా ల మల్లయ్య, డైరెక్టర్లు, సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవంలో తెలంగాణ అమరవీరులకు విప్లవం జోహార్లు అర్పించిన సిపిఎంఎల్ మాస్ లైన్




ఖమ్మం/తల్లాడ జూన్ 2 (అక్షరంన్యూస్)

దశాబ్దాల పోరాటం లో వందలాదిమంది అమరవీరుల త్యాగాలతో ఆర్భవించిన

తెలంగాణ ఆవిర్భావ పదవ దినోత్సవం సందర్భంగా తెలంగాణ అమరవీరుల ఫోటోలకు పూలతో నివాళులర్పించారు. అనంతరం సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ఖమ్మం జిల్లా నాయకులు ఎస్కె లాల్ మియా మాట్లాడుతూ ప్రజల దయనేందినీయ సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వాలు తమ వంతు కృషి చేయాలని దశాబ్ద కాలం పాటు తెలంగాణను పరిపాలించిన కేసీఆర్ తెలంగాణ ప్రజల మౌలిక సమస్యలు పరిష్కరించడంలో విఫలం చెందారన్నారు. అలాగే అధికారులకు వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం మాటలతో కాలం గడపకుండా తెలంగాణ . నీళ్లు. నిధులు. నియమాకాలు

కోసం మళ్లీ దేశ పోరాటం జరిగిందో ప్రజల ఆకాంక్ష మేరకు తెలంగాణ పరిగెల సమస్యలు పరిష్కరించాలని అన్నారు అలాగే ఇచ్చిన ఆరు హామీలను అమలకు పూనుకోవాలని ఆయన అన్నారు యువకులకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించాలని అలాగే వ్యవసాయ సీజన్ ప్రారంభం కావడంతో రైతన్నకు కావలసిన అన్ని రకాల విత్తనాలు వ్యవసాయ పనిముట్లు కల్తీ లేని విత్తనాలు రైతులకు బ్యాంకుల ద్వారా రుణాలు అన్ని సౌకర్యాలు ప్రభుత్వం అధికారులు కృషి చేయాలని ఆయన కోరారు. అప్పుడే మన తెలంగాణ అమరవీరుల ఆశయాలను ముందుకు తీసుకెళ్తామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ అన్నారుగూడెం గ్రామ కార్యదర్శి గోర్ల వీరభద్రం ఎస్ కే జానీ బసవమ్మ రాజరత్నం రాములు తదితరులు పాల్గొన్నారు.

# తృటిలో తప్పిన ప్రమాదం...






కరీంనగర్, తిమ్మాపూర్ జూన్ 02 (అక్షరం న్యూస్)

తిమ్మాపూర్ మండలం రేణికుంట గ్రామం వద్ద జాతీయ రహదారిపై బిఆర్ఎస్ పార్టీకి చెందిన మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్, రామగుండం మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ లు హైదరాబాద్ నుండి కరీంనగర్ వస్తున్న క్రమంలో మాజీమంత్రి కొప్పుల ప్రయాణిస్తున్న వాహనం ముందు వెళ్తున్న గన్ మెన్ ల వాహనాన్ని లారీ ఢీకొట్టింది.ఘటన జరిగిన సమయంలో వాహనంలో ఉన్న ఎయిర్ బెలూన్స్ తెరుచుకోవడంతో కొప్పుల ఈశ్వర్ గన్ మెన్ లకు పెను ప్రమాదం తప్పింది..

## అంబరాన్నంటిన తెలంగాణ దశాబ్ది వేడుకలు



కరీంనగర్, తిమ్మాపూర్ జూన్ 02 (అక్షరం న్యూస్)

మానకొండూర్ మండల కేంద్రంతో పాటు మండలంలోని అన్ని గ్రామాల్లో ఆదివారం తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. మండలంలోని ప్రభుత్వ కార్యాలయాలు, గ్రామ పంచాయితీ కార్యాలయాలలో ఉన్న జెండా గద్దెల వద్ద, ముగ్గులు వేసి అలంకరించి జాతీయ జెండాలను కట్టారు. తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ సి.హెచ్ రాజు, ఎంపీడీవో కార్యాలయంలో ఎంపిపి ముద్దసాని సులోచన- శ్రీనివాస్ రెడ్డి, పోలీస్ స్టేషన్ లో సిఐ మాదాసు రాజ్ కుమార్ గ్రామపంచాయతీ కార్యాలయాల్లో ఆయా గ్రామాల ప్రత్యేక అధికారులు, ఒక్క బిఆర్ఎస్ పార్టీ మినహాయించి కాంగ్రెస్, బీజేపీ పార్టీ కార్యాలయాల్లో ఆయా పార్టీల మండల అధ్యక్షులు నందగిరి రవీంద్ర చారి, రాపాక ప్రవీణ్ జాతీయ జెండాను ఆవిష్కరించి స్వీట్లు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయా పార్టీలకు చెందిన నాయకులు రాష్ట్రం కోసం ఉద్యమ సమయంలో అమరులైన వారిని స్మరించుకుని తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన అనతి కాలంలోనే సాధించిన అభివృద్ధిని కొనియాడారు.

## బస్వాపురం గ్రామంలోఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు..



ఖమ్మం/తల్లాడ జూన్ 2 (అక్షరంన్యూస్)

తల్లాడ మండలం బస్వా పురం గ్రామంలో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామపంచాయతీ ఆఫీసులో కార్యదర్శి యాకూబ్ పాషా చేతుల మీదుగా జాతీయ జెండా ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎంతో మంది మహానుభావులు కృషి, వేలమంది ప్రాణత్యాగం తో నీళ్లు, నిధులు, ఉద్యోగ కల్పన ఆశయంతో తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందని గుర్తు చేశారు. గ్రామ అభివృద్ధికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్ పి శ్రీనివాసరెడ్డి, ప్రైమరీ స్కూల్ టీచర్ ఆశాలత, అంగన్వాడీ టీచర్ నాగమణి, వెంకటేశ్వర్లు, గ్రామ దీపిక లక్ష్మి, సులోచన పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## రామసహాయం పద్మమ్మ కుటుంబానికి ఆర్ఆర్ఆర్ పరామర్శ..



ఖమ్మం/తల్లాడ జూన్ 2 (అక్షరంన్యూస్)

కూసుమంచి : కూసుమంచి మాజీ ఎంపీపీ రామ సహాయం పద్మమ్మ మృతి పట్ల కాంగ్రెస్ పార్టీ ఖమ్మం లోక్ సభ అభ్యర్థి రామసహాయం రఘురాం రెడ్డి విచారం వ్యక్తం చేశారు. శనివారం రాత్రి ఆమె మృతి చెందగా ఆదివారం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఆమె ఆత్మకు శాంతి కలగాలని దేవున్ని ప్రార్థించారు.





## పరిమళించిన మానవత్వం

**గద్వాల జిల్లా/అయిజ మండలం/జూన్ 2/అక్షరం న్యూస్:**

మండల కేంద్రంలోని ఉప్పల్ దొడ్డి పేట పరిసర ప్రాంతాల్లో ఆదివారం నాడు గుర్తు తెలియని మగ శవాన్ని అక్కడి స్థానికులు గమనించి ఐజ పోలీస్ స్టేషన్ కు సమాచారం ఇవ్వడంతో హుటాహుటిన పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని అనాధ శవంగా గుర్తించి హెడ్కానిస్టెబుల్ జయ్యన్న, కృష్ణ, రవి,యస్ఐ విజయ్ భాస్కర్ ఆదేశాలమేరకు కేసు నమోదు చేశారు. అనంతరం హిందూ ధర్మ పరిరక్షణ సమితి సభ్యులు అనాధ శవాన్ని తీసుకొని మానవ దృక్పథంతో ఆలోచించి అనాధ శవాన్ని బాజా బజంత్రీల మధ్య అనాధ శవానికి అంత్యక్రియలు చేసి మానవత్వం చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో బి. నాగరాజు, బి. సురేష్, ఫోటో రవి, బి. కృష్ణ,



బి. శివ, డి. అశోక్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.





## అన్నారుగూడెంలో తెలంగాణ ఆవిర్భావ వేడుకలు

### జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన ప్రత్యేకాధికారి తాజుద్దీన్..

ఖమ్మం/ తల్లాడ జూన్ 2 (అక్షరంన్యూస్)

తల్లాడ మండలంలోని అన్నారు గూడెం గ్రామంలో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ పంచాయతీ కార్యాలయంలో ప్రత్యేక అధికారి, వ్యవసాయ శాఖ అధికారి ఎండి తాజుద్దీన్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఎంతోమంది మహానుభావుల త్యాగఫలమే ప్రత్యేక రాష్ట్రం ఏర్పడిందని గుర్తు చేశారు. ఈ రాష్ట్రాన్ని, గ్రామాలను అభివృద్ధి చేసుకోవాలని సూచించారు. అనంతరం ఏవోను, గ్రామ కార్యదర్శి వేణును గ్రామ అభివృద్ధి కమిటీ చైర్మన్ మారెళ్ళ మల్లికార్జునరావు, తుమ్మలపల్లి రమేష్, పొన్నం కృష్ణయ్య తదితరులు శాలువాలతో సన్మానించారు. నాయకులు యల్లంకి వెంకటేశ్వరరావు, దుగ్గినేని గోపయ్య, దుగ్గినేని సత్యనారాయణ,



గోవిందు నరసింహారావు, అలవాల దావీదు, మరియన్న, ఆశా కార్యకర్తలు, గ్రామస్తులు, గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

# అందరికీ ఆదర్శప్రాయుడు పర్సా సత్యనారాయణ

- పర్సా శత జయంతి ఉత్సవాల సందర్భంగా ఘనంగా నివాళులర్పించిన... పోతినేని, నున్నా



ఖమ్మం /తల్లాడ జూన్ 2 (అక్షరంన్యూస్)

తెలంగాణ సాయుధపోరాట యోధులు, మాజీ శాసనసభ్యులు, సిపిఎం రాష్ట్ర సీనియర్ నాయకులు, కార్మికోద్యమ నిర్మాత పర్సా సత్యనారాయణ శత జయంతి ఉత్సవ సభ ఆదివారం ఖమ్మం సుందరయ్య భవనంలో జరిగింది. సిపిఎం రాష్ట్ర కమిటి సభ్యులు యర్రా శ్రీకాంత్ అధ్యక్షతన జరిగిన సభలో ఆయనకు ఘనంగా నివాళులర్పించారు. ముందుగా పర్సా సత్యనారాయణ చిత్ర పటానికి పూలమాల వేసి సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు పోతినేని సుదర్శన్ నివాళులర్పించారు. ఈ సందర్భంగా పి.సుదర్శన్‌రావు మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కమ్యూనిస్టు ఉద్యమ కార్మికోద్యమ చరిత్రలో కీలకమైన అన్ని ఘట్టాల్లో కామ్రేడ్ పర్సా పాత్ర వుందని, దేశంలో సిపిఎం ఏర్పాటులో 9 మంది అగ్ర నాయకులు బాధ్యత వహిస్తే, ఉమ్మడి రాష్ట్రంలో పార్టీ నిర్మాణంలో బాధ్యత వహించిన 8 మంది నాయకుల్లో పర్సా ఒకరని చెప్పారు. సిఐటియు ప్రారంభం నుండి నేటి వరకు అన్ని దశల్లో మార్గదర్శకత్వం వహించారని, ఆదర్శవంతమైన జీవితం గడిపారని తనతోపాటు తన సతీమణి భారతి, వారి పిల్లలు అందరూ పార్టీకి ఎంతో అండనిచ్చారని తెలిపారు. పర్సా సత్యనారాయణ ఎన్నో సమస్యలొచ్చినా చెక్కు చెదరకుండా అచంచలమైన విశ్వాసంతో నిలబడ్డారని, కార్యకర్తలకు, నాయకులకు, యావత్ పార్టీకి ఆదర్శప్రాయంగా నిలిచారని తెలిపారు. శాసనసభ్యులుగా కూడా పనిచేసిన పర్సా ఆదర్శ ప్రజా ప్రతినిధి అన్నారు.సిపిఎం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు మాట్లాడుతూ మంచికంటి, పర్సా సత్యనారాయణ లాంటి ఆదర్శనేతలు మనకు నిరంతరం స్ఫూర్తినిస్తారని, పార్టీ కీలకమైన అన్ని ఘట్టాల్లో పర్సా పాత్ర వుందని చెప్పారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో సింగరేణి కాలరీస్‌లో సంఘం స్థాపించి పార్టీ ఎదుగుదలకు, సంఘం ఎదుగుదలకు ఎంతో కృషి చేసి ఉద్యమాన్ని నిర్మించారని గుర్తు చేశారు. భూస్వాములకు, పార్టీకి జరిగిన ఘర్షణలో 1964, 1967 పార్టీ చీలిక సందర్భంగా సిపిఎం ను నిలబెట్టడంలో దృఢమైన వైఖరితో నిలిచారన్నారు. అనారోగ్యంతో వున్నప్పటికీ పార్టీ గురించి నిరంతరం ఆయన తపన పడేవారని అన్నారు. అంతర్జాతీయ, జాతీయ రాజకీయాలతో పాటు రాజకీయ భూగోళం పాఠాలు సామాన్య కార్యకర్తలకు అర్థమయ్యేలా బోధించేవారని గుర్తు చేశారు. ప్రజల్లో, కేడర్‌లో మమేకమై గడిపారన్నారు. ఎప్పుడూ ఎలాంటి గర్వం లేకుండా ఏ వయసు వారితోనైనా కలిసి పనిచేశారని పర్సా కుటుంబం మొత్తం అన్ని వేళలా పార్టీకి అండగా నిలబడిరదన్నారు. పార్టీ జిల్లా కమిటీ తరఫున జోహార్లు అర్పిస్తూ ఆయన శత జయంతి సందర్భంగా ఆయనను స్మరించుకుంటూ ఆయన ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ పాటుపడాలని అదే ఆయనకు నిజమైన నివాళి అని నున్నా తెలిపారు.

ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర కమిటి సభ్యులు మాచర్ల భారతి, రాష్ట్ర నాయకులు ఎం.సుబ్బారావు, పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు వై.విక్రమ్, జిల్లా కమిటి సభ్యులు మాదినేని రమేష్, యర్రా శ్రీనివాసరావు, మెరుగు సత్యనారాయణ, నందిపాటి మనోహర్, పిన్నింటి రమ్య, ఆర్.ప్రకాష్, బండారు రమేష్, డాక్టర్ భారవి, నాయకులు తుశాకుల లింగయ్య, చింతల రమేష్, కూరపాటి శ్రీను, వై.శ్రీనివాసరావు, ఎస్.కె.అఫ్జల్, పగడాల నాగేశ్వరరావు, మాచర్ల గోపాల్, వెంకన్నబాబు, శివన్నారాయణ, పడిగెల నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# గోశాల నుండి మడక కు ఆవులు వితరణ

ఓదెల/ పెద్దపల్లి జూన్ 02(అక్షరం న్యూస్)



సమర్థ సద్గురు నారాయణ గోశాల జియాగూడ హైదరాబాద్ వారి ద్వారా ఓదెల మండలం లోని మడక గ్రామ రైతులకు రెండు జతల కాడి ఎడ్లు, 14 ఆవులు గోశాల నుండి రైతులకు అంది వేసినారు ఈ సందర్భంగా ఆదివారం మడక గ్రామంలో మాజీ ఎంపిటిసి ఆవుల ముత్తయ్య మీడియా సమావేశంలో మాట్లాడుతూ పశు సంరక్షణలో భాగంగా సమర్థ సద్గురు నారాయణ గోశాల అధిపతి ప్రభు మహారాజుకు ప్రత్యేక కృతజ్ఞతలు ధన్యవాదాలు తెలుపుతూ మడక గ్రామంలో ని రైతులకు ఆవులను కాడి ఎడ్లను అందించినందుకు వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు అదే విధంగా పశు సంరక్షణ కొరకు వరిగడ్డిని కాలబెట్టకుండా నివారించడం కొరకు కాలుష్య నివారణలో భాగంగా రైతులకు ఆవులను ఇప్పించగలరని కోరడంతో గోశాల ప్రతినిధి ప్రభు మహారాజు పశు సంరక్షణ కింద పశువులను పెంచుకోవడం కోసం గ్రామంలోని 16 మంది రైతులకు పత్రాలు అందజేసుకుంటూ రెండు జతల ఎద్దులు, 14 ఆవులను గోశాల సంరక్షన్నార్థం అందజేసినారు ఈ సందర్భంగా మాజీ ఎంపిటిసి ఆవుల ముత్తయ్య, మాజీ వార్డు సభ్యులు గోశిక రాజేశం గోశాల యజమాన్యం వారికి రైతుల తరపున హృదయపూర్వక ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు గోశాల నుండి లబ్ధి పొందిన రైతులు కొంద్ర మధునయ్య గోశిక స్వామి గోశిక చంద్రయ్య గోశిక శ్రీనివాస్ గోశిక పద్మయ్య గోశిక కుమార్ మ్యాకల నరసయ్య మ్యాకల పోచయ్య చౌదరి రమేష్ ఎడ్ల రవీందర్ రెడ్డి రాయనవేని కుమార్ తూడి శ్రీనివాస్ నూనె రాజు నల్లగొని నరేందర్ నారం శ్రీనివాస్ గోశిక కరుణాకర్ రైతులకు ఆవులను ఇప్పించుటకు కృషి చేసిన మాజీ ఎంపిటిసి ఆవుల ముత్తయ్యకు మరియు గోశిక రాజేశం కు గోశాల అధిపతి ప్రభు మహారాజ్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేసినారు

# కమాన్ పూర్ లో తెలంగాణ దశాబ్ది ఉత్సవాలు



పెద్దపల్లి/ కమాన్పూర్/ జూన్2/ అక్షరం న్యూస్: మండలంలో తెలంగాణ ఆవిర్భావ దశాబ్ది ఉత్సవాలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలో తహసీల్ కార్యాలయంలో తహసిల్దార్ ఆరిపోద్ది న్, మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ రాచకొండ లక్ష్మీ రవి, అలాగే కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు వైనాల రాజు జెండాను ఎగరవేశారు. అలాగే పలువురు నాయకులు స్వీట్లు పంపిణీ చేశారు. అలాగే గుండారం రొంపి కుంట నాగారం పెంచికలపేట జూలపల్లి పేరా పల్లి సిద్ధి పల్లె కమాన్ పూర్ గ్రామాల్లో ఆయా గ్రామ పంచాయతీల ప్రత్యేక అధికారులు జెండాలను ఎగురవేశారు. ఈ కార్యక్రమాల్లో వివిధ శాఖల అధికారులతో పాటుగా ఆయా గ్రామాల నాయకులు పాల్గొన్నారు.

# పదేళ్ల లో నెరవేరని ఆకాంక్షలు..

- నిరుద్యోగులకు, పేదలకు ఒరిగిందేమీ లేదు..
- సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బొంతు రాంబాబు



ఖమ్మం/ వైరా జూన్ 2 (అక్షరంన్యూస్)

వైరా :- తెలంగాణ ఉద్యమ ఆకాంక్షలు నేరవేర్చాటం లో వైఫల్యం ఉందని నిరుద్యోగులు, పేదలకు పదేళ్ల లో ఒరిగిందేమీ లేదు అని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బొంతు రాంబాబు అన్నారు. సోమవారం వైరా మున్సిపాలిటీ పరిధిలో గండగలపాడు గ్రామ సిపిఎం ఆధ్వర్యంలో మరియు వైరా స్టడీ సర్కిల్ లో తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఆవిర్భావం సాధించిన ప్రగతి పై బొంతు రాంబాబు మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమ ఆకాంక్షలు నేరవేర్చాటం లో పూర్తి విజయవంతం కాలేదు అని అన్నారు, తెలంగాణ తలసరి ఆదాయం పెరుగుతుందని కానీ పేద మధ్యతరగతి ప్రజలకు స్థిర ఆదాయం లేకుండా పోయింది అని సంపద కేంద్రీకృతమై అవుతుంది, ఉద్యమం నాటి ప్రధాన మైన ఉద్యోగ, ఉపాధి సమస్యలు పరిష్కారం కాలేదని ప్రస్తుత రాష్ట్ర ప్రభుత్వం సమగ్ర అభివృద్ధి విధానం రూపొందించాలి అని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం వైరా పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు బొంతు సమత, మచ్చా మణి మల్లెంపాటి రామారావు, పారుపల్లి చంద్రశేఖర్ బాబు, నారికొండ అమరేంద్ర, గుమ్మా నరిసింహారావు, వాసిరెడ్డి విద్యాసాగర్ రావు, పల్లె బోయిన కృష్ణ కామినేని రవి చిత్తారు మురళి, పుచ్చకాయల రామయ్య కిన్నెర మోతీ, కోటా ప్రేమ్ పుప్పాల నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# కొండా లక్ష్మణ్ బాపూజీ భారత రాజకీయ నాయకుడు..



ఖమ్మం/తల్లాడ జూన్ 2 (అక్షరంన్యూస్)

నిరంకుశ నిజాం వ్యతిరేక , తెలంగాణ ఉద్యమ నాయకులలో ప్రముఖుడైన కొండా లక్ష్మణ్ బాపూజీ స్వాతంత్రోద్యమంలో నిరంకుశ

నిజాం వ్యతిరేక ఉద్యమంలోనూ చురుకుగా పాల్గొన్నాడు . 1952లో ఆసిఫాబాదు నుంచి ఎన్నికై హైదరాబాదు , ఆంధ్రప్రదేశ్ శాసనసభలకు ప్రాతినిధ్యం వహించాడు . ఆ తర్వాత కూడా శాసనసభ్యుడిగా నుంచి ఎన్నికై 1971 వరకు శాసనసభ్యునిగా కొనసాగినాడు . నిఖార్సయిన తెలంగాణ వాది . తెలంగాణ కోసం 1969లో మంత్రి పదవిని కూడా తృణప్రాయంగా వదిలిలేసిన నిబద్ధత కలిగిన రాజకీయవేత్త . 1969, 2009-12 తెలంగాణ ఉద్యమాలలో పాల్గొన్నాడు . రాష్ట్ర చేనేత సహకార రంగానికి కూడా కృషిచేశాడు . కొండా లక్ష్మణ్ బాపూజీతొలి , మలితరం తెలంగాణ ఉద్యమాల్లో ముందుండి నడిపించారు . ఖమ్మం లాకారం ట్యాంక్ బండ్ నందు కొండా లక్ష్మణ్ బాపూజీ కాంస్య విగ్రహాన్నికి తెలంగాణ రాష్ట్ర పద్మశాలి సంఘం అధ్యక్షులు కమర్తపు మురళి పూలమాలలు వేసి వారిని స్వమారించుకున్నారు . ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ రోజు తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా కొండా లక్ష్మణ్ బాపూజీ తెలంగాణ రాష్ట్ర ప్రజలు గుర్తుచేసుకోవాలని అన్నారు .ఈ కార్యక్రమంలో జిల్లా గౌరవ అధ్యక్షులు బొమ్మ రాజేశ్వరరావు , ప్రధాన కార్యదర్శి చిలకమర్రి శ్రీనివాస్ బాబు , పెండెం జనార్ధన్ , బండారు శీను , పిల్లలమర్రి కొండలరావు , పులిపాటి సంపత్ , చందా వీరభద్రం , గుడ్ల శీను , పారుపల్లి సత్యనారాయణ , పంతంగి అశోక్ , బొగ గిరి , ఏరువా వెంకటేశ్వర్లు , బండారు చిన్న కనకయ్య , చిలుకోటి సుబ్బారావు , మొరం వీరన్న , పెంటి వెంకటేశ్వర్లు , మర్రిపల్లి భాస్కర్ రావు , పిల్లలమర్రివెంకటేశ్వర్లు , కే.శ్రీను , గుర్రం కవి , ఐఎంఏ నాగేశ్వరరావు , రామన్న తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా తెలంగాణ అవతరణ దినోత్సవ వేడుకలు



ఓదెల/ పెద్దపల్లి జూన్ 02(అక్షరం న్యూస్)

తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం ఘనంగా నిర్వహించి మువ్వెనల జెండాను ఎగరవేశారు తెలంగాణ ప్రజల చిరకాల వాంఛ ఎంతో మంది అమరవీరుల త్యాగఫలమే తెలంగాణ రాష్ట్రం అక్టోబర్ 2 ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా జాతీయ పతాకాలను ఆవిష్కరించిన వివిధ ప్రభుత్వ కార్యాలయంలో అధికారులు ఈ సందర్భంగా స్థానిక తాసిల్దార్ కార్యాలయంలో తాసిల్దార్ బి యాకన్న జాతీయ పతాకం ఆవిష్కరించారు అదేవిధంగా మండల పరిషత్ కార్యాలయం ఆవరణంలో ఎంపీపీ రేణుక జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు అదేవిధంగా వివిధ ప్రభుత్వ కార్యాలయంలో జాతీయ పథకాలు ఆవిష్కరించిన ప్రభుత్వ ఉద్యోగులు ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ తెలంగాణ అమరవీరుల త్యాగాల పునాదుల మీద ఏర్పడ్డ తెలంగాణ ప్రజల చిరకాల ఆకాంక్ష అయిన తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందని తెలంగాణ అమరవీరుల త్యాగబులం మరవరానిదని అన్నారు అనంతరం స్వీట్లు పంపిణీ చేసి పలువురికి తెలంగాణ ఆవిర్భావం సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో తాసిల్దార్ బి యాకన్నా డిప్యూటీ తాసిల్దార్ అనిల్ కుమార్ గిరిధర్లు బి రాజేందర్ నర్సింగ0 జూనియర్ అసిస్టెంట్ అనిల్ తోపాటు కార్యాలయ సిబ్బంది మరియు ఎంపీడీవో జీ తిరుపతి ఎంపీపీ రేణుక సూపర్డెంట్ శ్రీధర్ ఎంపిఓ భాస్కర్ పంచాయతీ ఇంజనీర్ సమిరెడ్డి వివిధ కార్యాలయాల అధికారులు పాల్గొన్నారు

# తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు



ఖమ్మం/తల్లాడ జూన్ 2 (అక్షరంన్యూస్)

తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో భాగంగా స్పీకర్, మండలి చైర్మన్ లతో కలిసి మహాత్మా గాంధీ, అంబేద్కర్ విగ్రహాలకు నివాళులు అర్పించి తదనంతరం అసెంబ్లీ ప్రాంగణంలో జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్న వ్యవసాయ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు గారు మరియు సహచర మంత్రులు, ఎమ్మెల్యేలు

# బిల్లుపాడు రైతు వేదికలో ఘనంగా తెలంగాణ ఆవిర్భావ వేడుకలు..



జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన వ్యవసాయ విస్తరణ అధికారి షేక్ నాగుల్ మీరా

ఖమ్మం/తల్లాడ జూన్ 2 (అక్షరంన్యూస్) బిల్లుపాడు రైతు వేదిక నందు తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రైతు వేదిక కార్యాలయంలో జాతీయ పతాకాన్ని ఏఈఓ షేక్ నాగుల్ మీరా ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఎంతోమంది మహానుభావుల త్యాగఫలమే ప్రత్యేక రాష్ట్రం ఏర్పడిందని గుర్తు చేశారు. గ్రామ, రైతుల అభివృద్ధికి ప్రతి ఒక్కరు తోడ్పడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రైతులు దీవెల కృష్ణయ్య, జక్కంపూడి రమేష్, మేడ నరసింహారావు, పులాబాల శ్రీనివాసరావు, దీవెల సీతారామయ్య ఎనక నరసింహారావు, భూషణం తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా రాష్ట్ర అవతరణ వేడుకలు..



ప్రతి ఒక్కరి ఆత్మగౌరవం కాపాడడమే ప్రజా తెలంగాణ... బీపీ నాయక్

ఖమ్మం/ వైరా జూన్ 2 ( అక్షరంన్యూస్)

బోనకల్: తెలంగాణలో బానిసత్వం, దొరల పోకడ పోయి స్వేచ్ఛాయుత అసలైన ప్రజా తెలంగాణ వైపు పయనిస్తున్నామని కాంగ్రెస్ పార్టీ నాయకులు బీపీ నాయక్ అభిప్రాయపడ్డారు. రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలను పురస్కరించుకొని స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన వేడుకలలో ఆయన పాల్గొని తెలంగాణ అమరవీరులను స్మరించుకొని జాతీయ నాయకులకు తెలంగాణ వీరులకు జోహార్లు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రజలందరికీ తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలను అందజేశారు. రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రంలో ఉన్న ప్రతి ఒక్కరికి సమాన హక్కులను కల్పిస్తూ రాష్ట్ర ఆదాయాన్ని అన్ని వర్గాల వరకు సమానంగా పంచుతామని, అందరికీ సమాన అవకాశాలు కల్పిస్తూ ప్రగతి దిశగా రాష్ట్రాన్ని నడుపుతూ దేశంలోనే తెలంగాణ మోడల్ ను ఆవిష్కరిస్తామని అని అన్నారు. ఎగ్జిట్ పోల్స్ గురించి మాట్లాడుతూ,మారుతున్న కాలంలో ఎగ్జిట్ పోల్స్ కి ప్రాచుర్యం సంతరించిందని, అలాగే ఎగ్జిట్ పోల్స్ వ్యాపారమైందని తెలియజేశారు. రాష్ట్రంలో సుమారు 1200 కోట్ల రూపాయలు బెట్టింగ్ రూపంలో చేతులు మారుతున్నాయని, వీటిలో కొంత షేర్స్ ఎగ్జిట్ పోల్స్ యాజమాన్యాలకు వెళ్తాయని, దయచేసి ఎగ్జిట్ పోల్స్ ట్రాప్ లో పడి నష్టపోవద్దని సూచించారు. జూన్ 4న ఎగ్జాక్ట్ పోల్ ఫలితాలను ఆస్వాదించమని, రాష్ట్రంలో అత్యధిక ఎంపీ స్థానాలు కాంగ్రెస్ పార్టీ గెలుస్తాదని తన అభిప్రాయాన్ని తెలియజేశారు.

# బాబోయ్ ...గ్రామ సింహాల స్వైర విహారం

## రోజురోజుకు పెరుగుతున్న బాధితులు



రాజన్న సిరిసిల్ల /ముస్తాబాద్ /జూన్ - 2(అక్షరం న్యూస్ )

ముస్తాబాద్ మండలంలో ప్రతి గ్రామంలో గ్రామ సింహాలు విచ్చలవిడిగా స్వైరా విహారం చేస్తున్నాయి. దారిని పోయే బాటసారులు, మోటార్ సైకిల్‌పై వెళ్లేవారిపై ఒక్కసారిగా దాడులకు పాల్పడుతున్నాయి. దీంతో ప్రజలు భయాం దోళనకు గురౌతున్నారు. ప్రతి వీధిలో మందలుగా ఇవి సంచరిస్తుండటం వలన పిల్లలు, మహిళలు రోడ్లపై వెళ్ళాలంటే హడలిపోతున్నారు. కోళ్ళ ఫారాలు, చికెన్ సెంటర్ల నుంచి వచ్చే వ్యర్థాలను ఇవి తిని బలిష్టంగా తయారై దాడులకు తెగబడుతున్నాయి. ఒక్క మే నెలలో ముస్తాబాద్ మండల వ్యాప్తంగా 32 మంది కుక్క కాటు కు 12మంది కోతుల వలన గాయపడ్డారు. వీధి కుక్కల సంచారం విపరీతంగా పెరిగింది.గతంలో పంచాయతీల ఆధ్వర్యంలో ఏడాదికోసారి డాగ్ కిల్లర్స్‌ను రప్పించి కుక్కలను నిర్మూలన చేసేవారు. దీనిపై మూగ జీవాల సం రక్షణ సంఘాలు కోర్టుల్లో కేసులు వేయడంతో వీటిని చంప కూడదని ఆదేశాలు వచ్చాయి. అప్పటి నుంచి కుక్కల సంతతి పెరగకుండా ఆపరేషన్లు చేయడం, లేదా పెంచుకునే వారికి ఇవ్వడం, ఊరికి దూరంగా విడిచి పెట్టడం చేయాలి. కాని ఆ పనులేవీ జరగకపోవడంతో వీటి సంతతి విచ్చల విడిగా పెరిగింది.పట్టణంలో గ్రామాల్లో వీటి బెడద ఎక్కువగా ఉంది. వీటి విషయంలో అధికారులు తగిన చర్యలు తీసుకుని తమను కాపాడాలని మండల వాసులు కోరుతున్నారు.

# తెలంగాణ పోరాట యోధురాలు చాకలి ఐలమ్మకు నివాళులర్పించిన నాయకులు..

**ఐలమ్మ పోరాట స్ఫూర్తిని గుర్తుచేసిన రావుల గోపిగౌడ్..**



ఖమ్మం/తల్లాడ జూన్ 2 (అక్షరంన్యూస్)
ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ సందర్భంగా తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు చాకలి ఐలమ్మకు తెలంగాణ ఉద్యమ సత్తుపల్లి నియోజకవర్గ అధ్యక్షులు రావుల గోపి గౌడ్ ఆధ్వర్యంలో అన్నారుగూడెం గ్రామంలో ఆదివారం నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఐలమ్మ విగ్రహానికి గోపి గౌడ్ పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం కోసం ఐలమ్మతో పాటు ఉద్యమకారులు గద్దరు, సర్దార్ పాపన్న గౌడ్ తదితర మహానుభావులు అనేక పోరాటాలు చేశారని గుర్తు చేశారు. వారి పోరాటాల ఫలితమే తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందని, ప్రతి ఒక్కరూ రాష్ట్రంలో సుఖ సంతోషాలతో ఉండాలన్నారు.

ఈ కార్యక్రమంలో రజక సంఘం నాయకులు ముచ్చింతల చెన్నయ్య, ముచ్చింతల యల్లారావు, నాయకులు షేక్ జానీ, షేక్ అషు, నిమ్మ తోట శ్రీను, ద్వైత సాగర్, జి. గురవయ్య తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న డాక్టర్ లోకేష్ యాదవ్



ఖమ్మం/తల్లాడ జూన్ 2 (అక్షరంన్యూస్)
తెలంగాణ రాష్ట్ర ఏర్పడి 11వ సంవత్సరం లోకి అడుగుపెడుతున్న తరుణంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఆదివారం పరేడ్ గ్రౌండ్, సికింద్రాబాద్ లో తెలంగాణ రాష్ట్ర అవతరణ 10 ఏళ్ల పండుగ సంబరాల కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు : తెలంగాణ విద్యార్థి జేఏసీ, టిపిసిసి అధికారం ప్రతినిధి, కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ప్రచార కమిటీ, స్ట్రాటజీ కమిటీ మెంబర్ డాక్టర్ లోకేష్ యాదవ్ పాల్గొన్నారు.

## తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



హనుమకొండ/భీమదేవరపల్లి/జూన్ 02(అక్షరం న్యూస్):
తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు భీమదేవరపల్లి మండల వ్యాప్తంగా ఘనంగా నిర్వహించారు. మండల వ్యాప్తంగా అన్ని గ్రామాల్లో జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అమరవీరుల త్యాగాలను స్మరించుకున్నారు. మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ జక్కుల అనిత, ముల్కనూర్ పోలీస్ స్టేషన్ లో ఎస్సై సాయిబాబు, ముల్కనూర్ సహకార గ్రామీణ పరపతి మార్కెటింగ్ సొసైటీ ఆవరణలో సంఘం అధ్యక్షులు అలిగిరెడ్డి ప్రవీణ్ రెడ్డి, కొత్తకొండ వీరభద్ర స్వామి ఆలయంలో కిషన్ రావు, భరతమాత మండల సమైక్య కార్యాలయంలో ఏపిఎం దేవానంద్, ముల్కనూరులో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు చిట్టెంపల్లి ఐలయ్య, మాజీ మండల అధ్యక్షుడు ఊసకోయిల ప్రకాష్, బిజెపి పార్టీ కార్యాలయంలో మండల అధ్యక్షుడు పైడిపల్లి పృథ్వీరాజ్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. మండలంలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో, పాఠశాలల్లో జాతీయ జెండాను ఎగురవేశారు. భీమదేవరపల్లి మండల కాంగ్రెస్ నాయకులు, ప్రజా సంఘాల నాయకులు ముల్కనూర్ లోని అమరవీరుల స్తూపం వద్ద నివాళులర్పించారు. ఈ సందర్భంగా తెలంగాణ ఉద్యమ సాధనలో అమరులైన వారి త్యాగాలను స్మరించుకున్నారు.

# అమరుల త్యాగాల ఫలితంగానే తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఆవిర్భావం

**సెస్ డైరెక్టర్ సందు పట్ల అంజిరెడ్డి**



రాజన్న సిరిసిల్ల /ముస్తాబాద్ /మే -02(అక్షరం న్యూస్ )
తొలి, మలి దశ తెలంగాణ రాష్ట్ర సాధన పోరాటంలో ఎందరో మహానుభావులు చేసిన త్యాగాలు, ఆత్మబలి దానాల వల్ల మన తెలంగాణ ప్రత్యేక రాష్ట్రంగా ఆవిర్భవించి నేటికి పది సంవత్సరాలు పూర్తి చేసుకుందని ముస్తాబాద్ సెస్ డైరెక్టర్ సంధుపట్ల అంజిరెడ్డి అన్నారు. తెలంగాణ ఆవిర్భవ దినోత్సవం సందర్భంగా సెస్ సేవ సదన్ కార్యాలయం లో విద్యుత్ సిబ్బంది స్థానిక ప్రజా ప్రతినిధులు. నాయకుల తో జాతీయ జెండా ఎగురవేసి మండల ప్రజలందరికీ తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ%శ్రీ% నీళ్లు, నిధులు, నియామకాలు, ఆత్మగౌరవ నినాదాలపైనే ప్రత్యేక తెలంగాణ రాష్ట్రాన్ని సాధించుకున్నామని గుర్తు చేశారు.ఈ కార్యక్రమం లో విద్యుత్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# జర్నలిస్టుల ఇండ్ల స్థలాల సమస్యను వెంటనే పరిష్కరించాలి..





- **గత ప్రభుత్వ తప్పిదాలే ఓటమికి కారణం..**
- **టియుడబ్ల్యూజే జిల్లా అధ్యక్ష,కార్యదర్శులు ఆకుతోట ఆదినారాయణ, చిర్రా రవి**
- **ఖమ్మం ప్రెస్ క్లబ్ లో ఘనంగా రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు...**
- **జాతీయ జెండాను ఆవిష్కరించిన ప్రెస్ క్లబ్ అధ్యక్షులు గుద్దేటి రమేష్ బాబు**

ఖమ్మం/ తల్లాడ జూన్ 2 (అక్షరంన్యూస్)
తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు ఖమ్మం ప్రెస్ క్లబ్ లో ఘనంగా జరిగాయి.
ఈ సందర్భంగా జాతీయ పతాకాన్ని ప్రెస్ క్లబ్ అధ్యక్షులు గుద్దేటి రమేష్ బాబు అట్టహాసంగా ఆవిష్కరించారు.ఆదివారం జరిగిన ఈ వేడుకలకు తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ జిల్లా అధ్యక్షులు ఆకుతోట ఆదినారాయణ, ప్రధాన కార్యదర్శి చిర్రా రవి లు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.
ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు ఆకుతోట ఆదినారాయణ మాట్లాడుతూ... గత బిఆర్ఎస్ ప్రభుత్వం జర్నలిస్టుల సమస్యలలో కొన్నింటిని పరిష్కరించినప్పటికీ ప్రధాన సమస్య అయిన జర్నలిస్టుల ఇళ్ల స్థలాల విషయంలో అనేకమార్లు హామీలు ఇచ్చి, చివరకు బిఆర్ఎస్ ఆవిర్భావ ఖమ్మం సభలో నలుగురు ముఖ్యమంత్రులు, లక్షలాది మంది ప్రజల మధ్య నాటి ముఖ్యమంత్రి కేసిఆర్ నెల రోజుల్లో ఖమ్మం జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు ఇస్తామని నాటి మంత్రులు పువ్వాడ, హరీష్ రావులతో కలసి హామీ ఇచ్చి మోసం చేశారని, అదేవిధంగా తెలంగాణ ఉద్యమకారులను అణచివేచి మోసగాళ్లకు పదవులు ఇచ్చారని ఆవేదన వ్యక్తంచేశారు. గత ప్రభుత్వ తప్పిదాలే నేటి ఓటమికి కారణమని అన్నారు. ప్రస్తుత ప్రభుత్వం కూడా జర్నలిస్టుల ఇండ్ల స్థలాల సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇచ్చి నెలలు గడుస్తోందని వెంటనే పరిష్కరించాలని కోరారు. లేనియెడల జర్నలిస్టులు ఇండ్ల స్థలాల పరిష్కారంకోసం మరో పోరాటానికి సిద్ధం కావాలని పిలుపునిచ్చారు.
జిల్లా ప్రధాన కార్యదర్శి చిర్రా రవి మాట్లాడుతూ... తెలంగాణ అమరవీరుల త్యాగాల ఫలితంగానే ప్రత్యేక తెలంగాణ ఏర్పడిందని అందులో ముఖ్యంగా జర్నలిస్టులు, ఉద్యమ కారులు, నిరుద్యోగులు, విద్యార్థులు, ఉద్యోగులు, కార్మికులు, సకల సబ్బండ వర్గాలు ఐకమత్యంతో చేసిన పోరాట పటిమ మరువలేనిదన్నారు. అనంతరం టీయూడబ్ల్యూజే(టిజేఎఫ్) ఆధ్వర్యంలో జర్నలిస్టులు తెలంగాణ అమరవీరుల స్తూపం వద్దకు ర్యాలీగా వెళ్లి అమరవీరులకు ఘనమైన నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో యూనియన్ జిల్లా ఉపాధ్యక్షులు టీఎస్ చక్రవర్తి, పిన్ని సత్యనారాయణ, ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా కార్యదర్శి మందుల ఉపేందర్, నగర ప్రధాన కార్యదర్శి అమరవరపు కోటేశ్వరరావు, ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి కొరకొప్పుల రాంబాబు, కోశాధికారి బిక్కి గోపి, ఎలక్ట్రానిక్ మీడియా నగర అధ్యక్ష, కార్యదర్శులు యలమందల జగదీష్, కరీష అశోక్, మహిళ సీనియర్ జర్నలిస్ట్ వంగూరి ఈశ్వరి, భారతి, తిరుపతిరావు, వల్లూరి సంతోష్, ముత్యాల కోటేశ్వరరావు, ఉత్కంఠం శ్రీనివాస్, పి. పానకాలరావు, బండి కుమార్, వెంకట కృష్ణారావు, ఖాసీం, అంతోటి శ్రీనివాస్, యాదగిరి, నాగేశ్వరరావు, జీవన్ రెడ్డి మందుల వెంకటేశ్వర్లు, గెంటెల కుమార్, వెంకటేశ్వర్లు, వెంకట్, వెంకటేష్, పులి శ్రీను, వెంపటి నాయుడు, రమేష్, వెంకట్ రెడ్డి, ఆంజనేయులు, శ్రీధర్, శివకృష్ణ, శ్రీనివాసరావు, శ్రీనివాస్, మురళి, సంపత్, మహేష్, ఉపేందర్, యాదగిరి, గుండు శ్రీను, రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రమాదాలు నివారించకుండా ప్రజాప్రతినిధులపై విమర్శలా ?

- **చొప్పదండి మున్సిపల్ పెద్దలు తీరు మార్చుకోవాలి**
- **ఎంపీటీసీ ఫోరం అధ్యక్షుడు సింగిరెడ్డి కృష్ణారెడ్డి**



చొప్పదండి/ కరీంనగర్, జూన్ 02 (అక్షరం న్యూస్ )
గత సంవత్సర కాలంగా చొప్పదండిలో సెంట్రల్ లైటింగ్ పనులలో జాప్యం కారణంగా జరుగుతున్న ప్రమాదాలు నివారించడానికి ఎలాంటి చర్యలు తీసుకోకుండా ప్రమాదాలు నివారించమని కోరుతున్న ప్రజాప్రతినిధులపై మున్సిపల్ కౌన్సిలర్ %శ్రీ%ద్వారా కమిషనర్ , చైర్మన్ ప్రకటనలు ఇప్పించడం విడ్డూరంగా ఉందని ఎంపిటిసి ఫోరం అధ్యక్షుడు సింగిరెడ్డి కృష్ణారెడ్డి దుయ్యబట్టారు.గుమ్లాపూర్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి గుమ్లాపూర్ ఎంపీటీసీ బత్తుల లక్ష్మీనారాయణ తో కలసి ఆయన మాట్లాడుతూ
గత రెండు సంవత్సరాలుగా 33 కోట్ల అప్పుతో పట్టణ సుందరీకరణ పేరుమీద జరుగుతున్న పనులు ఎందుకు పూర్తి కావడం లేదో మున్సిపల్ కమిషనర్ వివరించాలనిఎంపిటిసి ఫోరం అధ్యక్షుడు సింగిరెడ్డి కృష్ణారెడ్డి ప్రశ్నించారు.
రాష్ట్ర రహదారిపై ఎలాంటి భద్రతా చర్యలు తీసుకోకుండా నిర్మాణాలు చేపడుతుంటే మున్సిపల్ కమిషనర్, ఏ ఒక్కరోజు సంబంధిత కాంట్రాక్టర్ కి నోటీసులు జారీ చేయలేదని కనీసం తాత్కాలికంగానైనా ప్రజల ప్రాణాలు కాపాడడానికి ప్రమాద సూచికలు,రేడియం లైట్లు, ప్లాస్టిక్ డివైడర్లు ఏర్పాటు చేసిన పాపాన పోలేదని, తద్వారా వాహనదారులు ప్రమాదానికి గురవుతుంటే ప్రాణ నష్టం ఆస్తి నష్టం
జరుగుతుంటే వాహన దారులువికలాంగులుగా మారుతుంటే ప్రశ్నిస్తున్న ప్రజాప్రతినిధులపై విమర్శలు చేయించడం ప్రజలు గమనించాలని ఆయన కోరారు.
ప్రజా ప్రతినిధులు ప్రజలకు జవాబుదారీగా ఉండాలని ప్రజలకు ప్రమాదాల గురై ప్రాణాలు కోల్పోతూ అంగవైకల్యం పొందుతూ ఉంటే వాహనాలు ధ్వంసం అవుతూ ఉంటే నివారణ చర్యలు తీసుకోకుండా కాంట్రాక్టర్లపై నెపం నెట్టి వేస్తూ ప్రశ్నించిన వారిని విమర్శించడం బాధ్యతల నుండి తప్పుకోవడం కాక మరేమిటని ఆయన ప్రశ్నించారు.మున్సిపల్ కమిషనర్ ఇప్పటికైనా రాజకీయ నాయకుల ద్వారా ప్రకటనలు ఇప్పించడం మాని ప్రమాద సూచికలు ఏర్పాటు చేయకపోతే న్యాయపరమైన చర్యలు ఎదుర్కోక తప్పదని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో మాజీ ఉప సర్పంచ్ విలాసాగరం అంజయ్య, బద్దెనపల్లి రాజేందర్, రామడుగు ప్రశాంత్, మహేష్, కంకణాల సంతోష్ కుమార్, కోస్న సత్యనారాయణ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# గౌడ యువజన సంఘం నూతన అధ్యక్షులుగా బొడిగే గంగరాజు

- **ఏకగ్రీవంగా ఎన్నికయిన బోడిగే గంగరాజు గౌడ్**
- **గౌరవ అధ్యక్షులు గా ఎన్నికయిన పూదరి మధు గౌడ్**



చొప్పదండి /కరీంనగర్,జూన్( 02 అక్షరం న్యూస్ )
కరీంనగర్ జిల్లా చొప్పదండి పట్టణంలోని గౌడ యువజన సంఘం గౌరవ అధ్యక్షులుగా పుదరి మధు గౌడ్ ,అధ్యక్షులుగా బోడిగే గంగరాజు గౌడ్ ఏకగ్రివంగా ఎన్నికయ్యారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గౌడ యువ జన సంఘం సభ్యుల ఐక్యత కోసం కృషి చేస్తామని, మా ఏన్నికకు సహకరించిన అందరికీ ధన్యవాదాలు తెలియజేస్తున్నామని అన్నారు.ఈ కార్యక్రమంలో బత్తిని ప్రశాంత్, మేడి రాకేష్, బూరుగు శ్రీనాథ్, బూరుగు నరేశ్ , జాగిరి సాగర్, బొడిగే శ్రీనివాస్, బుర్ర హరీష్ ,బొడిగే ప్రవీణ్ ,శ్రావణ్, శ్రీకాంత్, ఉపేందర్, గంగాధర్,మనిచంద్ర, సాయి, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

# దశాబ్ది ఉత్సవాలకు పిలుపు లేదు: జడ్పీటిసి

- **ప్రజా ప్రతి నిధులకు ఆహ్వానం పంపాము**
- **ఎంపీడీవో బాసం మధుసూదన్ వివరణ**



కరీంనగర్/చిగురుమామిడి/ జూన్ 2 (అక్షరం న్యూస్ )
చిగురు మామిడి మండలంలో ఆదివారం రోజు జరుగుతన్న తెలంగాణ రాష్ట్ర దశాబ్ధి ఉత్సవాలకు మండల ప్రజాపరిషత్ కార్యలయం నుండి అహ్వాన్నం రాలేదని స్థానిక జడ్పీటీసీ గీకురు రవీందర్ మండల అధికారి పై అరోపించారు.ఈ విషయంపై జడ్పీటీసీ గీకురు రవీందర్,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కంది తిరుపతి రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులతో విలేఖరు సమావేశం ఎర్పాటు చేసి మాట్లాడారు.మండల ఎంపిడివో ఒంటెద్దు పోకడలు పోతున్నాడని ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలంగాణ ఉద్యమం లో రాష్ట్ర సాధనకు అనేక పోరాట లు చేశానని ,ప్రజాప్రతినిగా ఎన్నికైన నాకు ఎంపీడీవో ఆహ్వానం పంపకపోవడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నానన్నారు. అధికారులు ప్రజాప్రతినిధులతో సమన్వయంతో పనిచేయ్యాలని కోరారు.దశాబ్ధి ఉత్సవాలకు పిలకుండా నిర్లక్ష్యం వహించిన ఎంపిడివో పైన మంత్రి పొన్నం ప్రభాకర్,జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకేలుతానని తెలిపారు.

## ప్రజా ప్రతినిధుల అందరికి ఆహ్వానం పంపాము: ఎంపిడివో

జడ్పీటీసీ చేసిన అరోపణలపై ఎంపిడివో మధుసూదన్ ను వివరణ కోరగా మండలం లోని ప్రజాప్రతినిధులకు అందరికీ మండల ప్రజా పరీషత్ కార్యలయం నుండి ఆహ్వానం పంపామని తెలిపారు.సబ్ అర్డీనేటర్ ఆహ్వానం పత్రాలను పంపించాడని..జడ్పీటీసీ గీకురు రవీందర్ పైనా నాకు ఎలాంటి వ్యక్తిగత వైరం లేదన్నారు.ప్రతి ఒక్క ప్రజాప్రతినిధికి గౌరవం ఇస్తున్నామని వారు తెలిపారు.

# భద్రాచలం రైతులకు ఆంద్రా కరెంటు

**భద్రాచలం వ్యవసాయ భూములకు తెలంగాణ విద్యుత్ ఇవ్వాలి**



భద్రాద్రి కొత్తగూడెం/ భద్రాచలం/ జూన్ 2 /అక్షరం న్యూస్ : తెలంగాణ ఆంధ్ర సరిహద్దు ప్రాంతం భద్రాచలంలోని శివారులో ఉన్న సుమారు 200 ఎకరాల వ్యవసాయ భూములకు సంబంధించిన కరెంటు లైన్లను తెలంగాణలో కలపాలని, తెలంగాణలో ఉన్న మా పొలాలకు తెలంగాణ కరెంటు ఇవ్వాలని భద్రాచలం విద్యుత్ శాఖ కార్యాలయం వద్ద రైతులు నిరసన వ్యక్తం చేసి విద్యుత్ శాఖ డి ఈ మరియు ఏ డి ఏ లకు వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా భద్రాచలం సొసైటీ చైర్మన్ అభినేని శ్రీనివాసరావు తెలుగుదేశం మహబూబాద్ పార్లమెంట్ ఇన్చార్జి కొడాలి శ్రీనివాస్ లు మాట్లాడుతూ

తెలంగాణ రాష్ట్రం వచ్చి పదేళ్లు గడుస్తున్న తెలంగాణ రైతులు ఆంధ్ర కరెంటు వాడాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు తెలంగాణ ప్రభుత్వం ఇచ్చే 24 గంటల కరెంటు రావడంలేదని, కరెంటు స్తంభాల విరిగిపోతే పట్టించుకోవడంలేదని, అన్నారు. భద్రాచలం శివారు ప్రాంతంలో ఉన్న సుమారు 200 ఎకరాల వ్యవసాయ భూమిని తెలంగాణ ఆంధ్ర రెండు రాష్ట్రాల విద్యుత్ శాఖ అధికారులు పట్టించుకోకపోవడం వల్ల వ్యవసాయ భూములకు నీరు అందడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఆ భూములు తెలంగాణ ప్రాంతానికి చెందినవి కాబట్టి ఆ భూముల యజమాని రైతులు కూడా తెలంగాణ ప్రాంతం వారే అని గుర్తించి ఆ భూములకు తెలంగాణ విద్యుత్ అందించాల్సిన బాధ్యత తెలంగాణ విద్య శాఖ పై ఉందని వెంటనే అధికారులు స్పందించి వ్యవసాయ భూములకు తెలంగాణ ప్రభుత్వం ఛి వచ్చే విద్యుత్తు ని ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పరిమి శ్రీనివాసరావు కొండవీటి అశోక్ బోడెపూడి వెంకట రామయ్య దారపునేని కృష్ణయ్య గుంటూరు ప్రవీణ్ తాలూరి చిట్టిబాబు కొండవీటి చిరంజీవి తదితరులు పాల్గొన్నారు

# ఆర్నకొండ లో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో తెలంగాణా ఆవిర్భావ దినోత్సవం



చొప్పదండి/ కరీంనగర్, జూన్ 02 (అక్షరం న్యూస్ )

కరీంనగర్ జిల్లా చొప్పదండి మండలం లోని ఆర్నకొండ గ్రామం లో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు .ఈ కార్యక్రమంలో గ్రామశాఖ అధ్యక్షుడు ఎల్లాల అదిరెడ్డి, నాయకులు మచ్చ రమేష్, కేతిరెడ్డి మణిశంకర్ రెడ్డి,గడమల్ల గంగారాం,జక్కుల అనిల్, ఎల్లాల సంతోష్ రెడ్డి, గడ్డం తిరుపతిరెడ్డి, తమ్మడి శ్రీనివాస్, జక్కులజనార్ధన్, నాంపల్లి వీరబ్రహ్మం ,శ్రీధర్, శ్రీనివాస్ బొంగోని అంజయ్య, కడారి అశోక్ కాటం రాములు, తమ్మడి ఆంజనేయులు, చాతర్ల ప్రేమ్ కుమార్, పిట్ట పరుశురాం తదితరులు పాల్గొన్నారు

# ఎందరో అమరవీరుల పోరాట ఫలితం తెలంగాణ

**ఐటీడీఏ పీవో ప్రతీక్ జైన్**

**ఐటిడిఏ ఆధ్వర్యంలో ఘనంగా తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు**



భద్రాద్రి కొత్తగూడెం /భద్రాచలం/ జూన్ 2 /అక్షరం న్యూస్ : సుదీర్ఘ పోరాటాలు, ఎందరో అమరుల త్యాగాల ఫలితంగా తెలంగాణను 29వ రాష్ట్రంగా సాధించుకొని 10 వసంతాలు పూర్తి చేసుకొని 11వ వసంతంలోకి చేరుకోవడం జరిగిందని ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి ప్రతిక్ జైన్ అన్నారు. ఆదివారం నాడు ఐటిడిఏ ఆవరణలో తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా పోలీసు గౌరవ వందనాన్ని స్వీకరించి, అమరవీరుల స్థూపం కు నివాళులు అర్పించి, తెలంగాణ తల్లి విగ్రహం కు పూజలు జరిపి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి, జాతీయ గీతాలాపన చేసి, ఐటీడీఏ యూనిట్ అధికారులకు, సిబ్బందికి మరియు జాతీయ పతాక ఆవిష్కరణకు వచ్చిన వివిధ శాఖల అధికారులు, సిబ్బందికి తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపిన అనంతరం ఆయన మాట్లాడుతూ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఏజెన్సీ ప్రాంతంలోని ప్రాచీన సంస్కృతి, సంప్ర దాయాలతో జీవిస్తున్న గిరిజనులు, అన్ని రంగాలలో అభివృద్ధి చెందాలనే ఆశయంతో విద్యా, వైద్యం ,ఇంజనీరింగ్ వ్యవసాయం ,మౌలిక వసతులు సాగునీరు, త్రాగునీరు, స్వయం ఉపాధి తదితర రంగాలలో సర్వతో ముఖాభివృద్ధికి కృషి చేసే ప్రక్రియలో తనకు అవకాశం కల్పించినందుకు సంతోషిస్తున్నానని ఆయన తెలుపుతూ, మరి ఒకసారి అందరికీ తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ శుభాకాంక్షలు తెలుపుతున్నట్లు ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో సహాయ ప్రాజెక్టు అధికారి జనరల్ డేవిడ్ రాజ్, డిడి ట్రైబల్ వెల్ఫేర్ అధికారిని మణెమ్మ, ఈ ఈ ట్రైబల్ వెల్ఫేర్ తానాజీ, ఏడీఎంహెచ్వో భాస్కర్, ఎస్ ఓ సురేష్ బాబు, హెచ్ ఎన్ టి సి అశోక్ ,డి టి ఆర్ ఓ ఎఫ్ ఆర్ శ్రీనివాస్, ఏ సి ఎం ఓ రమణయ్య, ఏటిడిఓ నరసింహారావు, ఏ పీ ఓ పవర్ మునీర్ పాషా, ఏడి అగ్రికల్చర్ భాస్కర్, మేనేజర్ ఆదినారాయణ, ఐటీడీఏ కార్యాలయం విభాగంలోని అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# భద్రాచలం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఉత్సవాలు



భద్రాద్రి కొత్తగూడెం/ భద్రాచలం/ జూన్ 2 /అక్షరం న్యూస్ : మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పరిమి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో తెలంగాణ దశాబ్ది ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ మండల కార్యాలయం వద్ద కాంగ్రెస్ పార్టీ మండలం అధ్యక్షులు పరిమి శ్రీనివాసరావు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు అనంతరం జరిగిన సమావేశాన్నిఉద్దేశించి కాంగ్రెస్ పార్టీ సినియర్ నాయకులు మాజీ గ్రంథాలయ చైర్మన్ భోగాల శ్రీనివాసరెడ్డి తమ్మళ్ళ వెంకటేశ్వర్లు మాట్లాడుతు. అమరవీరుల త్యాగాలతో పోరాటాలతో కాంగ్రెస్ పార్టీ నాయకురాలు సోనియా గాంధీ చలువతో తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందని తెలంగాణ ఏర్పడిన సందర్భంలో కుటుంబ సమేతంగా ఢిల్లీ వెళ్లి సోనియా గాంధీ పాదాలకు నమస్కరించి తెలంగాణ తల్లి సోనియా గాంధీ అని పొగిడిన రోజులు మర్చిపోయి కెసిఆర్ ఈరోజు స్వయంగా దశాబ్ది ఉత్సవాలకు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు ఆహ్వానం పంపితే అహంకారంతో ఈ కార్యక్రమంలో మేము పాల్గొనము అని చెప్పడం తెలంగాణ సమాజాన్ని అవమానపరచడమే అని అన్నారు. ఈనాడుపెద్దపెద్ద మాటలు చెప్పే ఎక్కడ ఉన్నాడు ఎల్బీనగర్ చౌరస్తాలో పోసుకోవడానికి పెట్రోల్ దొరికిన మీ అల్లుడికి అగ్గిపెట్టె ఎందుకు దొరకలేదు అని అన్నారు మీరు ఈ పదేళ్ల కాలంలో ఉస్మానియా యూనివర్సిటీకి ఏనాడైనా వెళ్లారా ఎందుకు వెళ్లలేకపోయారు ప్రజలకు సమాధానం చెప్పగలరా అధికారం కోల్పోయిన మీరు ఏదో మాట్లాడుతున్నారు అని అన్నారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ భద్రాచలం మండల అధ్యక్షులు పరిమి. శ్రీనివాస రావు, సినియర్ నాయకులు తుమ్మల. వెంకటేశ్వర్లు(టి వి),బంధం. శ్రీనివాస్, సేవాదళ్ ఏ బ్లాక్ అధ్యక్షులు గర్నేపల్లి. అశోక్, సేవాదళ్ భద్రాచలం మండల అధ్యక్షులు శీలం. రామ్మోహన్ రెడ్డి, శేషు, మాధవరావు, వివిఎస్ సింగ్, మహిళా కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి పందల.సరిత, వాషిమా హసీనా జయ, ఉష, జయ మరియు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# తెలంగాణ ఉద్యమ కాగడ, భద్రాద్రి పోరు ప్రతీక

**చైతన్యపు బావుట భద్రాద్రి జయశంకర్ చల్లగుల్ల నాగేశ్వరరావు భద్రాద్రి కోసం చేసిన పోరాటం మరువలేనిది**



భద్రాద్రి కొత్తగూడెం/ భద్రాచలం /జూన్ 2 /అక్షరం న్యూస్ : ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం తన ఉద్యోగాన్ని కూడా లెక్కచేయకుండా అప్పటి సమైక్యాంధ్ర పాలకుల ఒత్తిళ్లను నిర్బంధాలను ఎదిరించి ఎందరికో ఉద్యమ వాన మాలు నేర్పిన ఉద్యమ ఉపాధ్యాయులు నాగేశ్వరరావు. భద్రాచలం తెలంగాణలో అంతర్భాగంగా ఉంచాలని ఉద్యోగులను, విద్యార్థులను, యువకులను, మహిళలను, మీడియాని, దళిత, గిరిజనులను, బహుజనులను, సకల జనులను కళాకారుల ధూమ్ దాములతో జాగృతి పరిచి పోరులో విజయకేతనం ఎగరేసిన పోరాటం ఎందరుకో స్ఫూర్తినిచ్చింది. గత ,ప్రస్తుత ప్రభుత్వాలు తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం ఉద్యమం ఉద్యమకారులను విస్మరించడం బాధాకరం. జై తెలంగాణ అనే నినాదం కోసం ఆత్మార్పణ చేసుకున్న అమరవీరుల స్ఫూర్తితో ప్రతి పల్లెలో, ప్రతి గూడెంలో జన సమూహాన్ని ఐక్య పోరుకు సిద్ధం చేసి చిరకాల ఆకాంక్షను నెరవేర్చుకునేందుకు పోరు నడిపిన నాగేశ్వరరావు ని ఎలా మర్చిపోగలం. ఎవరు కాదన్నా ఈరోజు భద్రాచలం తెలంగాణలో అంతర్భాగంగా ఉంటానికి తనదైన శైలిలో పోరాటానికి కాగడనిచ్చి వెలుగు దారులు చూపిన ఉద్యమ వీరుని ఎలా మర్చిపోగలం.తెలంగాణ ఉద్యమ నాయకులు నాగేశ్వరరావు ని ప్రభుత్వం మర్చిపోవడం అంటే భద్రాచలం ప్రాంత ప్రజల ఆత్మగౌరవాన్ని అగోరపరచడమేనని తెలియజేస్తున్నాము.

నిజంగా ప్రభుత్వానికి తెలంగాణ ఉద్యమకారుల పట్ల గౌరవం ఉంటే ముందుగా తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు తోపాటు భద్రాచలం తెలంగాణలో అంతర్భాగంగా ఉండాలని ఉద్యమించిన చల్లగుల్ల నాగేశ్వరావు కి తగిన గౌరవం తెచ్చి తెలంగాణ ఆవిర్భావాన్ని జరపాలని తెలియజేస్తున్నాము..

# మండల పరిషత్ కార్యాలయం లో తెలంగాణా ఆవిర్భావ దినోత్సవ వేడుక

**చొప్పదండి మండల పరిషత్ కార్యాలయం లో జరిగిన తెలంగాణా ఆవిర్భావ దినోత్సవం లో జాతీయ జెండా ను ఆవిష్కరించిన ఎంపీపీ చిలుక రవీందర్**



చొప్పదండి /కరీంనగర్, జూన్ 02 (అక్షరం న్యూస్ )

కరీంనగర్ జిల్లా చొప్పదండి మండల కేంద్రం లో ఆదివారం రోజున మండల ప్రజా పరిషత్ కార్యాలయ ఆవరణలో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు చిలుక రవీందర్ జాతీయ జెండాను ఆవిష్కరించారు.అనంతరం వారు మాట్లాడుతూ నేటితో తెలంగాణ పది ఏళ్లు అనగా ఒక దశాబ్దం పూర్తి చేసుకున్న సందర్భంగా మండల ప్రజలకు, తెలంగాణ పదేళ్ల పండుగ తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలుపుతూ ఎందరో అమరవీరల త్యాగాల ఫలితమే మన తెలంగాణ రాష్ట్రం . తెలంగాణ రాష్ట్ర సాధనలో ప్రాణాలు అర్పించిన అమర వీరులకు ఘన మైన నివాళి అర్పిస్తూ వారిని స్మరించుకుందాం. ఉద్యమ చరిత్రనే సృష్టించిన మన తెలంగాణ రాష్ట్రం స్వరాష్ట్రం సిద్ధించిన తరువాత నేడు తెలంగాణ పదేళ్ల పండుగ జరుపుకుంటున్నామని అనగా ఒక దశాబ్దం పూర్తి చేసుకొని నవ శకానికి నాంది పలుకుతూ పదకొండవ సంవత్సరంలో అడుగు పెడుతున్న మన తెలంగాణ రాష్ట్రం అభివృద్ధిలో దేశంలోనే నంబర్ వన్ రాష్ట్రంగా ఎదిగి దేశాభివృద్ధిలో మరో దశాబ్దం పాటు సుస్తిర స్థానాన్ని పదిల పరచుకొవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ వేణు గోపాల్ రావు , ఎంపిఓ రాజ్ గోపాల్ రెడ్డి , సూపరింటెండెంట్ శ్రావణ్ కుమార్ రావు , సీనియర్ అసిస్టెంట్ నారోత్తమ్ రెడ్డి , జూనియర్ అసిస్టెంట్ హరి కృష్ణ , టైపిస్ట్ శ్రీనివాస్ , ఉపాధి హామీ సిబ్బంది, ఆఫీస్ సిబ్బంది మొదలగు వారు పాల్గొన్నారు.

# ఆర్ఎంపి వైద్యానికి చట్టబద్ధత కల్పించాలి

- **టీఎస్ ఐ ఎం ఏ బృందాల తనిఖీలు తక్షణమే నిలిపివేయాలి.**
- **మహా జన సమితి ఆదివాసి మహిళ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు. కంగాల రమణకుమారి డిమాండ్**



భద్రాద్రి కొత్తగూడెం/ భద్రాచలం/ జూన్ 2/ అక్షరం న్యూస్ : భద్రాచలంలో అనేక ఎండ్ల నుంచి వైద్యాన్ని నమ్ముకొని కుటుంబాన్ని పోషిస్తున్న ఆర్ఎంపి వైద్యులపైన టీఎస్ ఐఎంఏ బృందాలు ఆకస్మిక తనిఖీలు తక్షణమే నిలిపివేయాలని మహాజన సమితి ఆదివాసి మహిళా రాష్ట్ర ఉపాధ్యక్షురాలు కంగాల రమణకుమారి డిమాండ్ చేశారు, ఈ సందర్భంగా ఆమె ఒక ప్రకటనలో మాట్లాడుతూ ఎంబిబిఎస్ వద్ద వైద్యం నేర్చుకుని అనేక ఎండ్ల నుంచి గ్రామాలలో ప్రజలకు వైద్యాన్ని అందుబాటులోకి తెచ్చి ప్రజలను కాపాడి ఘనమైన చరిత్ర కలిగిన ఆర్ఎంపి వైద్యులను ఆనాటి ప్రభుత్వాలు ఘనంగా కొనియాడాయని ఆనాడు ప్రజలకు ప్రభుత్వాలకు ఆర్ఎంపి వైద్యులే దేవుళ్ళుగా కనిపించే పరిస్థితి ఉందని ఆమె తెలిపారు, దానిని గుర్తించి వైయస్సార్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు శిక్షణ తరగతులను ఏర్పాటు చేసి ప్రభుత్వ వైద్యశాలలో ఉద్యోగాలు కల్పించే విధంగా ప్రణాళికను రూపొందించారనీ దురదృష్టవశాత్తు ఆయన మరణించడం వలన ఆర్ఎంపీల శిక్షణ తరగతులు మరుగున పడిపోయిందని ఆమె ఆవేదన వ్యక్తపరిచారు. ప్రజలకు దగ్గరగా ఉండి తక్కువ ఖర్చుతో వైద్యం అందించిన ఆర్ఎంపి వైద్యులను నేడు నకిలీ డాక్టర్లు అనడం సమంజసం కాదని ఆమె పేర్కొన్నారు. ఈరోజు కుట్రపూరితంగా గ్రామీణ వైద్యులపైన విపరీతమైన దాడులు కొనసాగిస్తున్నారని ఉద్దేశపూర్వకంగా గ్రామీణ వైద్యుల పైన టీఎస్ ఐఎంఏ సభ్యులు కక్షపూరితంగా వ్యవహరిస్తున్నారని ఆమె మండిపడ్డారు. ప్రభుత్వ డాక్టర్లు ప్రైవేట్ వైద్యం చేస్తూ లక్షలు కోట్ల రూపాయలు సొమ్ము చేసుకుంటున్నారని వారి పైన ఏ అధికారి చర్యలు తీసుకోకపోవడం సోషనీయమని ఆమె అన్నారు. ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటూ తమకు చేతనైన వైద్యం అందించి ప్రజల్లో మంచి గుర్తింపుసంపాదించి వృత్తినే నమ్ముకొని కుటుంబాన్ని పోషిస్తూ గౌరవంగా బ్రతుకుతున్న ఆర్ఎంపీల పైన ఉద్దేశపూర్వకమైన దాడులు చేయడం అమానుష్యమని తక్షణమే దాడులను ఉపసంహరించుకోవాలని ఆమె తెలిపారు. ప్రభుత్వం ఆర్ఎంపీలకు భద్రత కల్పించి ఆర్ఎంపి వృత్తికి చట్టబద్ధత కల్పించాలని ఆమె ప్రభుత్వాన్ని కోరారు.

# 10 ఏళ్ల కెసిఆర్ పాలనలో తెలంగాణ అద్భుతమైన ప్రగతిని సాధించింది..

- **ఎందరో అమరుల త్యాగాల వల్ల తెలంగాణ రాష్ట్రం సిద్ధించింది..**
- **తెలంగాణ రాష్ట్రం కాంగ్రెస్ ఇస్తే వచ్చింది కాదు. పోరాడితే వచ్చింది**



భద్రాద్రి కొత్తగూడెం/ భద్రాచలం/ జూన్ 2/ అక్షరం న్యూస్ : తెలంగాణ రాష్ట్ర 11వ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ భద్రాచలం మండలం కమిటీ ఆధ్వర్యంలో మండల నాయకులు ఆకోజు సునీల్ కుమార్ అధ్యక్షతన

తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ వేడుకలు స్థానిక అంబేద్కర్ సెంటర్లో నిర్వహించారు తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా ఏర్పాటుచేసిన జాతీయ పతాకాన్ని బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ నాయకులు రావులపల్లి రాంప్రసాద్ ఎగురవేశారు.. అనంతరం సీనియర్ నాయకులు తాంగ్ర వెంకట రమణారావు కేక్ కట్ చేసి మిఠాయిలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నియోజకవర్గ నాయకులు తాంగ్ర వెంకట రమణారావు. మానే రామకృష్ణ గార్లు మాట్లాడుతూ పదేళ్ల కెసిఆర్ పాలనలో తెలంగాణ అన్ని రంగాల్లో ప్రగతి సాధించిందని అన్నారు. ఎందరో త్యాగాలు పోరాటాల వల్ల ఆనాడు అన్ని రాజకీయ పార్టీలను కలుపుకొని టిఆర్ఎస్ అధినేత కేసిఆర్ ఆధ్వర్యంలో తెలంగాణ ఉవ్వెత్తున పోరాటం సాగిందని అన్నారు.. తెలంగాణ ఇచ్చింది కాంగ్రెస్ అని చెప్పటం చూస్తుంటే విడ్డూరంగా ఉందని వేలాది మంది తెలంగాణ బిడ్డలు పోరాటం చేస్తే ఢిల్లీ పీఠం కదిలితే కాంగ్రెస్ దిగివచ్చి తెలంగాణ ఇచ్చిందని అంతేగాని తెలంగాణ మీద ప్రేమతో ఏటువంటి పోరాటం లేకుండా కాంగ్రెస్ తెలంగాణ ఇవ్వలేదని అన్నారు.. ఉద్యమంలో వేలాదిమంది బిడ్డలను పొట్టన పెట్టుకుంది ఆనాటి కాంగ్రెస్ ప్రభుత్వం అని ఆరోపించారు.. గులాబీ పార్టీకి పదవులు శాశ్వతం కాదని చివరి వరకు తెలంగాణకు రక్షణ కవచం గులాబీ జెండా అని అన్నారు.ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు కొరకు ప్రజలకు ఇచ్చిన వాగ్దానం నెరవేర్చే విధంగా నేటి ప్రభుత్వం కృషి చేయాలని లేని పక్షంలో ప్రజల పక్షాన పోరాటం తప్పదని అన్నారు.. ఈ కార్యక్రమంలో మండల సమన్వయ కమిటీ సభ్యులు తుమ్మలపల్లి ధనేశ్వరరావు. రేపాక పూర్ణచంద్రరావు .కోలా రాజు . పడిసిరి శ్రీనివాసరావు. బత్తుల నరసింహులు .జంజం పట్టాభి . లంకపల్లి విశ్వనాథ్. ఇమామ్ కాసిం. అంబటి కర్ర కృష్ణ. బాడిస నాగరాజు. చిట్టిమల్ల అనిల్. డానియల్ ప్రదీప్. కొలిపాక శివ .గణేష్ .అయినాల రామకృష్ణ. రోహిత్ . పృథ్వి .కల్లూరి శ్రీరాములు .గోపి . రాఘవ . మాచర్ల రంజిత్ మహిళా నాయకులు పోడుతూరి రమాదేవి. పూజల లక్ష్మి . మరియమ్మ. సలోమి. లత. ప్రియాంక. తెల్లం రాణి. శిరీష. తదితరులు ఉన్నారు.

## రోటరీ క్లబ్ ఆఫ్ భద్రాచలం ఆధ్వర్యంలో తోపుడు బండ్లు పంపిణీ




భద్రాద్రి కొత్తగూడెం/ భద్రాచలం/ జూన్ 2 /అక్షరం న్యూస్ : స్థానిక రూపా స్కూలు భద్రాచలం నందుతెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా రోటరీ క్లబ్ ఆఫ్ భద్రాచలం వారి ఆధ్వర్యంలో చిరు వ్యాపారస్తులకు జీవన ఉపాధి కొరకు రూ. 2,00,000/- విలువగల 12 పుష్ కార్ట్స్ (తోపుడు బండ్లు) పంపిణి కార్యక్రమాన్ని రోటరీ క్లబ్ అధ్యక్షురాలు మహాలక్ష్మి గారు మరియూ దాతలు లబ్దిదారులకు అందచేయటం జరింది ...రోటరీ క్లబ్ ఆఫ్ భద్రాచలం అధ్యక్షురాలు శ్రీమహాలక్ష్మి మాట్లాడుతూ భద్రాచలం రోటరీ క్లబ్ మరియు రోటరీ క్లబ్ మొయినాబాద్ వారు సంయుక్తంగా ఈ కార్యక్రమం చేయటం జరిగింది అని చెప్పారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి రాజశేఖర్, కోశాధికారి విద్యాసాగర్, అసిస్టెంట్ గవర్నర్ వేణుగోపాల్ మరియూ పాస్ట్ ప్రెసిడెంట్స్ యశోద రాంబాబు,మునికేశవ్,రఫీ, మధు, అజయ్ కుమార్ మరియూ,అజీమ్ చలపతి, శ్రీధర్ రెడ్డి, సాంబశివరావు, బందు నరసింహ రావు, చైతన్య, పాషా , ప్రెసిడెంట్ ఎలెక్ట్ బాలాజీ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ ఆవిర్భావ సంబురం.



రాజన్న సిరిసిల్ల /ముస్తాబాద్ /జూన్ -02(అక్షరం న్యూస్ )

రాష్ట్రం ఏర్పడి పదేళ్లు అయిన సందర్భంగా ముస్తాబాద్ మండల వ్యాప్తంగా ప్రభుత్వ కార్యాలయాల్లో ఆయా శాఖ అధికారులు జాతీయ జెండా ఆవిష్కరించారు. వారందరూ తెలంగాణ ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు

### బీజేపీ ఆధ్వర్యంలో

భారతీయ జనతా పార్టీ ముస్తాబాద్ మండల కేంద్రలో బీజేపీ మండల అధ్యక్షులు మేరుగు అంజగౌడ్ ఆధ్వర్యంలో శతాబ్ది వేడుకలను నిర్వహించింది. జాతీయ జెండాను స్థానిక వివేకానంద విగ్రహం వద్ద జెండా ఎగురవేశారు. అనంతరం తెలంగాణ అమరవీరులను స్మరించుకున్నారు. తెలంగాణ ఉద్యమంలో ఎంతో మంది ఉద్యమకారులు అమరవీరులన్నాయని, వారి త్యాగాల ఫలితమే తెలంగాణ ఆవిర్భావం అని కొనియాడారు. పార్లమెంటులో తెలంగాణ బిల్లుకు సంబంధించి బీజేపీ చేసిన కృషిని బీజేపీ నాయకులు గుర్తు చేసుకున్నారు. ఈ వేడుకల్లో బీజేపీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

### కాంగ్రెస్ ఆధ్వర్యంలో

ముస్తాబాద్ మండల కేంద్రం లో కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు గజ్జెల రాజు ఆధ్వర్యంలో ఆవిర్భావ వేడుకలు నిర్వహించారు. స్థానిక రాజీవ్ గాంధీ విగ్రహం వద్ద కాంగ్రెస్ శ్రేణుల తో కలిసి జెండా ఆవిష్కరణ చేశారు ఈ సందర్భంగా మాట్లాడుతూ నాలుగు కోట్ల ప్రజల ఆకాంక్ష మేరకు సోనియా గాంధీ ఇచ్చిన మాటకు కట్టుబడి తెలంగాణ రాష్ట్రం ఇచ్చారని ఆంధ్ర రాష్ట్రం లో పార్టీ మనుగడ కోల్పోతుంది అని తెలిసి కూడా తెలంగాణ రాష్ట్రం ఏర్పాటుకు కృషి చేసిన తల్లి సోనియా గాంధీ తెలంగాణ రాష్ట్ర ప్రజలు అందరు సోనియా గాంధీ కి రుణపడి ఉండాలనీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ని అధికారం లోకి తీసుకోని వచ్చి సోనియా గాంధీ కి బహుమతి గా తెలంగాణ ప్రజలు ఇచ్చారాన్నారు అన్నారు. తెలంగాణ ప్రజల కోరికలు నెరవేరాలి అంటే తెలంగాణ ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ తోనే సాధ్యం అవుతుంది. అన్నారు. మండల గ్రామ కాంగ్రెస్ శ్రేణులు పాల్గొన్నారు

## బిజెపి ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర అవతరణ వేడుకలు



జనగామ జిల్లా /రఘునాథపల్లి /( అక్షరం న్యూస్ ) జూన్ 2 : మండల కేంద్రంలో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్బంగా బిజెపి మండల కమిటీ ఆధ్వర్యంలో మండల అధ్యక్షులు పుప్పాలవేణు కుమార్ జాతీయ జెండా ఆవిష్కరణ చేశారు, కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బిజెపి రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు కావటి ముత్యాలు యాదవ్ హాజరై మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర అవతరణలో సుష్మ స్వరాజ్ పాత్ర కీలకమని అన్నారు, తెలంగాణ చిన్నమ్మగా ఆయన అభివర్ణించారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి వల్లాల ఉపేందర్,జిల్లా అధికార ప్రతినిధి మంద వెంకటేష్ యాదవ్, సర్పంచ్ ల ఫోరం మాజీ మండల అధ్యక్షులు బండి యాదగిరి,మండల ప్రధాన కార్యదర్శి చల్ల వాసుదేవ రెడ్డి,భాస్కర్ రెడ్డి సాయి,వెంకటయ్య,యాదగిరి,ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా తెలంగాణా ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ప్రజాభవన్ లో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి



హన్మకొండ జిల్లా /కాంగ్రెస్ భవన్ /అక్షరం న్యూస్ : తెలంగాణా ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా అమరవీరుల స్తూపం వద్ద నివాళులు అర్పిస్తున్న వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి.హన్మకొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో తెలంగాణా ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి.తెలంగాణా రాష్ట్రము ఇచ్చిన తెలంగాణా తల్లి శ్రీమతి సోనియా గాంధీ గారికి హన్మకొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో పాలాభిషేకం నిర్వహించరు.హన్మకొండ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన తెలంగాణా ఆవిర్భావ వేడుకల్లో పాల్గొన్న వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి.తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జాతీయ పతాకావిష్కరణ మరియు సోనియాగాంధీ చిత్ర పటానికి పాలాభిషేకం నిర్వహించిన వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు నాయిని రాజేందర్ రెడ్డి.తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా తెలంగాణ అవతరణ దినోత్సవ వేడుకలు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా హన్మకొండ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నాయిని రాజేందర్ రెడ్డి గారు, జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి జాతీయ గీతాన్ని ఆలపించి ప్రత్యేక రాష్ట్రాన్ని ఇచ్చి తెలంగాణ ప్రజల 60 ఏళ్ల కళను సాకారం చేసినందుకు ఏఐసిసి మాజీ అధ్యక్షరాలు శ్రీమతి సోనియా గాంధీ చిత్ర పటానికి పాలాభి షేకం చేశారు.ఈ సందర్భంగా జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ.. ముందుగా హన్మకొండ జిల్లా ప్రజలందరికి రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలుపాడు.తెలంగాణ రాష్ట్రము ప్రకటించడం కేవలం కాంగ్రెస్ పార్టీ ద్వారా సాధ్యమైందని అన్నారు.తెలంగాణ రాష్టాన్ని ఇచ్చింది కాంగ్రెస్ పార్టీ, తెచ్చింది కాంగ్రెస్ పార్టీప్రత్యేక తెలంగాణ రాష్ట్రం కోసం విద్యార్థులు,యువత పోరాట పటిమను గమనించి, తెలంగాణా మెజారిటీ ప్రజల 60 ఏళ్ల ఆకాంక్షలను నెరవేరుస్తూ కాంగ్రెస్ పార్టీ అధిష్టానం సోనియా గాంధీ గారు ప్రత్యేక తెలంగాణా రాష్ట్రాన్ని ఏర్పాటు చేయడం జరిగింది.ఎంతో మంది తెలంగాణ అమరవీరుల త్యాగఫలంతో, ఉద్యమకారుల పోరాటంతో 2014 జూన్ 2న తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించింది. నీళ్లు, నిధులు, నియమాకాల నినాదంతో దేశంలో 29వ రాష్ట్రంగా తెలంగాణ రాష్ట్రం ఏర్పడింది.అమరుల త్యాగాల ఫలితంగా సాధించుకున్న తెలంగాణాలో ఉద్యమకారుడని రెండు సార్లు కేసిఆర్ ను ముఖ్యమంత్రి చేస్తే తెలంగాణా ప్రజల బతుకులు ఏ మాత్రం మారలేదు.తెలంగాణ తల్లి సోనియమ్మ ఇచ్చిన ఈ తెలంగాణను కుటుంబం చేతిలో పెట్టిన ఈ రాష్ట్ర ముఖ్య మంత్రి తెలంగాణ ప్రజలను మోసం చేసాడని అన్నారు.రెండు పర్యాయాలు కేసిఆర్ ముఖ్యమంత్రిగా ఉండి ప్రజలకు చేసింది ఏమి లేదు. మాజీ ముఖ్యమంత్రి కేసిఆర్ చేసిందేమంటే గత కాంగ్రెస్ పార్టీ హయాంలో పెట్టిన పథకాల పేర్లు మార్చుతూ, కట్టిన ప్రాజెక్ట్ లకు పేర్లు మార్చుతూ, ప్రాజెక్టుకు రిడిజైన్ పేరిట కోట్లు దండుకోవడం జరిగింది.కమీషన్లకు కక్కుర్తి పడి తెలంగాణాకే ప్రామాణికంగా ఉన్న చారిత్రక కట్టడాలను కూల్చివేసింది. ప్రభుత్వ భూములను తన అన సూయులకు ధారాదత్తం చేయడం వేల కోట్లు దండుకోవడం జరిగింది.తెలంగాణా కోసం 1200 మంది విద్యార్థులు బలిదానాలు చేసుకుంటే కే.సి.ఆర్ ఎంతమందిని ఆదుకున్నాడు.రాష్ట్రము కోసం పోరాడి ఎంతో మంది రోడ్డున పడ్డారు. పదవులు మాత్రం కేసిఆర్ కుటుంబం అనుభవించారు.తెలంగాణ రాష్ట్ర సమితి తన ఎన్నికల మ్యానిఫెస్టో లో ఎన్నో హామీలు ఇచ్చి ఆ హామీలను తుంగలో తొక్కింది నిరుపేద ప్రజలకు ఎంతో మేలు చేకూర్చిన ఆరోగ్యశ్రీ పథకం కానీ పేద విద్యార్థులకు ఫీజు రి ఎంబెర్స్ మెంట్ బిఆర్ఎస్ ప్రభుత్వం నిర్వీర్యం చేసింది.యువతకు ఉద్యోగాల పేరుతో మభ్య పెట్టింది.రైతులు పండించిన పంటకు కనీస మద్దతు ధర తెలుపవు.ఉద్యమంలో అసువులు బాసిన అమరుల కుటుంబాలను పట్టించుకోలేదు.మాటల గారడితో ప్రజలను మభ్య పెడుతూ కాలయాపన చేసింది.తెలంగాణ రాష్ట్రం సోనియాగాంధీ గారితో సహకారం అయిందని నాలుగున్నర కోట్ల తెలంగాణప్రజల కల సాకారం చేసిన ఘనత సోనియాగాంధీ గారిదే అని అన్నారు.తెలంగాణ నూతన రాష్ట్రంగా ఏర్పడటానికి ఎన్నో ఉద్యమాల సాక్షిగా, ఎందరో ఉద్యమకారుల ప్రతిరూపంగా అఖండ భారతాన 29వ రాష్ట్రంగా ఆవిర్భవించిన తెలంగాణ, అమరుల త్యాగాల సాక్షిగా, వారి ఆశయాలు, ఆకాంక్షలు సాధనకై, సకల జన జీవితాలలో వెలుగులకై, భవిష్యత్ తరాల బాగుకై శ్రమిస్తున్న తెలంగాణ బిడ్డలకు, యావత్ తెలంగాణ ప్రజలకు ఆత్మగౌరవానికి దశాబ్ది కాలం పూర్తయి, నవ శకానికి నాంది పలుకుతూ తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు.ఈ కార్యక్రమంలో మేయర్ గుండు సుధారాణి, మాజీ మేయర్ ఎర్రబెల్లి స్వర్ణ, కాంగ్రెస్ పార్టీ ఏం.పి అభ్యర్థి కడియం కావ్య, పిసిసి సభ్యులు ఇనగాల వెంకట్రాం రెడ్డి, పిసిసి సభ్యులు బత్తిని శ్రీనివాస్ రావు, టిపిసిసి కార్యదర్శి ఈ.వి. శ్రీనివాస్ రావు, మొహమ్మద్ అంకుష్. కార్పొరేటర్లు పోతుల శ్రీమాన్, ఎలాకంటి రాములు, తోట వెంకటేశ్వర్లు, నెక్కొండ కల్పనా కిషన్, పోశాల పద్మ, గుంటి శ్రీనివాస్, జిల్లా గ్రంధాలయ సంస్థ మాజీ చైర్మన్ మొహమ్మద్ అజీజ్ ఖాన్, మాజీ కార్పొరేటర్లు నసీం జహాన్, సుంచు అశోక్, గుంటి కుమారస్వామి, బంక సరళ, డాక్టర్ రామకృష్ణ ,నాయకులు బొద్దిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, బిన్నీ లక్ష్మణ్, మిర్జా అజీజ్ ఉల్లా బేగ్, తోట వెంకట రాజ్ కుమార్, నాయిని లక్ష్మా రెడ్డి, తౌటం రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణా ఉద్యమం లో ఒంటిపై కిరోసిన్ పోసుకున్న కాంగ్రెస్ నాయకుడు కట్టెకోల లక్ష్మన్

### కట్టెకోల లక్ష్మన్ కి రాబోయే కాలంలో కాలంలో

### కాంగ్రెస్ పార్టీ సముచిత స్థానం ఇవ్వాలి




చొప్పదండి /కరీంనగర్,జూన్ 02 (అక్షరం న్యూస్ )

తెలంగాణా మలి దశ ఉద్యమం లో భాగంగా కరీంనగర్ జిల్లా చొప్పదండి మండలం కాట్నపెల్లి గ్రామానికి చెందిన కట్టెకోల లక్ష్మన్ డిసెంబర్ 26 వ తేదీ 2009 లో చొప్పదండి పట్టణం లోని ఎన్టీఆర్ చౌరస్తా లో జరిగిన తెలంగాణ ఉద్యమంలో భాగంగా అన్ని పార్టీ ల ఆధ్వర్యంలో జరిగిన అఖిల పక్ష తెలంగాణా ఉద్యమ కార్యక్రమం లో అప్పటి చొప్పదండి సింగిల్ విండో డైరెక్టర్, కాంగ్రెస్ పార్టీ నాయకుడు అయిన కట్టెకోల లక్ష్మన్ ఆకస్మాత్తుగా అందరూ చూస్తుండగానే తన ఒంటిపై కిరోసిన్ పోసుకున్నాడు. కిరోసిన్ పోసుకుని తనకు తాను అంటించుకునే క్రమంలో అక్కడున్న అన్ని పార్టీ ల నాయకులు, ప్రజలు చూసి వెంటనే గుడ్డతో ఒంటిపై పోసుకున్న కిరోసిన్ ను గుడ్డ తో తొలగించారు. ఈవిధంగా లక్ష్మన్ ప్రాణాలకి తెగించి తెలంగాణా ఉద్యమం లో ఒంటిపై కిరోసిన్ పోసుకున్నాడు. కట్టెకోల లక్ష్మన్ కాట్నపెల్లి సర్పంచ్ జనరల్ గా అయినప్పటికీ సర్పంచ్ గా పోటీ చేసి స్వల్ప తేడాతో సర్పంచ్ గా ఓడిపోయాడు. 2019లో కూడా సర్పంచ్ స్థానం ఎస్సీ రిజర్వ్ అయినప్పుడు పోటీ చేసి స్వల్ప తేడాతో ఓడిపోయాడు.తర్వాత కట్టెకోల లక్ష్మన్ 2019 లో జరిగిన మండల పరిషత్ ప్రాదేశిక సభ్యుని (ఎంపీటీసీ ) ఎన్నికల్లో తన భార్య కట్టేకోల తార ని కాట్నపెల్లి ఎంపీటీసీ గా గెలిపించుకున్నాడు.చొప్పదండి మండలం లో మొత్తం 11 ఎంపీటీసీ స్థానాలకి గాను కాంగ్రెస్ పార్టీ కి కేవలం ఒకే ఒక్క ఎంపీటీసీ స్థానం వచ్చింది. అది కూడా కాట్నపెల్లి గ్రామ ఎంపీటీసీ గా కట్టెకోల లక్ష్మన్ భార్య కట్టేకోల తార ఎంపీటీసీ గా గెలువటం తో మండలం లోనే కట్టెకోల లక్ష్మన్ కి మంచి గుర్తింపు వచ్చింది. అప్పటి నుంచి కట్టెకోల చొప్పదండి మండలం లో కాంగ్రెస్ పార్టీ యొక్క అన్ని కార్యక్రమం లలో చురుగ్గా పాల్గొంటున్నాడు.2023 లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలవటం, రాష్ట్రం లో అధికారం లోకి రావటం తో రాబోయే కాలంలో కట్టెకోల లక్ష్మన్ కి మంచి పదవి ఇవ్వాలని, చొప్పదండి వ్యవసాయ మార్కెట్ చైర్మన్ పదవి ఎస్సీ కి కేటాయించినట్లు అయితే కట్టేకోలకి ఇవ్వాలని కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు కోరుకుంటున్నారు.

## స్వేచ్ఛాయుత తెలంగాణ నిర్మాణంలో భాగస్వామ్యమవుదాం

స్వరాష్ట్రం కోసం జరిగిన పోరులో అగ్రభాగాన నిలిచింది సిపిఐ..నే సిపిఐ జిల్లా కార్యదర్శి : ఎస్.కె.సాబీర్ పాషా

సిపిఐ ఆధ్వర్యంలో శేషగిరిభవన్ లో తెలంగాణ ఆవిర్భావోత్సవాలు



భద్రాద్రి జిల్లా/ కొత్తగూడెం/ జూన్.02/ అక్షరం న్యూస్ : పోరాడి సాధించుకున్న తెలంగాణ రాష్ట్రంలో నిర్బంధాలు లేని స్వేచ్ఛాయుత పాలనను ప్రజలు కోరుకుంటున్నారని, అలాంటి తెలంగాణ నిర్మాణంలో కమ్యూనిస్టు పార్టీ కార్యకర్తలు భాగస్వామ్యం కావాలని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్.కే.సాబీర్ పాషా పిలుపునిచ్చారు. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆదివారం సిపిఐ జిల్లా కార్యాలయం శేషగిరిభవన్ లో అయన జాతీయ జెండాను ఆవిష్కరించిన అనంతరం నాటి తెలంగాణ సాయుధ పోరాటంలో, నేటి తెలంగాణ రాష్ట్ర పోరాటంలో మృతిచెందిన అమరులకు ఘన నివాళులర్పించారు. అనంతరం జరిగిన సదస్సులో సాబీర్ పాషా మాట్లాడుతూ గడిచిన పదేళ్లలో దేశంలోనూ, రాష్ట్రంలోనూ స్వేచ్ఛలేని నిర్బంధాలతో కూడిన పాలన సాగిందని అన్నారు. కార్మికులు, కర్షకులు, కష్టజీవులు, ఉద్యోగులు తమ డిమాండ్లను ప్రభుత్వం ముందు ఉంచడమే నేరంగా ప్రభుత్వాల పనితీరు కొనసాగిందన్నారు, ప్రజాస్వామ్యం ఖూనీనిచేయబడిందని, పరిస్థితిల్లో మార్పురాకుంటే ఉద్యమాలే ఆయుధంగా మలుచుకోవాలని పిలుపునిచ్చారు. ప్రజల ఆకాంక్షలను గుర్తించి స్వరాష్ట్రంకోసం జరిగిన పోరులో అగ్రభాగాన నిలిచింది సిపిఐనేనని, ఉద్యమాన్ని తారాస్థాయికి చేర్చి ప్రజల్లో, కేంద్రంలో కదలిక తెచ్చింది సిపిఐ అని అన్నారు. పోరాడి సాధించుకున్న తెలంగాణా రాష్ట్రంలో ఆ ఉద్యమ ఫలాలను ప్రజల దరిచేర్చే విధంగా ఉద్యమాలతో ప్రభుత్వాలపై వత్తిడి చేసే భాద్యతను సిపిఐ స్వీకరిస్తుందని స్పష్టం చేశారు. కార్యక్రమంలో సిపిఐ జిల్లా సమితి సభ్యులు కంచర్ల జమలయ్య, జి వీరాస్వామి, వాసిరెడ్డి మురళి, గెడ్డాడు నగేష్, భూక్యా శ్రీనివాస్, నాయకులు పిడుగు శ్రీనివాస్, యూసఫ్, ధర్మరాజు, నాయకులు నేరెళ్ల రమేష్, బత్తుల సురేష్, భాగ్యలక్ష్మి, మేదిని లక్ష్మి, కాటూరి రాము, లక్ష్మీనారాయణ, పుణ్ణంసింగ్, మిర్యాల రాము తదితరులు పాల్గొన్నారు.

### ఉద్యమకారులను తెలంగాణ సమరయోధులుగా గుర్తించాలి.....

ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఆకాంక్షను రేకెత్తించి 1969 ఉద్యమకారులను తెలంగాణ సమరయోధులుగా గుర్తించి వారిని అన్నివిధాలా ఆదుకోవాలని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్.కె.సాబీర్ పాషా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని బస్టాండు సెంటర్ లోని అమరవీరుల స్తూపం వద్ద 1969 ఉద్యమకారులతో కలిసి అమరవీరులకు నివాళులర్పించారు. నాటి ఉద్యమంలో పాల్గొన్న పలువురిని శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా సాబీర్ పాషా మాట్లాడుతూ వివక్షతకు గురవుతున్న తెలంగాణలో 1969లో జరిగిన ప్రత్యేక రాష్ట్ర ఉద్యమమే 2009లో తారాస్థాయిలో ప్రారంభమైన ఉద్యమానికి స్ఫూర్తి అని అన్నారు, నాడు ఉద్యమానికి పునాది పడకుంటే తెలంగాణ రాష్ట్రము ఏర్పడేదే కాదన్నారు. తెలంగాణ ఉద్యమానికి భీజం పోసిన నాటి ఉద్యమకారులని తెలంగాణ సమరయోధులుగా గుర్తించి పెన్షన్, గృహవసతి అందించి ఆదుకోవాలని కోరారు. కార్యక్రమంలో మ్యాథ్యూస్, కందుకూరి మదనయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఆయిల్ ఫామ్ సాగుకు ప్రభుత్వ సహకారం

**హనుమకొండ జిల్లా హార్టికల్చర్ అండ్ సెరికల్చర్ అధికారి ఆర్. శ్రీనివాసరావు**




హనుమకొండ/భీమదేవరపల్లి/జూన్ 02(అక్షరం న్యూస్):
ఆయిల్ ఫామ్ సాగుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సబ్సిడీని అందిస్తున్నాయని, ఈ అవకాశాన్ని చిన్న, సన్నకారు రైతులు సద్వినియోగం చేసుకోవాలని హనుమకొండ జిల్లా హార్టికల్చర్ అండ్ సెరికల్చర్ అధికారి ఆర్. శ్రీనివాసరావు తెలిపారు. భీమదేవరపల్లి మండలంలోని కొత్తపల్లితో పాటు, ఎల్కతుర్తి మండలం బావుపేట వద్ద ఆయిల్ ఫామ్ కొనుగోలు కేంద్రాలను ఆదివారం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..తక్కువ పెట్టుబడితో ఎక్కువ లాభం ఉండడం వల్ల ప్రభుత్వం పెద్ద ఎత్తున ఆయిల్ ఫామ్ తోటలను ప్రోత్సహిస్తున్నదని పేర్కొన్నారు.రైతులను ప్రోత్సహించేందుకు ప్రభుత్వ కంపెనీ (కే.ఎన్ బయో సైన్సెస్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ ఎండి పి.సుధారెడ్డి, కుశాల్ రెడ్డి) ల మధ్య జరిగిన ఒప్పందం ప్రకారం ఫ్యాక్టరీ జోన్ లో కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. రైతులను ఆయిల్ ఫామ్ సాగు వైపు ప్రోత్సహించేందుకు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తూ, క్షేత్రస్థాయిలో ప్రదర్శనలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో హార్టికల్చర్ ఆఫీసర్ బి. మానస, కంపెనీ ప్రతినిధులు ఆయిల్ ఫామ్ జిల్లా కోఆర్డినేటర్ కే. రంజిత్, హేమంత్ కుమార్ రెడ్డి, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## దైవ దర్శనానికి వెళుతుండగా ప్రమాదం

**ఒకరు మృతి ఆరుగురికి తీవ్ర గాయాలు**





గద్వాల్ జిల్లా/అయిజ మండలం/జూన్02/అక్షరం న్యూస్:- మండలం పరిధిలో అయిజ పట్టణంలోని భరత్ నగర్ కాలనీకి చెందిన బాగుంట రవి కారు రెంటుకు తీసుకొని కుటుంబ సభ్యులతో కలిసి శనివారం యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహస్వామి దర్శనానికి బయలుదేరారు. మార్గమధ్యంలో పెబ్బేరులో వారి బంధువులు ఇద్దరినీ ఎక్కించుకున్నారు. హైదరాబాద్ ఔటర్ రింగ్ రోడ్డులో వెళ్తుండగా టీఎస్ జీరో ఫైవ్ ఈజీ2709 నెంబర్ గల హెచ్ఎండిఏ వాటర్ ట్యాంకర్ ను ఢీ కొట్టింది ఈ ప్రమాదంలో ఏడుగురికి గాయాలు కాగా అంబులెన్స్ లో హైదరాబాదులోని ఓ ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతూ అపూర్వ 12 ఆదివారం మృతి చెందింది కాగా ప్రమాదంలో రవితోపాటు అతడి భార్య రేఖ కుమారుడు కౌశిక్ డ్రైవర్ వీరేష్ కు తీవ్ర గాయాలు అయ్యాయి వారి బంధువులకు స్వల్ప గాయాలు అయ్యాయి మృతి చెందిన అపూర్వ భౌతిక దేహాన్ని ఆదివారం అయిజకు తీసుకువచ్చి అంత్యక్రియలు నిర్వహించారు దీంతో పట్టణంలో విషాదఛాయలు అలుముకున్నా

## అమరుల వీరత్వమే తెలంగాణ రాష్ట్రం



ఓదెల/ పెద్దపల్లి జూన్ 02
(అక్షరం న్యూస్) ఓదెల మండల కేంద్రంలో తెలంగాణ ఆవిర్భావం దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా అమరవీరుల ఫోటోలకు పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు అనంతరం జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన మండల పార్టీ అధ్యక్షులు మూల ప్రేమ్ సాగర్ రెడ్డి ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎంతోమంది తెలంగాణ అమరవీరుల త్యాగాల పునాదుల మీద ఏర్పడ్డ ఈ తెలంగాణ అక్టోబర్ 2 తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం జరుపుకోవడం ఎంతో ఆనందంగా ఉందని తెలంగాణ ప్రజల తెలంగాణ ప్రజల చిరకాల ఆకాంక్షైన ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటు చేసిన ప్రియతమ నాయకురాలు సోనియాగాంధీ రుణం తీర్చుకోలేనిదని అన్నారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు చీకట్ల మొండయ్య ఎంపిటిసి బడకుంటి లక్ష్మీ చిన్నస్వామి చింతం కుమార్ స్వామి మాజీ సర్పంచ్ ఆకుల మహేందర్ బోడకుంట శంకర్ తో పాటు వివిధ అనుబంధ సంఘాల నాయకులు మండల నాయకులు సర్పంచులు ఎంపీటీసీలు కార్యకర్తలు పాల్గొన్నారు.

## రోడ్డుప్రమాదంలో విద్యుత్ ఆపరేటర్ మృతి....

**కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్న పోలీసులు...**



మెదక్ బ్యూరో, శివ్వంపేట, జూన్02(అక్షరం న్యూస్):
మండలంలోని గోమారం విద్యుత్ సబ్ స్టేషన్ లో ఆపరేటర్ గా విధులు నిర్వహిస్తున్న కనుకుంట్ల సుశాంత్ (35) ఆసుపత్రిలో చికిత్స పొందుతూ జూన్ న మరణించినట్లు ఎస్ఐ మహిపాల్ రెడ్డి ఆదివారం తెలిపారు. ఎస్ఐ తెలిపిన వివరాల ప్రకారం హన్మకొండ జిల్లాకు చెందిన కనుకుంట్ల సుశాంత్ హైదరాబాద్ చింతల్ లో నివాసముంటూ గత కొంతకాలంగా గోమారం విద్యుత్ సబ్ స్టేషన్ లో ఆపరేటర్ గా విధులు నిర్వహిస్తున్నడన్నారు. గత నెల 28న సాయంత్రం తన మోటార్ బైక్ పై వెళుతుండగా చిన్నగొట్టిముక్కుల గ్రామశివారులో బైక్ అదుపుతప్పి రోడ్డుపై కింద పడటంతో తీవ్రగాయాలయ్యాయని ఆయన తెలిపారు. తీవ్రంగా గాయపడ్డ సుశాంత్ ను హైదరాబాద్ లోని యశోద ఆసుపత్రికి తరలించగా అక్కడ చికిత్స పొందుతూ శనివారం సాయంత్రం మరణించినట్లు ఎస్ఐ తెలిపారు. మృతుని తమ్ముడు కనుకుంట్ల సందీప్ పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

## ఎంపీపీ హరికృష్ణకు ఘనంగా సన్మానం...

**శాలువాలతో ఘనంగా సన్మానించిన ఎంపీటీసీలు...**



మెదక్ బ్యూరో, శివ్వంపేట, జూన్ 02 (అక్షరం న్యూస్):
తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఆదివారం ఎంపీపీల ఫోరం జిల్లా అధ్యక్షులు, శివ్వంపేట ఎంపీపీ కల్లూరి హరికృష్ణను మండల పరిషత్ కార్యాలయంలోని ఎంపీపీ ఛాంబర్ లో ఎంపీటీసీలు గుగులోత్ గోవింద్, నువ్వుల దశరథ, మాజీ సర్పంచులు హంస హార్జనాయక్, అనిత కృష్ణగౌడ్ శాలువాలతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈసందర్భంగా ఎంపీపీ కల్లూరి హరికృష్ణ మాట్లాడుతూ కెసిఆర్ ఆమరణదీక్షతో గత కేంద్ర ప్రభుత్వంతో కొట్లాడి సాధించుకున్న తెలంగాణ రాష్ట్రం కెసిఆర్ హయాంలోనే అభివృద్ధి చెందిందని ఆయన అన్నారు. అభివృద్ధికి మారుపేరు కెసిఆర్ అని ఆయన గుర్తు చేశారు. ఎంపీటీసీలు దశరథ, గోవింద్ మాట్లాడుతూ ఎంపీపీ హరికృష్ణ మండల అభివృద్ధికి ఆహర్నిశలు కృషి చేస్తూ, గ్రామాల అభివృద్ధికి పాటుపతుతున్నాడని ఆయన అన్నారు.

### రైతులకు అందుబాటులో సబ్సిడీ వరి విత్తనాలు....పీఏసీఎస్ చైర్మన్ వెంకట్రాంరెడ్డి...

వానాకాలం పంట సాగుకోసం శివ్వంపేట ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘంలో రైతులకు సబ్సిడీపై అందించేందుకు గాను వరి విత్తనాలు అందుబాటులో ఉంచామని పీఏసీఎస్ చైర్మన్ చింతల వెంకట్రాంరెడ్డి అన్నారు. వైస్ చైర్మన్ వేణుగోపాల్ రెడ్డి సీఈఓ మధు యాదవ్ తో కలిసి ఆదివారం ఆయన మాట్లాడుతూ వరి కేఎన్ఎం సన్నరకం, జేజీఎల్, ఎంటియూ 1010, కేఎన్ఎం దొడ్డురకం వరి 480 బస్తాలు సబ్సిడీపై అందజేసేందుకు సిద్ధంగా ఉంచామన్నారు. జిల్లా ఉన్నతాధికారుల నుండి ఆదేశాలు, వాటికీ సంబందించిన ధరలు వచ్చిన వెంటనే సోమవారం నుండి సబ్సిడీ విత్తనాలు రైతులకు అందజేస్తామన్నారు. రైతులకు ఇబ్బందులు కలగకుండా ఎరువులు కూడ అందుబాటులో ఉంచుతామన్నారు. గ్రామాలలో వడ్ల కొనుగోలు వంద శాంతం పూర్తి చేశామన్నారు. ఈకార్యక్రమంలో పీఏసీఎస్ డైరెక్టర్లు కొత్తపేట యాదగౌడ్, వాకిటి సునీతా బిక్షపతి రెడ్డి, ఏనుగు అంజిరెడ్డి, బల్వంతరెడ్డి, కుమ్మరి వీరాస్వామి, పెంటాగౌడ్, సిబ్బంది రాములు, బిక్షపతి, రాము, శేషు,తదితరులు పాల్గొన్నారు.

## ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు...

భద్రాద్రికొత్తగూడెం, పినపాక, జూన్ 2(అక్షరంన్యూస్):పినపాక సత్యమేవ జయతే ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవాన్ని ఆదివారం ఘనంగా నిర్వహించారు. ముఖ్యఅతిథిగా వివేకానంద ఇన్స్టిట్యూట్ డైరెక్టర్ శ్రీరామ్ బృహస్పతి, సిపిఎం నాయకులు సత్రపల్లి సాంబశివరావు పాల్గొన్నారు. సత్యమేవ జయతే ప్రెస్ క్లబ్ అధ్యక్షులు నిట్టా వెంకటేశ్వర్లు జెండాను ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించుకోవడం ఆనందంగా ఉందని తెలిపారు. ఎందరో అమరవీరుల త్యాగ ఫలితంగా తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించిందని అన్నారు. వారిని స్మృతిస్తూ జోహార్లు తెలిపారు. తెలంగాణ రాష్ట్రం కోసం దశాబ్దాలుగా 1969 నుండి 2014వరకు వివిధ దశలలో సాగిన తెలంగాణ ఉద్యమంలో వందలాది మంది ఆత్మహత్యలు చేసుకున్నారన్నారు. 2014 జూన్ 2వ తేదీన దేశంలో 29వ రాష్ట్రంగా నూతనంగా అవతరించిందన్నారు. ఈ యొక్క కార్యక్రమంలో సత్యమేవ జయతే ప్రెస్ క్లబ్ గౌరవాధ్యక్షులు కొంపల్లి సంతోష్, ప్రధాన కార్యదర్శి తోకల శంకర్, సహాయ కార్యదర్శి కొంపెల్లి నాగేష్, గౌరవ సలహాదారులు బోడ లక్షణ్, కన్నె రమేష్, తదితరుల పాల్గొన్నారు.

## హైదరాబాద్‌ను కమ్మిన కారుమేఘం

**ఉరుములతో పలు ప్రాంతాల్లో తొలకరి**

హైదరాబాద్,జూన2(అక్షరం న్యూస్):
రాజధాని హైదరాబాద్‌లో వాతావరణం ఒక్కసారిగా మారింది. అప్పటి వరకు ఎండతో మండిపోయిన నగరంలో వాతావరణం చల్లబడింది. మేఘావృతమైన వర్ష సూచన కనిపిస్తోంది. ఉరుములు మెరుపులతో పలు చోట్ల వర్షం పడింది. భాగ్యనగరాన్ని కారుమబ్బులు కమ్మేశాయి. నల్లటి దట్టమైన మేఘాలు నగర వ్యాప్తంగా ముసురుకున్నాయి. ఈ నేపథ్యంలోనే వాతావరణ శాఖ కీలక ప్రకటన విడుదల చేసింది. గ్రేటర్ హైదరాబాద్‌కు భారీ వర్ష సూచన చేసింది. నగరంలో భారీ వర్షం కురిసే అవకాశం ఉందని తెలిపింది. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించింది.భారీ వర్ష సూచన నేపథ్యంలో జీహెచ్ఎంసీ అధికార యంత్రాంగం అలర్ట్ అయ్యింది. ఎస్‌డీఆర్ఎఫ్ సిబ్బంది, ఆయా విభాగాల సిబ్బంది క్షేత్రస్థాయిలో అలర్ట్‌గా ఉన్నారు. విద్యుత్ సరఫరాకు అంతరాయం కలకుండగా, రోడ్లపై నీళ్లు నిలిచిపోకుండా.. చెట్లు, హోర్డింగ్స్ కూలిపోతే వెంటనే తొలగించేలా అధికారులు సమాయత్తం అయ్యారు. మరోవైపు టోల్ ఫ్రీ నెంబర్లను కూడా ఏర్పాటు చేశారు.

## ఆంధ్రప్రదేశ్‌ను తాకిన నైరుతి

- మూడురోజుల ముందే ముద్దాడిన రుతుపవనం
- మరో మూడ్రోజుల్లో తెలుగు రాష్ట్రాల్లో విస్తరణ

విశాఖపట్నం,జూన2అక్షరం న్యూస్):
ఆంధ్రప్రదేశ్‌లోని రాయలసీమ, నెల్లూరు జిల్లాల్లో నైరుతి రుతుపవనాలు ప్రవేశించాయి. రానున్న మూడు రోజుల్లో ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల్లో రుతుపవనాలు విస్తరించను న్నాయని వాతావరణ శాఖ అధికారులు తెలిపారు. అనుకున్న సమయం కన్నా మూడు రోజులు ముందే రుతుపవనాలు ఏపీలోకి ప్రవేశించాయి. ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్‌లో అక్కడక్కడ చెదురు ముదురుగా ఉరుములు మెరుపులతో కూడిన వర్షాలు పడే అవకాశం ఉందని అధికారులు చెబుతున్నారు. పొడి వాతావరణం ఉన్నచోట మాత్రం కొంత ఉక్కపోత ఉండే అవకాశం ఉందన్నారు. ఈ ఏడాది మొదటి మంచి వర్షాలు పడే అవకాశం ఉందని వాతావరణ శాఖ అధికారిని సునంద పేర్కొన్నారు. ఈసారి సకాలంలో దేశమంతా రుతు పవనాలు విస్తరించి భారీ వర్షాలు నమోదు కానున్నాయి. రెమాల్ తుపాను కూడా బంగ్లాదేశ్ వైపు మరలిపోవడంతో నైరుతి రుతుపవనాలు చురుగ్గా కదలడానికి అనువైన వాతావరణం ఏర్పడింది. నైరుతి రుతు పవనాలు త్వరగా రాష్ట్రంలోకి ప్రవేశించడంతో రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ సారి త్వరగా తెలుగు రాష్ట్రాల్లో రుతు పవనాలు కదులుతుండటంతో రైతులు విత్తనాలు వేసేందుకు ఏర్పాట్లు చేసుకుంటున్నారు. గత ఏడాది సరైన వర్షాలు లేక అన్నదాతలు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. కానీ ఈసారి పరిస్థితి అందుకు భిన్నంగా ఉంటుందని వాతావరణ శాఖ వెల్లడించింది. ఈసారి జూన్ నెల సాధారణ వర్షపాతాన్ని మించి వర్షాలు నమోదవుతాయని ఐఎండీ తెలిపింది. కేవలం జూన్ నెల ఒక్కటే కాకుండా సెప్టెంబర్ వరకూ సాధారణం కంటే అధిక వర్షపాతం నమోదవుతుందని అంచనా వేశారు. ఈశాన్య భారతదేశంలో మాత్రం సాధారణం కంటే తక్కువ వర్షపాతం నమోదయ్యే అవకాశం ఉంది. దక్షిణాదిన సాధారణం కంటే అధిక వర్షపాతం ఉంటుంది. జూన్-సెప్టెంబర్ అధిక వర్షపాతం నమోదు కావచ్చని తెలుస్తోంది. మరోవైపు రాష్ట్రంలో గత మూడు రోజులుగా తీవ్రమైన ఎండ, వేడి గాలులతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. కొన్ని ప్రాంతాల్లో 50 డిగ్రీలు దాటి అధిక ఉష్ణోగ్రత నమోదవుతుందని వాతావరణ శాఖ అధికారులు చెబుతున్నారు. నైరుతి రుతు పవనాలు త్వరగా తెలుగు రాష్ట్రాల్లో ప్రవేశిస్తుండటంతో ఎండ, వేడిగాలుల నుంచి ఉపశమనం లభించినట్లు అవుతుందని ప్రజలు భావిస్తున్నారు.

## ఎపిలో ఎన్‌డిఎ కూటమిదే విజయం

- ఎగ్జిట్ పోల్స్‌కన్నా ముందే గెలుపు ఖాయం
- కౌంటింగ్ సందర్భంగా ఏజెంట్లు అప్రమత్తంగా ఉండాలి
- వైకాపా అల్లర్లు సృష్టించే అవకాశం ఉంది
- కూటమి నేతల టెలీ కాన్ఫరెన్స్‌లో చంద్రబాబు

అమరావతి,జూన2అక్షరం న్యూస్):
ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికల్లో తమ విజయం తథ్యమని కూటమి అగ్రనేతలు ధీమా వ్యక్తం చేశారు. ఈసారి జరిగిన ఎన్నికలకు ఎగ్జిట్ పోల్స్ కూడా అవసరం లేదని, తామే ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు తెదేపా అధినేత చంద్రబాబు అభిప్రాయపడ్డారు. ఈ మేరకు కూటమి తరపున పోటీ చేసిన ఎంపీ, ఎమ్మెల్యేల అభ్యర్థులతో అగ్రనేతలు చంద్రబాబు, అరుణ్ సింగ్, పురందేశ్వరి, నాదెండ్ల మనోహర్ జూమ్ మీటింగ్ నిర్వహించారు. అసెంబ్లీ, లోక్ సభ ఎన్నికల అభ్యర్థులతో టీడీపీ అధినేత చంద్రబాబు, రాష్ట్ర బీజేపీ ఇన్‌ఛార్జ్ అరుణ్ సింగ్, బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలు పురందేశ్వరి, జనసేన పీఏసీ సభ్యుడు నాదెండ్ల మనోహర్ జూమ్ కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఎన్నికల్లో కూటమికి 53శాతం, వైసీపీకి 41శాతం ఓట్లు పోలయ్యాయని తరుణ్ సింగ్ చెప్పారు. ఈ మేరకు తమ వద్ద స్పష్టమైన లెక్కలు ఉన్నాయన్నారు. కౌంటింగ్ రోజు, తర్వాత వైసీపీ మూకలు అల్లర్లు సృష్టించేందుకు ప్రయత్నిస్తు న్నారని, అందరూ అప్రమత్తంగా ఉండాలని పురందేశ్వరి వారికి సూచించారు. కౌంటింగ్‌లో ఎన్నికల కమిషన్ నిబంధనల ప్రకారం వ్యవహరించాలని, పోలింగ్ రోజు ఇచ్చిన ఫార్మ్ 17-అను ఏజెంట్లు అందరూ కౌంటింగ్ కేంద్రాలకు తీసుకెళ్లాలని చంద్రబాబు సూచించారు. మూడు పక్షాల ఏజెంట్లు సమన్వయంతో పని చేయాలన్నారు. ఎవరు రెచ్చగొట్టినా రెచ్చిపోవద్దని, పోటీ చేసిన అభ్యర్థులు కేంద్రాలకు తప్పనిసరిగా వెళ్లాలని ఆదేశించారు. ముఖ్యంగా పోస్టల్ బ్యాలెట్లు లెక్కించే అంశంలో అప్రమత్తంగా ఉండాలని అభ్యర్థులకు చంద్రబాబు సూచించారు. ఇటీవల పోస్టల్ బ్యాలెట్‌పై సుప్రీంకోర్టు ఇచ్చిన ఉత్తర్వులను అందరూ జాగ్రత్తగా చూడాలన్నారు. అందరూ రాజ్యాంగ, చట్టబద్ధంగా వ్యవహరించాలని ప్రత్యర్థులు రెచ్చగొట్టినా సమన్వయంతో ఉండాలన్నారు. కూటమి తిరుగులేని విజయం సాధించబోతోందని.. ఎన్నికల్లో మూడు పార్టీల నేతలు, కార్యకర్తలు మంచి సమన్వయంతో పనిచేశారని చంద్రబాబు పేర్కొన్నారు. కౌంటింగ్ రోజున అల్లర్లకు పాల్పడేందుకు వైసీపీ ప్రణాళికలు రచిస్తోందని ఆయన ఆరోపించారు. పోస్టల్
బ్యాలెట్ ఓట్లలోనూ వైసీపీ కొర్రీలు వేయాలని చూసిందన్నారు. డిక్లరేషన్ ఫాం తీసుకున్న తర్వాతే అభ్యర్థులు కౌంటింగ్ కేంద్రం నుంచి బయటకు రావాలన్నారు. ఎగ్జిట్ పోల్స్ అన్నీ కూటమి విజయం వైపే మొగ్గు చూపించాయని చంద్రబాబు పేర్కొన్నారు. కేంద్రంలో, రాష్ట్రంలో ఎన్డీయే కూటమి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయబోతోందన్నారు. తమ ఓటమికి కారణాలు వెతుక్కునే పనిని ఇప్పటికే అధికార పార్టీ మొదలు పెట్టిందన్నారు. పోస్టల్ బ్యాలెట్ డిక్లరేషన్‌పై ఈసీ ఇచ్చిన ఆదేశాలపైనా కోర్టుకు వెళ్లి హంగామా చేయాలని చూశారన్నారు. కౌంటింగ్ రోజు కూడా అనేక అక్రమాలు, దాడులకు తెగబడే అవకాశం ఉందన్నారు. అందువల్ల కూటమి ఏజెంట్లు, అభ్యర్థులు అప్రమత్తంగా ఉండాలన్నారు. కౌంటింగ్ ఏజెంట్లు, చీఫ్ ఎలక్షన్ ఏజెంట్లు కౌంటింగ్ కేంద్రానికి సమయానికి చేరుకోవాలన్నారు. అధికారులు నిబంధనలు పాటించేలా కౌంటింగ్ కేంద్రాల్లో ఏజెంట్లు పని చేయాలన్నారు. ఈవీఎంలను స్ట్రాంగ్ రూముల నుంచి తీసుకొచ్చే సమయంలో అప్రమత్తంగా వ్యహరించాలని చంద్రబాబు సూచించారు. ప్రతి అభ్యర్థి లీగల్ టీంను అందుబాటులో ఉంచుకోవాలని జనసేన పీఏసీ ఛైర్మన్ నాదెండ్ల మనోహర్ పేర్కొన్నారు. అభ్యర్థి ఎవరైనా ఓట్లు బదిలీ కావాలన్న ఉద్దేశ్యంతో మూడు పార్టీల నేతలు, కార్యకర్తలు కష్టపడి పని చేశారన్నారు. ఏపీలో ఎన్డీయేకు 21 వరకు ఎంపీ సీట్లు వచ్చే అవకాశం ఉందని బీజేపీ జనరల్ సెక్రటరీ అరుణ్ సింగ్ అన్నారు. రాష్ట్రంలోనూ 53 శాతం ఓట్లతో ఎన్డీయే ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయబోతోందన్నారు. లెక్కింపులో అనుమానాలు ఉంటే రీకౌంటింగ్ అడగాలని బీజేపీ ఏపీ చీఫ్ పురంధేశ్వరి పేర్కొన్నారు. ఓటమి భయంతో ఎన్నికల సమయంలో అల్లర్లకు పాల్పడిన వైసీపీ .. కౌంటింగ్ సమయంలో కూడా ఘర్షణకు దిగే అవకాశం ఉందన్నారు.

# రాజమౌళిని డిసప్పాయింట్ చేసిన 'కలర్ ఫోటో' సినిమా

హైదరాబాద్,జూన2(అక్షరం న్యూస్):
ఏంటి రాజమౌళికి కలర్ ఫోటో సినిమా నచ్చలేదా.. అదేంటి నేషనల్ అవార్డు సినిమా, అందరు మెచ్చిన సినిమా.. జక్కన్నకు ఎందుకు నచ్చలేదు అనుకుంటున్నారా..? అవును రాజమౌళికి కలర్ ఫోటో సినిమా నచ్చలేదట. ఈ విషయాన్ని స్వయంగా ఈ సినిమా దర్శకుడు సందీప్ రాజ్ చెప్పాడు. నేషనల్ అవార్డు వచ్చిన నెక్స్ట్ డేనే రాజమౌళి గారు ఫోన్ చేసి తన ఆఫీస్ కు రమ్మని పిలిచాడట. పిలిచి తనకు సినిమా నచ్చలేదని చెప్పాడట. దాంతో సందీప్ షాక్ అయ్యాడట. అయితే నచ్చనిది సినిమా కాదని ఎండింగ్ పార్ట్ మాత్రమే అని చెప్పాడట. కలర్ ఫోటో సినిమాను చాలా కన్విక్షన్ గా తీశావు. హీరో క్యారెక్టర్ కు తను కూడా కనెక్ట్ అయ్యాయనని చెప్పాడట. అయితే ఎండింగ్ లో హీరో చనిపోవడం అనేది తనకు నచ్చలేదని చెప్పాడట. నెక్స్ట్ సినిమా నుంచి గుర్తు పెట్టుకో.. ఒక చావుతో సినిమా కథ మొదలవ్వాలి కానీ.. ఎండ్ అవకూడదని చెప్పాడట. హీరో డెత్ ఎప్పుడూ.. ఇంకోచోట మంచి జరిగితేనే చచ్చి పోవాలి అని చెప్పాడట. అలా ఆ రోజు రాజమౌళి చెప్పిన మాటలు తనకు ఒక భగవద్గీతలా అనిపించాయని సందీప్ రాజ్ ఓ ఇంటర్వ్యూలో చెప్పుకొచ్చాడు. నాలుగేళ్ల కిందట కరోనా కమ్మేసిన వేళ.. నేరుగా ఓటీటీలో రిలీజైన కలర్ ఫోటో సినిమా సృష్టించిన సంచలనాలు అన్నీ ఇన్నీ కావు. సుహాస్ హీరోగా, సందీప్ రాజ్ దర్శకత్వంలో తెరకెక్కిన ఈ ట్రాజెడీ లవ్ స్టోరీ ఒక్క తెలుగు ఆడియెన్స్ నే కాదు.. యావత్ ఇండియా సినీ ప్రియులు మెచ్చిన సినిమాగా నిలిచింది. అప్పటివరకు క్యారెక్టర్ ఆర్టిస్టుగా సుపరిచితమైన సుహాస్.. ఈ సినిమాతో హీరోగా మారి తొలి ప్రయత్నంలోనే బంపర్ హిట్టు కొట్టాడు. ఈ సినిమాలో సుహాస్ యాక్టింగ్ కు ఫిదా అవని ప్రేక్షకుడు లేదు. ఒక్క సుహాస్ అనే కాదు, హీరోయిన్




చాందినీ, సునీల్, వైవా హర్ష ఇలా ప్రతీ ఒక్కరు ది బెస్ట్ పర్ఫార్మెన్స్ ఇచ్చారు. ఐఎమ్‌బీడీ సైతం ఈ సినిమాకు 8.2 రేటింగ్ ఇచ్చిందంటే.. ఏ రేంజ్ సినిమానో అర్థం చేసుకోవచ్చు. ఇప్పటికీ సుహాస్ కెరీర్ లో ది బెస్ట్ సినిమాల లిస్ట్ లో ఇది తొలి స్థానంలో ఉంటుంది. ఈ సినిమాతో సుహాస్ క్రేజ్ అమాంతం పెరిగింది. హీరోగా బ్యాక్ టు బ్యాక్ బంపర్ హిట్లు కొడుతు దూసుకపోతున్నారు. మరోవైపు చాందిని కూడా మంచి మంచి సినిమాలు చేస్తుంది. ఇక సందీప్ రాజ్ ప్రస్తుతం రవితేజ తో ఓ భారీ సినిమాను ప్లాన్ చేస్తున్నాడు.

# కమల్ లాంటి యాక్టర్ ప్రపంచంలోనే లేరు

హైదరాబాద్,జూన2(అక్షరం న్యూస్):
డైరెక్టర్ శంకర్, హీరో కమల్ హాసన్, కాంబినేషన్ లో భారీ బడ్జెట్ చిత్రంగా 'భారతీయుడు 2' విడుదలకు సిద్ధమైంది. ఈ చిత్రం ప్రపంచ వ్యాప్తంగా జూలై 12న తెలుగు, తమిళ, హిందీ భాషల్లో భారీగా ప్రపంచవ్యాప్తంగా రిలీజ్ కానుంది. శనివారం నాడు చెన్నైలో సినీ ప్రముఖులు సమక్షంలో ఆడియో వేడుకను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డైరక్టర్ శంకర్ మాట్లాడుతూ.. ఈ రోజే సినిమా ఫైనల్ మిక్సింగ్ ను విన్నాను. అనిరుధ్ మ్యాజిక్ ను అద్భుతంగా చేశాడు. సంతో సినిమాకు సరికొత్త ఎనర్జీ వచ్చింది. ప్రేక్షకులకు కూడా సినిమా చూశాక అదే ఎనర్జీ వస్తుందని తెలిపారు. ఇండియన్ టైంలోనే కమల్ హాసన్ సీక్వెల్ తీద్దామని అడిగారని., కాకపోతే అప్పుడు నా వద్ద సరైన కథ లేదని చెప్పినట్లు తెలిపారు. చాలా ఏళ్లకు పేపర్స్ లో లంచం వల్ల జరిగే ఘోరాలు, అన్యాయాలు చూసి కథ ఇలా రాద్దామా..? అలా రాద్దామా..? అని అనుకున్నానని.. అయితే అప్పుడు నేను, కమల్ హాసన్ వేర్వేరు ప్రాజెక్టుల్లో ఉండటంతో కుదర్లేదని తెలిపాడు. రోబో 2.%ూ% తరువాత ఈ కథ రాసుకున్నానని., అలా ఇండియన్ 2 మొదలైనాట్లు తెలిపారు. మొదటి రోజు షూటింగ్‌లో ఇండియన్ 2 గెటప్‌లో కమల్ హాసన్ చూసి అంతా షాక్ అయ్యామని ఆయన.. 28 ఏళ్ల క్రితం ఎలా అనిపించిందో..




అప్పుడు కూడా అలాంటి ఫీలింగ్ కలిగిందని తెలిపాడు. ఇండియన్ తాత మంచి వాళ్లకు మంచివాడు.. చెడ్డవాళ్లకు చెడ్డవాడు. ఇలాంటి పాత్రను చేయడం మామూలు విషయం కాదని తెలిపారు. ఇక కమలాసన్ 360 డిగ్రీ కంటే ఒక డిగ్రీ ఎక్కువగా నటించే సత్తా ఉన్న నటుడని, 70 రోజుల పాటు మేకప్ తో ఆయన నటించారని చెప్పుకొచ్చారు. ఆయనలాంటి యాక్టర్ ఈ ప్రపంచంలోనే లేరని శంకర్ తెలిపారు. ఆయనతో ఇండియన్ 2, ఇండియన్ 3 చేయడం చాలా ఆనందంగా ఉంది. నిజానికి ఈ ఇండియన్ 2 వేరే నిర్మాతతో సినిమా చేయాలి. అయితే లైకా నుంచి సుభాస్కరన్ ఫోన్ చేసి 'నేను నిర్మిస్తాను.. నాకు ఇండియన్ సినిమా అంటే చాలా ఇష్టం. నేనే నిర్మిస్తాను' అన్నట్లు తెలిపారు. ఇక చివరగా ఇండియన్ ఎంత పెద్ద హిట్ అయిందో ఇండియన్ 2 అంత కంటే పెద్ద హిట్ అవుతుందని నమ్ముతున్నట్లు ఆయన అన్నారు.



# సూర్య మూవీలో పూజ హెగ్డే..

హైదరాబాద్,జూన2(అక్షరం న్యూస్):
కోలీవుడ్ స్టార్ హీరో సూర్య ప్రస్తుతం వరుస సినిమాలతో ఎంతో బిజీ గా వున్నారు.ప్రస్తుతం సూర్య నటిస్తున్న లేటెస్ట్ 'కంగువ'.కోలీవుడ్ స్టార్ డైరెక్టర్ శివ తెరకెక్కిస్తున్న ఈ సినిమాను స్టూడియో గ్రీన్ అండ్ యూవీ క్రియేషన్స్ బ్యానర్స్ పై జ్ఞానవేల్ రాజా , వంశికృష్ణ రెడ్డి మరియు ప్రమోద్ ఉప్పలపాటి సంయుక్తంగా నిర్మిస్తున్నారు.. భారీ బడ్జెట్ తో తెరకెక్కుతున్న ఈ సినిమాలో సూర్య సరసన బాలీవుడ్ బ్యూటీ దిశా పటాని హీరోయిన్ గా నటిస్తుంది.అలాగే యానిమల్ మూవీ ఫేమ్ బాబీ డియోల్ ఈ సినిమాలో విలన్ గా నటిస్తున్నారు. ఇదిలా ఉంటే సూర్య నటిస్తున్న మరో మూవీ ' సూర్య 44 '..ఈ సినిమాను కోలీవుడ్ స్టార్ డైరెక్టర్ జిగర్ తండా డబల్ ఎక్స్ ఫేమ్ కార్తీక్ సుబ్బరాజు తెరకెక్కిస్తున్నారు. ఈ చిత్రాన్ని 2డీ ఎంటర్‌టైన్‌మెంట్స్ నిర్మించనున్నారు.ఈ సినిమాలో పాపులర్ మలయాళ నటుడు జోజు జార్జ్ కీలక పాత్రలో నటిస్తున్నాడు.తాజాగా ఈ సినిమా కు సంబంధించి మేకర్స్ సాలిడ్ అప్డేట్ ఇచ్చారు.ఈ సినిమాలో స్టార్ హీరోయిన్ పూజ హెగ్డే హీరోయిన్ గా నటిస్తున్నట్లు మేకర్స్ అధికారికంగా ప్రకటించారు.తాజాగా పూజ హెగ్డేకు వెల్కమ్ చెబుతూ మేకర్స్ స్పెషల్ పోస్టర్ ను రిలీజ్ చేసారు.ఈ పోస్టర్ బాగా వైరల్ అవుతుంది.ఇదిలా ఉంటే ఈ సినిమా షూటింగ్ జూన్ నుండి ప్రారంభం కానున్నట్లు సమాచారం.

## రవీనా టాండన్‌పై ముస్లిం మహిళల దాడి



హైదరాబాద్,జూన2(అక్షరం న్యూస్):
'కేజీఎఫ్' మూవీలో రమీకా సేన్ పాత్రలో కనిపించిన బాలీవుడ్ సీనియర్ నటి రవీనా టాండన్‌పై దాడి జరిగింది. శనివారం రాత్రి కొంతమంది ముస్లిం మహిళలు, ఆమెపై దాడి చేశారు. అతివేగంగా కారు నడుపుతూ ఓ ముస్లిం మహిళ తీవ్రంగా గాయపడడానికి కారణం కావడం వల్లే ఈ దాడి జరిగినట్టు సమాచారం. మీడియా కథనాల ప్రకారం శనివారం రాత్రి రవీనా టాండన్ ప్రయాణిస్తున్న కారు, అతి వేగంగా వచ్చి ముంబైలోని కార్టర్ రోడ్డు సమీయంలో ముగ్గురు మహిళలని ఢీకొట్టింది. దీంతో కారు డ్రైవర్‌తో బాధిత మహిళలు గొడవపెట్టుకున్నారు. కారు డ్రైవర్ రాష్ డ్రైవింగ్‌ని సపోర్ట్ చేసిన రవీనా టాండన్, కారు దిగి ఆ మహిళలతో వాగ్వాదానికి దిగింది. ఆ సమయంలో ఫుల్లుగా తాగి ఉన్న రవీనా టాండన్ తమను బూతులు తిట్టిందని ఆ ముస్లిం మహిళలు, పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు.. రవీనా టాండన్ కారు ఢీకొనడంతో గాయపడిన వారిలో ఓ ముసలావిడ కూడా ఉందని సమాచారం. కొద్దిసేపటికి ఆ ముగ్గురు మహిళలు కలిసి, రవీనా టాండన్‌పై ఎదురుదాడికి దిగారు. దీంతో రవీనా, 'ప్లీజ్ నన్ను కొట్టొద్దు' అంటూ వేడుకోవడం సీసీటీవీ కెమెరాల్లో రికార్డు అయ్యింది. రవీనా టాండన్ కారు ఢీనడంతో ఓ మహిళకు ముక్కు దగ్గర తీవ్ర గాయమై రక్తం కూడా కారింది. ఈ వీడియో ఇప్పుడు సోషల్ మీడియాలో తెగ వైరల్ అవుతోంది. తెలుగులో ఆడపాదడపా సినిమాల్లో నటించిన రవీనా టాండన్, హిందీలో మాత్రం చాలా సినిమాల్లో నటించింది. తెలుగులో అక్కినేని నాగేశ్వరరావు, వినోద్ కుమార్ ముఖ్య పాత్రల్లో నటించిన 'రథ సారథి' సినిమాలో తొలిసారి నటించింది రవీనా టాండన్. ఆ తర్వాత బాలకృష్ణ, రమ్యకృష్ణలతో కలిసి 'బంగారు బుల్లోడు' సినిమా చేసింది. నాగార్జునతో కలిసి 'ఆకాశవీధిలో' సినిమాలో నటించిన రవీనా, మోహన్‌బాబుతో 'పాండవులు పాండవులు తుమ్మెద' సినిమాలో కనిపించింది. ఆ తర్వాత 'కేజీఎఫ్: ఛాప్టర్ 2' సినిమాలో నటించిన రవీనా టాండన్, 2024లో నాలుగు హిందీ సినిమాల్లో నటిస్తూ బిజీగా ఉంది..

## మ్యూజిక్ మాస్ట్రో కు స్పెషల్ బర్త్ డే విషెస్

హైదరాబాద్,జూన2(అక్షరం న్యూస్):
కోలీవుడ్ స్టార్ హీరో ధనుష్ ప్రస్తుతం వరుస సినిమాలతో బిజీ గా వున్నారు.ప్రస్తుతం ధనుష్ తెలుగులో స్టార్ డైరెక్టర్ శేఖర్ కమ్ముల దర్శకత్వంలో 'కుబేర'మూవీలో నటిస్తున్నాడు.ఈ సినిమాలో ధనుష్ డిఫరెంట్ పాత్రలో నటిస్తున్నాడు.అలాగే ఈ సినిమాలో అక్కినేని నాగార్జున కీలక పాత్ర పోషిస్తున్నాడు.ఇదిలా ఉంటే హీరో ధనుష్ ప్రముఖ సంగీత దర్శకుడు ఇండియన్ మ్యూజిక్ మాస్ట్రో అయిన ఇళయరాజా బయోపిక్ లో నటిస్తున్న విషయం తెలిసిందే. ఈ బయోపిక్ మూవీని గతంలో ధనుష్ తో 'కెప్టెన్ మిల్లర్' వంటి యాక్షన్ మూవీని తెరకెక్కించిన దర్శకుడు అరుణ్ మాథేశ్వరన్ దర్శకత్వం వహిస్తున్నారు. ఈ సినిమా షూటింగ్ ఈ ఏడాది గ్రాండ్ గా మొదలు పెట్టి వచ్చే ఏడాది థియేటర్లలో గ్రాండ్ గా రిలీజ్ చేసేందుకు మేకర్స్ ప్లాన్ చేస్తున్నారు.ఇదిలా ఉంటే నేడు ఇళయరాజా పుట్టినరోజు సందర్భంగా చిత్ర యూనిట్ ఇండియన్ మ్యూజిక్ మాస్ట్రో ఇళయరాజాకు బర్త్ డే విషెస్ తెలుపుతూ ఈ సినిమా నుంచి స్పెషల్ పోస్టర్‌ను విడుదల చేశారు. ఇళయరాజా తన ట్రూప్‌తో కలిసి పాట పాడుతున్నట్లుగా మేకర్స్ ఈ పోస్టర్‌లో చూపించారు.ప్రస్తుతం ఈ పోస్టర్ సోషల్ మీడియాలో బాగా వైరల్ అవుతుంది.త్వరలోనే ఈ బయోపిక్ గురించి మరిన్ని వివరాలు వెల్లడించనున్నట్లు మేకర్స్ తెలిపారు.

## ఆరు గ్రహాలు ఒకే తాటిపైకి..

హైదరాబాద్,జూన2(అక్షరం న్యూస్):



ప్రభాస్ నటించిన 'కల్కి 2898%ూణ%' మూవీ, జూన్ 27న ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుంది. ఇప్పటికే 'మంత్ ఆఫ్ కల్కి' పేరుతో ప్రమోషన్స్ మొదలెట్టేసింది ఈ మూవీ టీమ్. ఇప్పటికే 'బుజ్జి అండ్ భైరవ' పేరుతో విడుదల చేసిన షార్ట్ యానిమేటెడ్ వీడియోలు, 'కల్కి' సినిమాపై అంచనాలు భారీగా పెంచేశాయి. దీపికా పదుకొనే, అమితాబ్ బచ్చన్, కమల్ హాసన్, బ్రహ్మానందం వంటి దిగ్గజాలు నటిస్తున్న 'కల్కి' సినిమాలో ఎన్టీఆర్, రాజమౌళి, రానా దగ్గుబాటి, దుల్కర్ సల్మాన్ గెస్ట్ రోల్‌లో కనిపిస్తారని ప్రచారం జరిగింది. అయితే దీనిపై ఇప్పటిదాకా ఎలాంటి ప్రకటన చేయలేదు డైరెక్టర్ నాగ్ అశ్విన్.. అయితే అప్పుడెప్పుడో నాగ్ అశ్విన్, 'ప్రాజెక్ట్ %ఖ%' రిలీజ్ గురించి చేసిన ఓ కామెంట్, ఇప్పుడు నిజమైంది. 2022, ఆగస్టు 3న జరిగిన 'సీతారామం' ప్రీ-రిలీజ్ ఈవెంట్‌కి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు డైరెక్టర్ నాగ్ అశ్విన్, హీరో ప్రభాస్. ఈ సందర్భంగా డైరెక్టర్ నాగ్ అశ్విన్‌కి 'ప్రాజెక్ట్ %ఖ%' రిలీజ్ ఎప్పుడు అనే ప్రశ్న అడిగింది యాంకర్ సుమ. దానికి నాగ్ అశ్విన్.. 'ప్రాజెక్ట్ %ఖ% ఎప్పుడు వస్తుందంటే నాలుగు గ్రహాలు, ఒకే తాటిపైకి వచ్చి గ్రహణం వచ్చినప్పుడు, అప్పుడు వస్తుంది.. అంటే చాలా టైమ్ పడుతుంది..' అంటూ చెప్పుకొచ్చాడు.. రెండేళ్ల కిందటి ఈ పాత వీడియో ఇప్పుడు సోషల్ మీడియాలో తెగ వైరల్ అవుతోంది. కారణం యాదృచ్ఛికంగా జూన్ 27న సినిమా రిలీజ్ అవుతుంటే, జూన్ 3న ఏకంగా ఆరు గ్రహాలు ఒకే తాటిపైకి వచ్చి, అంతరిక్షంలో అద్భుతం జరగనుంది. సూర్య మండలంలోని గురుడు, శుక్రుడు, బుధుడు, అంగారకుడు, కుజుడు, నెప్ట్యూన్ ఒకే తాటి మీదకి వస్తాయని, వీటిల్లో కుజుడు, సూర్యుడికి అతి దగ్గరగా ప్రవేశిస్తాడని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఆస్ట్రోగ్రాఫిక్స్ తెలియచేసింది. భారత దేశమంతటా అంతరిక్షంలోని ఈ అరుదైన దృశ్యం కనిపించనుంది. సూర్యదయానికి 20 నిమిషాల ముందు ఈ అంతరిక్ష అద్భుతాన్ని చూసే వీలుంది.. 'కల్కి' విడుదల కోసం నాలుగు గ్రహాలు ఒకేతాటి మీదకి రావాలని నాగ్ అశ్విన్ చెబితే, ఏకంగా 6 గ్రహాలు క్యూలో నిలబడడం.. యాదృచ్ఛికమని కొందరు అంటుంటే, 'కల్కి' అవతారం రాబోతుందని చెప్పడానికి ఇదే నిదర్శనమని మరికొందరు అంటున్నారు.. ఈ రకంగా కూడా 'కల్కి 2898%ూణ%' సినిమాకి పబ్లిసిటీ జరుగుతోంది.

## రాష్ట్ర అవతరణ వేడుకలకు జిల్లా నుంచి 94 మంది హాజరు

**- జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి రవీందం**




**పెద్దపల్లి ప్రతినిధి, జూన్ -02 అక్షరం న్యూస్ :** హైదరాబాద్ పరేడ్ గ్రౌండ్స్ లో రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలకు హాజరయ్యేందుకు జిల్లా నుంచి 19 మంది అమరవీరుల కుటుంబ సభ్యులు, 75 మంది తెలంగాణ ఉద్యమకారులు హాజరయ్యారని జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ అధికారి రవీందర్ తెలిపారు. ఆదివారం రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని ప్రభుత్వ ఆదేశాల మేరకు తెలంగాణ అమరవీరుల కుటుంబాలు, తెలంగాణ ఉద్యమకారులు పెద్దపల్లి నుంచి హైదరాబాద్ కు లిఆదివారం ఉదయంలి బయలుదేరి వెళ్లారు.లిలిజిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి రవీందర్ మాట్లాడుతూ,లి రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు హైదరాబాద్ పరేడ్ గ్రౌండ్స్ లో జరిగే తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ కార్యక్రమానికి 5 కార్లలో 19 మంది అమర వీరుల కుటుంబ సభ్యులు , ఒక బస్ లో 51 మంది ఉద్యమకారులు, నాలుగు ఇతర వాహనాల్లో మరో 24 మంది ఉద్యమ కారులు హైదరాబాద్ సభకు బయలుదేరి వెళ్ళడం జరిగిందని తెలిపారు. తెలంగాణ అమరవీరుల కుటుంబ సభ్యులకు, తెలంగాణ ఉద్యమకారులకు అవసరమైన అన్ని సదుపాయాలు కల్పించడంతో పాటు, హైదరాబాద్ లోని సభకు హాజరై తిరిగి మళ్లీ పెద్దపల్లి జిల్లా కేంద్రానికి చేరుకునేందుకు వీలుగా ఏర్పాట్లు చేయడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు ప్రజలు పాల్గొన్నారు.

## తెలంగాణ ఉద్యమంలో అమరవీరుల త్యాగాల మారువలేనివి

**- మున్సిపల్ చైర్ పర్సన్ డాక్టర్ దాసరి మమత రెడ్డి**



**పెద్దపల్లి టౌన్ జూన్ 02 అక్షరం న్యూస్ :** తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఆదివారం పెద్దపల్లి మున్సిపల్ కార్యాలయంలో జాతీయ జెండా పతకావిష్కరణ చేసి తెలంగాణ ఉద్యమ సమయంలో అమరవీరుల త్యాగం మరువలేనివి అని గుర్తు చేశారు మున్సిపల్ చైర్ పర్సన్ దాసరి మమతారెడ్డి అనంతరం అమరవీరుల చిత్రపటలకు నివాళులు అర్పించి జాతీయగీతం అలపించారు ఈకార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఆకుల వెంకటేష్ మున్సిపల్ కౌన్సిలర్లు కో అప్షన్ సభ్యులు మున్సిపల్ సిబ్బంది శానిటేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

## లక్ష్మీ నగర్ లో తెలంగాణ దశాబ్ది వేడుకలు



**పెద్దపల్లి :** తెలంగాణ దశాబ్ది వేడుకలలో బాగంగా లక్ష్మీ నగర్ హౌజ్ ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆది వారం జిల్లా కేంద్రంలోని రంగంపల్లి లో గల లక్ష్మీ నగర్ (10వ వార్డు) లో జాతీయ జెండా ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సొసైటి కార్యవర్గ సభ్యులు పాముకుంట్ల రవీందర్ రెడ్డి, ఎర్రోజు వేణుగోపాల్, ఆశాడపు తిరుపతి, కొమ్ము కరుణాకర్, గుర్రాల వీరేశం, చొప్పరి నర్సయ్య, కోలేటి సంపత్, మిట్టపల్లి మొండయ్య, మోత్కూరి బాపు గౌడ్, కారుపాకల రామస్వామి, కౌటం చుక్కయ్య, మల్లేష్ పటేల్, సారయ్య, శ్రావణ్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా తెలంగాణ దశాబ్ది వేడుకలు



**కరీంనగర్/సైదాపూర్,జూన్02(అక్షరం న్యూస్):** మండల కేంద్రంలో హుస్నాబాద్ నియోజకవర్గ ఎమ్మెల్యే రాష్ట్ర రవాణ,బీసీసంక్షేమశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఆదేశాల మేరకు తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం దశాబ్ది వేడుకలను ఘనంగా నిర్వహించారు.ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పడి పదేండ్లు పూర్తయిన నేపథ్యంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దొంత సుధాకర్ ఆధ్వర్యంలో తెలంగాణ దశాబ్ది ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు.కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత ఇది మొదటి అవతరణ దినోత్సవం కావడంతో ఈ వేడుకలను అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించారు.జాతీయ జెండా ఆవిష్కరణ చేసి స్వీట్లు పంచిపెట్టారు.అమరవీరులను స్మరిస్తూ నివాళు లు అర్పించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు,యూత్ కాంగ్రెస్ పార్టీ నాయకులు,వివిధ గ్రామాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు,కార్యకర్తలు,ప్రజలు పాల్గొన్నారు.

## జిల్లాకు చేరిన కేంద్ర ఎన్నికల సంఘం కేటాయించిన కౌంటింగ్ అబ్జర్వర్లు

**- జిల్లా కలెక్టర్ పి.ఉదయ్ కుమార్**

**నాగర్ కర్నూల్ జూన్ 2(అక్షరం న్యూస్):** ఈనెల 4 న నిర్వహించే నాగర్ కర్నూల్ పార్లమెంట్ నియోజకవర్గ కౌంటింగ్ ప్రక్రియ పర్యవేక్షణకు ఇద్దరు సీనియర్ ఐఏఎస్ అధికారులను కేంద్ర ఎన్నికల కమిషన్ కౌంటింగ్ అబ్జర్వర్లుగా కేటాయించినట్లు జిల్లా కలెక్టర్ ఉదయ్ కుమార్ తెలిపారు.

ఆదివారం నాగర్ కర్నూల్ కలెక్టరేట్ వచ్చిన కౌంటింగ్ అబ్జర్వర్లను కలెక్టర్ ఉదయ్ కుమార్ పూల మొక్కలు అందజేసి స్వాగతం పలికారు.

కౌంటింగ్ అబ్జర్వర్లు కలెక్టర్ తో సమావేశమై కౌంటింగ్ వివరాలు, ఎన్నికల సిబ్బంది కేటాయింపులు తదితర అంశాలపై చర్చించాలి.

హర్యానా రాష్ట్ర 2002 సంవత్సరం సివిల్ సర్వీస్ అధికారి సత్పాల్ శర్మ కు వనపర్తి, గద్వాల, అల్లంపూర్ నియోజకవర్గాల కౌంటింగ్ అబ్జర్వర్ గా కౌంటింగ్ ప్రక్రియను పర్యవేక్షించనున్నారు.

మరో కౌంటింగ్ అబ్జర్వర్ గా మహారాష్ట్ర కు చెందిన 2009 సంవత్సరం బ్యాచ్ ఐఏఎస్ అధికారి రుచేస్ జైవన్షీ నాగర్ కర్నూల్, కల్వకుర్తి, అచ్చంపేట, కొల్లాపూర్ అసెంబ్లీ నియోజకవర్గాల కౌంటింగ్ ప్రక్రియను పర్యవేక్షించనున్నరని కలెక్టర్ తెలిపారు.

నియోజకవర్గాల వారీగా కేటాయించిన కౌంటింగ్ సిబ్బంది వివరాలను అబ్జర్వర్లు ఆన్లైన్లో పరిశీలించారు.

కౌంటింగ్ సిబ్బంది రెండోవ విడత రాండమైజేషన్ సోమవారం కౌంటింగ్ అబ్జర్వర్ల సమక్షంలో నిర్వహించనున్నట్లు తెలిపారు.

ఈ కార్యక్రమంలో వనపర్తి అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్, కలెక్టరేట్ ఏవో చంద్రశేఖర్ ఎన్నికల విభాగం సూపరింటెండెంట్ జాకీర్ అలీ, తదితరులు ఉన్నారు.



# నర్సంపేటలో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



**వరంగల్ జిల్లా/ నర్సంపేట డివిజన్/ జూన్ 2 అక్షరం న్యూస్:** పట్టణ బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు నర్సంపేట పట్టణంలోని అమరవీరుల స్థూపానికి పుష్పాంజలి ఘటించి, అమరవీరుల త్యాగాలను తలుచుకుంటూ ఘన నివాళు లర్పించిన లిక్లస్టర్ బాధ్యులు డా"లెక్కల విద్యాసాగర్ రెడ్డి బి ఆర్ టీ యు అధ్యక్షులు గోనే యువరాజు.పట్టణ బిఆర్ఎస్ పార్టీ కార్యదర్శి వేణుముద్దల శ్రీధర్ రెడ్డి మున్సిపల్ కౌన్సిలర్స్ లిదేవోజు తిరుమల సదానందం,నాగిశెట్టి పద్మ ప్రసాద్,గద్దె రజిత చంద్రమౌళి, రామసహాయం శ్రీదేవి సుధాకర్ రెడ్డి.లిఈ సందర్భంగా క్లస్టర్ ఇంచార్జ్ డాక్టర్ లెక్కల విద్యాసాగర్ రెడ్డి, బి.ఆర్.టియు జిల్లా అధ్యక్షుడు గోనె యువరాజుమాట్లాడుతూ:- 13 ఏండ్ల ఉద్యమంతో తెలంగాణ స్వరాష్ట్రం సహకారమైందని.. - 10 ఏండ్ల కేసీఆర్ పాలనతో తెలంగాణ రాష్ట్రం ప్రగతి వికసించింది అని తెలియజేశారు. - ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన ప్రయోజనాలను, పదేండ్ల ప్రగతి పాలన ఫలాలను పరిరక్షించుకునేందుకు మరో ఉద్యమ పంథాకు సిద్ధమవుదాం అని అన్నారు..- ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర సాధన పోరాటంలో ఉద్విగ్న భాగస్వాములైన నర్సంపేట పట్టణ కార్మికులు, కర్షకులు, ఉద్యోగులు, మేధావులు, కవులు, కళాకారులు, జర్నలిస్టులు, విద్యార్థులు, మహిళలు.. నర్సంపేట పట్టణ ప్రజలందరికీ తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది వేడుక శుభాకాంక్షలు తెలియజేశారు.లిఇటి కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ ఉద్యమ నాయకులు అప్పల సుదర్శన్, తోట సుదర్శన్, రావుల సతీష్, మేడిద శ్రీనివాస్, ఎండి ఇర్ఫాన్, బిఆర్ఎస్ పార్టీ పట్టణ నాయకులు మండల శ్రీనివాస్, మంద ప్రసాద్, బీరం నాగిరెడ్డి, నాయిని వేణు, పైసా ప్రవీణ్,పెండం వెంకటేశ్వర్లు, శివరాత్రి స్వామి, ఆంబోతు రాజు యాదవ్, మడికొండ నరేందర్, బీరం అనంతరెడ్డి, పెండ్యాల యాదగిరి, పోతరాజు బాబు, మద్దెల సాంబయ్య, సంపంగి సాలయ్య, రవీందర్, దేవోజు హేమంత్ తదితరులు పాల్గొన్నారు.

# సుదీర్ఘ పోరాటం.. అలుపెరగని ఉద్యమం..ఎందరో బలిదానాల ఫలితం తెలంగాణ






**- కందుల సంధ్యారాణి**

**జ్యోతి నగర్ జూన్ 2 పెద్దపల్లి జిల్లా అక్షర న్యూస్:** తెలంగాణ రాష్ట్ర పదేళ్ల ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా గోదావరిఖని చౌరస్తా లో జెండా రామగుండం బీజేపీ ఇంఛార్జి కందుల సంధ్యారాణి జెండా ఎగురవేశారు. ఈ సందర్భంగా సంధ్యారాణి మాట్లాడుతూ సుదీర్ఘ పోరాటం, అలుపెరుగని ఉద్యమం, ఎందరో బలిదానాల ఫలితంగా ఆవిర్భవించిన తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందని ఆమె గుర్తు చేశారు. మన కళ్ళ ముందు పుట్టిన బిడ్డ 10ఏళ్ల వయస్సు పూర్తి చేసుకుంది. ఒప్పందాలు తుంగలో తొక్కుతూ నేల రాస్తూ ఉంటే..

ఆత్మగౌరవం తాకట్టు పెట్టబడుతుంటే..ఆత్మగౌరవ పోరాటం కోసం ఏర్పడేటువంటిదే తెలంగాణ రాష్ట్రము..దేశ చరిత్రలో ఒక ప్రత్యేక రాష్ట్ర సాధన కోసం దశాబ్దాలుగా పోరాడినటువంటి చరిత్ర ఏ రాష్ట్రానికి కూడా లేదు..తరాలు మారినా మరో తరానికి స్ఫూర్తిగా పోరాడినటువంటి వాళ్ళ స్ఫూర్తి నేటికి ఆదర్శంగా కొనసాగి ఈ ఆత్మగౌరవ పోరాటాన్ని సుఫలం చేసుకొని ప్రత్యేక రాష్ట్ర సాధనన్న లక్ష్యంగా పనిచేసే సాధించుకోవడం జరిగింది..ఈ ఆత్మగౌరవ పోరాటంలో అహింసా విధానం ద్వారా తమను తాము బలిదానం చేసుకొని తమన తాము ఆత్మ తర్పణం చేసుకొని తెలంగాణ సాధనలో అమరులైనటువంటి వేలాది మందికి ఈ సందర్భంగా నా హృదయపూర్వక నివాళులర్పిస్తున్న. అని అన్నారు.

ఉద్యమ పోరాటం లో నా రామగుండం ప్రత్యేక స్థానం. ఇక్కడ ఉన్న సింగరేణి, ఎన్టీపీసీ కార్మికులు కడుపు కట్టుకొని పోలీస్ లాఠీ దెబ్బలకు కన్నీళ్లు మింగుతూ జీవనోపాధిని పోగొట్టుకొని రోడ్డుమీదికి వచ్చి మా ఆత్మగౌరవ పోరాటమైనటువంటి తెలంగాణ కావాలని నినదించి కళ్ళారా సాధించుకున్నటువంటి రాష్ట్రం తెలంగాణ.. సబ్బండ వర్ణాలు ఒకటై ప్రత్యేక హెూదా కాదు ప్రత్యేక నిధులు కాదు ప్రత్యేక విధులు కాదు మా తెలంగాణ మాకు కావాలి మా నీళ్లు మాకు కావాలి తెలంగాణ తప్ప మాకు ఏది వద్దు అని నినదించి ఒక తల్లి బిడ్డకోసం తన్లాడినట్టు పోరాడిన ఒకే లక్ష్యం ఒకే గమ్యం పెట్టుకుని పోరాడి సాధించినటువంటిది రాష్ట్రం తెలంగాణ. పిల్ల, జల్లా, ముసలి, ముతక తేడా లేకుండా అందరూ ఏకమై సాధించుకున్న మన బిడ్డ తెలంగాణ రాష్ట్రం.తెలంగాణ ఉద్యమంలో నా ప్రాంత సోదరులది ఒక ప్రత్యేకమైనటువంటి స్థానం సకలజనుల సమ్మెలో 18 రోజులు సమ్మె చేసి యావత్ దేశం కరెంటు సంక్షోభాన్ని సృష్టించి ఢిల్లీ పీఠానికి తెలంగాణ గడ్డ యొక్క శక్తిని నిరూపించినటువంటి నా సింగరేణి కార్మికులు వాళ్లకి ప్రత్యేకమైనటువంటి అభినందనలు ధన్యవాదాలు చేసుకుంటున్న..దశాబ్దాలు దేశ చరిత్రలో ఏ రాష్ట్ర పోరాట సాధనకు పట్టినంత కాలం పట్టిన లక్ష్యాన్ని ముద్దాడినటువంటి తెలంగాణ వీరులకి నా పాదాభివందనాలు..

ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిల్ మెంబెర్ గాండ్ల ధర్మపురి, అసెంబ్లీ కోఆర్డినేటర్ కొండపర్తి సంజీవ్, కోమల మహేష్, వివిధ మండలాల అధ్యక్షులు కోడూరి రమేష్, గుండబోయిన భూమయ్య, మిట్టపల్లి సతీష్, కొమ్ము గట్టయ్య, బాణాల స్వామి, గోపాగోని నవీన్, సీనియర్ నాయకులు జక్కుల నరహరి, పెద్దపల్లి రవీందర్, తోట కుమారస్వామి, ముకిరి రాజు, సుల్వ లక్ష్మి నర్సయ్య, రాకేష్,పిడుగు కృష్ణ, సీతకారి చంద్రశేఖర్, పొట్లం వెంకటి, నీలం శ్రీనివాస్, దబ్బేటా కమలాకర్, సప్పనాగరాజు, అపర్ణ, సంపూర్ణ, వీరేశం, రమేష్, ఇంజం సురేష్ మరియు తదితరులు పాల్గొన్నారు.

# భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ వేడుకలు




**వరంగల్ జిల్లా/ నర్సంపేట డివిజన్ /జూన్ 2 అక్షరం న్యూస్:** తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా నర్సంపేట నియోజకవర్గంలో లిఆవిర్భావ దినోత్సవ వేడుకలను నియోజకవర్గ కన్వీనర్ వడ్డేపల్లి నర్సింహరాములు ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది.లి ఈ కార్యక్రమంలో నర్సంపేట పట్టణంలోని భారతీయ జనతా పార్టీ కార్యాలయం ఆవరణంలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన బిజెపి వరంగల్ జిల్లా నాయకులు డా,,గోగుల రాణా ప్రతాపరెడ్డిలి అనంతరం వారు మాట్లాడుతూ ఎంతోమంది అమరుల బలిదానంతో తెలంగాణను సాధించుకున్నామని చెప్పారు. నీళ్ళు, నిధులు, నియామకాలు అనే ఈ మూడు నినాదాలతో తెలంగాణను సాధించుకున్నామని చెప్పారు కానీ 10 సంవత్సరాల నుండి బి.ఆర్.యస్ ప్రభుత్వం తెలంగాణ ప్రజలకు ఎలాంటి లబ్ది చేకూర్చలేదని చెప్పడం జరిగింది. నూతనంగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటికైనా నీళ్లు,నిధులు,నియామకాలు ప్రజలందరికీ సముచితంగా చేరవేరేలా పనిచేయాలని చెప్పడం జరిగింది అలాగే తెలంగాణ రాష్ట్రం ఏర్పటు కోసం ఆనాడు పార్లమెంటులో బిల్లు పాస్ అవ్వడం కోసం ఎంతో కృషి చేసిన భారతీయ జనతా పార్టీ నాయకురాలు తెలంగాణ చిన్నమ్మగా పేరుగాంచిన సుష్మా స్వరాజ్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పార్లమెంట్ కో-కన్వీనర్ కట్ల రామచంద్రారెడ్డి దళిత మోర్చా వరంగల్ జిల్లా కో-కన్వీనర్, కూనమల్ల పృధ్విరాజ్, యువ మోర్చా నియోజకవర్గ కన్వీనర్ జూలూరి మనీష్ , యువ మోర్చా నియోజకవర్గ ఇన్చార్జ్ కంకీస విగ్నేష్ గౌడ్, నియోజకవర్గ ఐటీ%ఆ%సోషల్ మీడియా కన్వీనర్ కోమండ్ల సప్తగిరి రెడ్డి, దుగ్గొండి మండల ఇన్చార్జి బాల్నె జగన్, నెక్కొండ మండల ఇంచార్జ్ గడ్డం ఆంజనేయులు ,నర్సంపేట పట్టణ అధ్యక్షులు శీలం రాంబాబు గౌడ్ నర్సంపేట పట్టణ కౌన్సిలర్లు గోల్య నాయక్, వీరన్న, ఖానాపూర్ మండల అధ్యక్షులు ఆబోతు రాజు యాదవ్ రూరల్ మండల అధ్యక్షులు గంగిడి మహేందర్ రెడ్డి సీనియర్ నాయకులు వనపర్తి మల్లయ్య, తనుగుల అంబేద్కర్ తౌటి రమేష్, సింగారపు సురేష్, అశోక్, పట్టణ ప్రధాన కార్యదర్శులు కొంపల్లి రాజేందర్ గారు, గూడూరు సందీప్ గారు, యువ మోర్చా ఖానాపురం మండల అధ్యక్షులు ఆకుల హేమంత్ గారు, యువ మోర్చా నెక్కొండ మండల అధ్యక్షులు కూరపాటి శ్రీనివాస్ గారు, పట్టణ కార్యదర్శి ఠాకూర్ విజయ్ సింగ్ గారు, పట్టణ సోషల్ మీడియా కన్వీనర్ సామాల ప్రవీణ్ గారు, మహిళా మోర్చా నాయకురాలు సూత్రపు సరిత గారు, సంధ్యారాణి గారు, పట్టణ నాయకులు నిశాంత్, రాజుకుమార్ యువమోర్చా నాయకులు భవాని శంకర్, అన్వేష్ తదితరులు పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# ఘనంగా తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**- అమరుడు శ్రీకాంత్ చారి చిత్ర పటానికి పూలమాల,సోనియా గాంధీ చిత్ర పటానికి క్షీరాభిషేకం చేసిన కాంగ్రెస్ నాయకులు**




**కొడకండ్ల,జూన్02(అక్షరం న్యూస్):**పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మరియు ఇంచార్జి ఝాన్సీ రాజేందర్ రెడ్డి ఆదేశాల మేరకు కొడకండ్ల మండల కేంద్రం లోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ధరావత్ సురేష్ నాయక్ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ధరావత్ సురేష్ నాయక్ మండల ప్రజలకు శుభాకాంక్షలు తెలియజేసారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఆత్మ గౌరవ ఉద్యమమే ఊపిరిగా అరవై ఏండ్ల కల సహకారం కావడం తో అసువులు బాసిన అమరుల త్యాగాలను స్మరించుకుంటూ నాలుగు కోట్ల ప్రజల ఆకాంక్షాలకు ప్రతి రూపంగా వేలాది మంది ఆత్మ బలిధానాలతో,సాధించుకున్న తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి పథంలో అగ్రస్థానానికి చేరుకోవాలని ఆకాంక్షిస్తూ ఎన్నో పోరాటాలు, మరెన్నో ప్రాణ త్యాగాలు బ్రతుకు కోసం,భాష కోసం,అలుపెరుగక సాగిన సమరంలో అవతరించిన రాష్ట్రం తెలంగాణ రాష్ట్రం అని, తెలంగాణ రాష్ట్ర ప్రజల కలను నిజం చేసిన నాటి ప్రధాని మన్మోహన్ సింగ్ మరియు యూపీఏ చైర్ పర్సన్ శ్రీమతి సోనియా గాంధీకి కృతజ్ఞతలు తెలిపారు.అనంతరం కొడకండ్ల బస్టాండ్ చౌరస్తాలో ఉన్న అమరవీరుల స్థూపం వద్ద తెలంగాణా రాష్ట్ర ఏర్పాటు కోసం ప్రాణ త్యాగం చేసిన శ్రీకాంత్ చారి చిత్రపటానికి పూలమాలలు వేసి స్మరించుకుంటూ ఘన నివాళులు అర్పించడం జరిగింది.అదేవిధంగా తెలంగాణ రాష్ట్రం ఇచ్చిన నాటి యూపిఏ చైర్ పర్సన్ శ్రీమతి సోనియా గాంధీ చిత్ర పటానికి క్షీరాభిషేకం చేశారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడినప్పటి నుండి పాలకులుగా కాకుండా సేవకులుగా ప్రజాపాలన అందిస్తున్నామని రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజలకు అభివృద్ధి సంక్షేమ ఫలాలు కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో తప్పకుండ అందుతాయని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్య దర్శి నూనె ముంతల సోమ నర్సయ్య,నియోజకవర్గ యువజన నాయకులు ధరావత్ రాజేష్ నాయక్,నెమరు గొమ్ముల వెంగళరావు,మండల మహిళా అధ్యక్షురాలు అందె శ్రీ వర్ణ,మండల యువజన నాయకులు దూదిమెట్ల యాకన్న యాదవ్,కొడకండ్ల టౌన్ అధ్యక్షులు మసురం రవీందర్,బీసీ సెల్ అధ్యక్షులు వలభోజు రమేష్, ఎస్సీ సెల్ అధ్యక్షులు ధర్మారపు బిక్షపతి,పాలకుర్తి దేవస్థానం డైరెక్టర్ ఐత రాజు,ప్రధాన కార్యదర్శి మురారి శెట్టి అంజయ్య,మండల సోషల్ మీడియా కోఆర్డినేటర్ బత్తుల వెంకన్న,ఏఎంసి డైరెక్టర్ కుందూరు అమరేందర్ రెడ్డి,మాజీ సర్పంచ్ పసునూరి మధుసూదన్, మాజీ ఉప సర్పంచ్ వనం మోహన్, మాజీ ఏఎంసి డైరెక్టర్ దూలం సతీష్,ఎస్టీ సెల్ ఉపాధ్యక్షులు రాయపురం ఉప్పలయ్య,సీనియర్ నాయకులు నర్మెట ఉపేందర్, ఎరుకలి సైదులు,గుంటుక శ్రీకాంత్, నాయిని కనకయ్య,తిరుమల బిక్షం, అందె వెంకన్న,అందె మల్లేష్,అందె ఎల్లయ్య,రవీందర్,బిక్షపతి,రఘు పతి,వివిధ గ్రామాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు,మహిళ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## నూతన కమిటీ ఎన్నిక




**కరీంనగర్,సైదాపూర్,జూన్02 (అక్షరం న్యూస్):**మండలంలోని దుద్దెనపల్లి గ్రామంలో ఆదివారం ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో ముదిరాజ్ సంఘం నూతన కమిటీని ఎన్నుకున్నారు.కులం పెద మనిషిగా గూళ్ల వెంకటయ్య, ప్రెసిడెంట్ గా నెల్లి శ్రీనివాస్, క్యాషియర్ గా నీళ్ల తిరుపతి,వైస్ ప్రెసిడెంట్ గా రొయ్యల శ్రీనివాస్, సభ్యులు గా బొల్లి సురేష్,గూళ్ల అజయ్,పిట్టల కొమురయ్య,పిట్టల మొండయ్య ,పెసరి సమ్మయ్య,నీల సమ్మయ్య లను ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా ప్రెసిడెంట్ శ్రీనివాస్ మాట్లాడుతూ..తనపై నమ్మకంతో ఎన్నికకు కృషి చేసి ప్రెసిడెంట్ గా ఎన్నుకున్నందుకు ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలిపారు.తనవంతుగా సంఘం అభివృద్ధికి తోడ్పడుతూ అందరికీ అందుబాటులో ఉంటూ సేవ చేస్తానని తెలియజేశారు.ఈ కార్యక్రమం అనంతరం ఎన్నికైన నూతన కమిటీని సభ్యులను శాలువాలతో సన్మానించి స్వీట్లు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం సభ్యులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీఉప ఎన్నికల్లో బి.ఆర్.ఎస్ అభ్యర్థి నవీన్ రెడ్డి విజయం



**నాగర్ కర్నూల్ జూన్ 2 ( అక్షరం న్యూస్):** మహబూబ్ నగర్ స్థానిక సంస్థల నియోజకవర్గం ఎమ్మెల్సీ ఉప ఎన్నికల్లో బిఆర్ఎస్ అభ్యర్థి నవీన్ కుమార్ రెడ్డి విజయం సాధించారు తన సమీప కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మన్నె జీవన్ రెడ్డి పై నవీన్ కుమార్ రెడ్డి 111ఓట్ల తేడాతో విజయం సాధించారు . నవీన్ కుమార్ రెడ్డి కి763ఓట్లు జీవన్ రెడ్డి కి 652 ఓట్లు వచ్చాయి.

## తెలంగాణ రాష్ట్ర ప్రజల ఆకాంక్షలు నెరవేర్చడమే అమరులకు నిజమైన నివాళులు



**జ్యోతి నగర్ జూన్ 2 పెద్దపల్లి జిల్లా అక్షర న్యూస్:** తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా గోదావరిఖని అమరవీరుల స్థూపం వద్ద సిపిఐ (ఎం ఎల్) న్యూడెమోక్రసీ పార్టీ ఘనంగా నివాళులర్పించిందిఈ సందర్భంగా ఐ ఎఫ్ టీ యు రాష్ట్ర అధ్యక్షులు ఐ కృష్ణ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సకారం కోసం నీళ్లు నిధులు నియామకాల కోసం సబ్బండ వర్గాల ప్రజలు ఐక్యమత్యంతో ఆత్మబలిదానాలతో తెలంగాణ రాష్ట్రం సాధించుకున్నామని సాధించుకున్న తెలంగాణలో మార్పు లేకపోగా తెలంగాణలో నేటికీ రాచరిక పాలన కొనసాగుతుందని నిన్నటి ప్రభుత్వమే టిఆర్ఎస్ తన కుటుంబ పాలనను తన ఆస్తుల పెరుగుదలను చూసుకున్నదే తప్ప నీళ్లు నిధులు నియామకాల విషయంలో ఘోరంగా విఫలమైందన్నారు.రాష్ట్రంలో పోరాడే ప్రజలపై ప్రజా సంఘాలపై వివిధ వర్గాల ప్రజలు తమ సమస్యల కోసం ఉద్యమాలు నిర్వహిస్తే తీవ్రమైనటువంటి నిర్బంధాన్ని అణిచివేతను నాటి టిఆర్ఎస్ ప్రభుత్వం అమలు జరిపిందన్నారు.ఎన్కౌంటర్లు కుట్ర కేసులు సభలు సమావేశాలు నిర్వహించే స్వేచ్ఛపై ఆంక్షలు విధించారు.నిజమైన తెలంగాణ కోసం పోరాడినటువంటి అనేకమంది ఉద్యమకారులను నిర్లక్ష్యం చేశారు పోరాడి సాధించుకున్న తెలంగాణ దొరల పాలయిందని ప్రజలు గ్రహించి ఇవాళ కాంగ్రెస్ ప్రభుత్వానికి పట్టం కట్టారు.కానీ కాంగ్రెస్ ప్రభుత్వం కూడా తెలంగాణ ప్రజల ఆకాంక్షల్ని నెరవేర్చే ప్రయత్నం చేయడం లేదు తెలంగాణ స్వేచ్ఛ స్వతంత్రాల కోసం ప్రజా ఉద్యమాలు విప్లవోద్యమమే మార్గమని ఈ సందర్భంగా అన్నారు.తెలంగాణ రాష్ట్ర ప్రజలు కోరుకున్న తెలంగాణ కోసం మరో ఉద్యమానికి సిద్ధం కావాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సిపిఐ (ఎం ఎల్) న్యూ డెమోక్రసీ జిల్లా నాయకులు ఈ నరేష్, డివిజన్ నాయకులు ఎం దుర్గయ్య, టౌన్ నాయకులు ఎం కొమరయ్య,ఎన్ సి బాబు, పెరక మొండయ్య, తిప్పని రాంకి, ఎడ్ల రవికుమార్,సదానందం,ఏ ఐఎఫ్ టి యు రాష్ట్ర నాయకులు జి రాములు తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధిలో తెలంగాణ రాష్ట్రం ఉన్నత శిఖరాలకు చేరాలి

**- ఎమ్మెల్యే కూచుకుళ్ళ రాజేష్ కుమార్ రెడ్డి.**
**-నాగర్ కర్నూల్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు**



**నాగర్ కర్నూల్ జూన్ 2 (అక్షరం న్యూస్) :** అభివృద్ధి లో తెలంగాణ రాష్ట్రం ఉన్నత శిఖరాలకు చేరాలి నాగర్ కర్నూల్ ఎమ్మెల్యే కూచుకుళ్ళ రాజేష్ కుమార్ రెడ్డి అన్నారు. నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలో ఆదివారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం. నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయాల్లో 11 వ తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.అమరవీరుల స్థూపానికి నివాళు అర్పించారు . ఈసందర్భంగా ఎమ్మెల్యే కూచుకుళ్ళ రాజేష్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ .తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దశాబ్ది ఉత్సవాల సందర్భంగా రాష్ట్ర ప్రజలందరికీ నా హృదయపూర్వక శుభాకాంక్షలు. మహోజ్వల చరిత, గొప్ప సాంస్కృతిక వారసత్వం ఉన్న రాష్ట్రం తెలంగాణ. సంప్రదాయ విలువలు, ఆధునికత మేళవించిన రాష్ట్రం తెలంగాణ. సుసంపన్నమైన సహజ వనరులు, అద్భుతమైన మానవ వనరులతో విభిన్న రంగాల్లో సుస్థిర అభివృద్ధికి చిరునామా తెలంగాణ రాష్ట్రం. భిన్న సంస్కృతులను, భిన్న ప్రాంతాల ప్రజలను అక్కున చేర్చుకుంటూ మినీ భారత్ లాగా విలసిల్లే తెలంగాణ రాజధాని హైదరాబాద్.భిన్నత్వంలో ఏకత్వానికి, సౌభ్రాతృత్వానికి గొప్ప ప్రతీక. భారత అభివృద్ధి పయనంలో తెలంగాణ మరింత కీలక భూమిక పోషించాలని, అభివృద్ధిలో రాష్ట్రం మరింత ఉన్నత శిఖరాలకు చేరాలని మనసారా ఆకాంక్షిస్తున్నాని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో పలువురు జెడ్పీ టిసి లు, సర్పంచులు , కౌన్సిలర్స్ , యూత్ కాంగ్రెస్ నాయకులు , కార్యకర్తలు పాల్గొన్నారు.

## చిన్నారిని అభినందించిన మంత్రి పొన్నం ప్రభాకర్



. **జ్యోతి నగర్ జూన్ 2 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్:** గాండ్ల తెలికుల బాన్సువాడ దర్ష్ అనే 4 నెలల చిన్నారి ఎంతో పరిజ్ఞానంతో రకాల వస్తువులను గుర్తించి నోబుల్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్ సాధించడం పట్ల మంత్రి పొన్నం ప్రభాకర్ చిన్నారిని అభినందించారని అఖిల గాండ్ల తెలికుల రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కూతురు లక్ష్మణ్ తెలిపారు. బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ను శనివారం సాయంత్రం హైదరాబాదులో చిన్నారి తల్లిదండ్రులు అవినాష్ పూజిత లు కలిశారు. ఈ సందర్భంగా తమ చిన్నారి ఎంతో తెలివితేటలతో వివిధ రకాల వస్తువులను గుర్తించడం పట్ల నోబెల్ వరల్డ్ రికార్డ్ బృందం మే మూడవ తేదీన నోబుల్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డు గా గుర్తించి సర్టిఫికెట్ అందజేశారని అన్నారు, మంత్రి పొన్నం ప్రభాకర్ చిన్నారి తెలివితేటలను కొనియాడుతూ హర్షం వ్యక్తం చేశారు,

# అమరవీరుల త్యాగాల ప్రతిఫలమే తెలంగాణ







**- విశ్వ జంపాల న్యాయవాది, తెలంగాణ విద్యావంతులు వేదిక రాష్ట్ర అధ్యక్షులు...**

**మహబూబాబాద్ /గార్ల /జూన్ 2/అక్షరం న్యూస్:** అమరవీరుల త్యాగాల ప్రతిఫలమే నేటి తెలంగాణ రాష్ట్రము, ఉమ్మడి రాష్ట్రంలో అణచివేత, నిర్బంధం, బానిసత్వం, నిరాధరణను నిరసిస్తూ ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాకారమే లక్ష్యంగా తోలి, మలి దశ ఉద్యమాల్లో ప్రాణర్పణం చేసిన అమరవీరులు తెలంగాణ ప్రజల గుండెల్లో గుడి కట్టుకున్నారని తెలంగాణ విద్యావంతుల వేదిక రాష్ట్ర అధ్యక్షులు, న్యాయవాది విశ్వ జంపాల అన్నారు. మహబూబాబాద్ జిల్లా, గార్ల మండల కేంద్రంలోని స్థానిక తెలంగాణ అమరవీరుల చౌరస్తాలో తెలంగాణ అమరవీరుల స్తూపం వద్ద త్యాగధనులకు నివాళు లర్పించారు. అనంతరం విశ్వ జంపాల మాట్లాడుతూ,
పోరాటాల పురిటిగడ్డగా పేరొందిన గార్లకు తెలంగాణ సాయుధ పోరాట చరిత్రలో ప్రత్యేక స్థానం వుందని అన్నారు.రజాకార్లను, నైజాం పోలీసులను ఎదిరించి పోరాడి 50 మంది కమ్యూనిస్టు దళసభ్యులు ప్రాణత్యాగం చేసి అమరులైన ఘన చరిత్ర గార్లకుందని అన్నారు. తరతరాల బూజు మా నిజాంరాజు, 'నా తెలంగాణా కోటిరతణాల వీణ' అంటూ నిజాం ప్రభుత్వాన్ని గడగడలాడించిన దాశరథి కృష్ణమాచార్యులు, రంగాచార్యులు ఉద్యమించిన నేల గార్ల నేల అని కొనియాడారు.తెలంగాణ పోరాట వీరులను పొత్తిళ్ళలో దాచుకున్న ప్రాంతం గార్ల అని,గార్ల నీళ్లు గరిటెడైనా చాలు గుండె ధైర్యంతో కొండలను పిండి చేస్తోందని అన్నారు.
ఎందరో ప్రాణత్యాగాలు, మారేందరో పోరాట ఉద్యమాలు, సకల జనుల నిరసనలు, ప్రతిఒక్క తెలంగాణ బిడ్డల గుండెలో సంఘర్షణల ఫలితమే ప్రత్యేక రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం అన్నారు. పిఏసిఎస్ కార్యాలయంలో రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా పిఏసిఎస్ చైర్మన్ వడ్లమూడి దుర్గాప్రసాద్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ భట్టు నాగరాజు జాతీయ జెండాను ఆవిష్కరించగా, ఎంపీడీఓ మంగమ్మ, పాల్గొన్నారు.నెహ్రూ విగ్రహా కూడలి వద్ద మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మండల అధ్యక్షులు ధనియాకుల రామారావు జాతీయ జెండాను ఆవిష్కరించారు, జడ్పీటీసీ జాటోత్ ఝూన్సీ లక్ష్మి సోనియాగాంధీ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం లో గంగావత్ లక్ష్మణ్ నాయక్, భూక్యా నాగేశ్వరావు,శీలంశెట్టి ప్రవీణ్ కుమార్, అజ్మీర బస్సీలాల్, రాంసింగ్ నాయక్, శ్రీను, తాళ్లపల్లి కృష్ణ గౌడ్, శంషాద్ బేగం, వజ్రం నాగేశ్వరావు, రాము, సుందర్, మాన్సింగ్, కోళ్ల కుమార్ గౌడ్, ఎంపీటీసీ ధనియాకుల రాజకుమారి, ఎం. లాల్ సింగ్, రామారావు తదితరులు పాల్గొన్నారు.

# దశాబ్ది కాలం పూర్తి చేసుకున్న తెలంగాణ రాష్ట్రం

**- జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**
**- పరిపాలనలో పారదర్శకతతో పాటు ప్రజల సమస్యలు నేరుగా చెప్పుకునేందుకు ప్రజావాణి నిర్వహణ**
**- 88 లక్షల 56 వేల మంది మహిళలు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం**
**- 1,10,346 పేద కుటుంబాలకు 7 కోట్ల 68 లక్షల సబ్సిడితో 200 యూనిట్ల లోపు ఉచిత విద్యుత్**
**- 96,500 కుటుంబాలకు 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్ సరఫరా**
**- 1,48,775 రైతుల ఖాతాలలో 136 కోట్ల 13 లక్షల రైతు భరోసా నిధులు జమ**
**- అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ద్వారా ప్రభుత్వ పాఠశాలలో మౌళిక సదుపాయాల కల్పన**
**- రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలలో పాల్గొన్న జిల్లా కలెక్టర్**



పెద్దపల్లి ప్రతినిధి, జూన్ -02 అక్షరం న్యూస్ : సుదీర్ఘ పోరాట ఫలితంగా ఆవిర్భవించిన తెలంగాణ రాష్ట్రం నేడు దశాబ్ది కాలాన్ని పూర్తి చేసుకుందని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు.
ఆదివారం రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలలో ముఖ్య అతిథిగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ సమీకృత జిల్లా కలెక్టరేట్ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన వేడుకలలో పాల్గొన్నారు. రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా ముందుగా జిల్లా కలెక్టర్ పోలీస్ గౌరవ వందనం స్వీకరించి జాతీయ పతాకం ఆవిష్కరించారు.
ఈ సందర్భంగా లిజిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ,లి తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించి నేటితో పది సంవత్సరాలు పూర్తయ్యాయని, రాష్ట్రమంతటా దశాబ్ది వేడుకలను వైభవంగా జరుపుకుంటున్న సందర్భంగా పెద్దపల్లి జిల్లా ప్రజలకు తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ శుభాభినందనలు తెలిపారు. స్వరాష్ట్ర సాధన పోరాటంలో అసువులు బాసిన అమర వీరులందరికీ ఈ సందర్భంగా కలెక్టర్ ఘనంగా నివాళులర్పించారు.
ఎందరో అమరవీరుల త్యాగాల పునాదుల మీద ఏర్పడిన తెలంగాణ రాష్ట్రం నేడు అన్ని రంగాల్లో దశ, దిశల వెలుగులు విరజిమ్ముతుందని, దేశంలో అందరి దృష్టిని ఆకర్షిస్తుందని చెప్పుకునేందుకు మనమంతా గర్వపడుతున్నామని అన్నారు. అటు పరిపాలనలో పారదర్శకతతో పాటు ప్రజలకు జవాబుదారీగా ఉండే విధంగా ప్రజలు తమ సమస్యలు నేరుగా అధికారులకు చెప్పుకునే అవకాశం ప్రజావాణి కార్యక్రమం ద్వారా కల్పించడం జరిగిందని అన్నారు.
మహాలక్ష్మి పథకం క్రింద ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణ సదుపాయం ప్రభుత్వం కల్పించిందని, మన జిల్లాలో ఇప్పటి వరకు 88 లక్షల 56 వేల మంది మహిళలకు 36 కోట్ల 39 లక్షలకు పైగా నిధులు ఖర్చు చేసి మహిళకూ జీరో టికెట్స్ అందించడం జరిగిందని అన్నారు. గృహ జ్యోతి పథకం క్రింద జిల్లాలో అర్హులైన 1,10,346 కుటుంబాలకు 7 కోట్ల 68 లక్షల సబ్సిడీ భరించి 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ సరఫరా చేశామని, 96 వేల 500 కుటుంబాలకు 500 రూపాయలకు గ్యాస్ సిలిండర్ పంపిణీ చేయడం జరిగిందని కలెక్టర్ తెలిపారు.
రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల రాష్ట్ర వ్యాప్తంగా 29 వేల 384 ప్రభుత్వ ఉద్యోగాలను భర్తీ చేసిందని, ఉద్యోగ నియామకాలతో పాటు జాబ్ క్యాలెండర్ అమలుకు ప్రభుత్వం ప్రయత్నాలు మొదలు పెట్టిందని, గ్రూప్ 1, గ్రూప్ 2, గ్రూప్ 3, గ్రూప్ 4 నియామకాలపై దృష్టి పెట్టి, త్వరలోనే గ్రూప్ 1 పరీక్ష నిర్వహణకు ఏర్పాట్లు జరుగుతున్నాయని , ప్రభుత్వ పాఠశాలల్లో ఖాళీగా ఉన్న 11 వేల 62 టీచర్ పోస్టుల భర్తీకి మెగా డీఎస్సీ నోటిఫికేషన్ జారీ చేసిందని కలెక్టర్ అన్నారు.
యాసంగి పంటకు పెట్టుబడి సాయంగా రాష్ట్ర ప్రభుత్వం రైతులందరికీ రైతు భరోసా నిధులు పంపిణీ చేసిందని, మన జిల్లాలోని 1,48,775 మంది రైతుల బ్యాంకు ఖాతాలో 136 కోట్ల 13 లక్షలకు పైగా నిధులు జమ చేశామని అన్నారు.
ప్రభుత్వ పాఠశాలలను ఆదర్శ పాఠశాలలుగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం అన్ని పాఠశాలల్లో అమ్మ ఆదర్శ కమిటీలు ఏర్పాటు చేసి, పాఠశాలలో అవసరమైన పనులన్నీ గ్రామాల్లో స్వయం సహాయక సంఘాల ద్వారా చేపట్టిందని అన్నారు.
పెద్దపల్లి జిల్లాను పర్యాటకంగా అభివృద్ధి చేసే దిశగా అవసరమైన ప్రణాళికలు రూపొందిస్తున్నామని, ప్రత్యేకంగా పెద్దపల్లి జిల్లాలో ఉన్న రామగిరి ఖిల్లాను పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి చేసేలా అవసరమైన చర్యలు తీసుకుంటున్నామని అన్నారు.
ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ లు జే.అరుణశ్రీ, జి.వి.శ్యామ్ ప్రసాద్ లాల్, ఏ.సి.పి. -జి. క్రిష్ణ, ఆర్.డి.ఓ.- బి.గంగయ్య, ప్రజాప్రతినిధులు, జిల్లా అధికారులు, తహసీల్దార్లు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ నిరంతర ప్రగతిశీల రాష్ట్రంగా యావత్ ప్రపంచ దృష్టిని ఆకర్షిస్తుంది

**- జిల్లా కలెక్టర్ పి.ఉదయ్ కుమార్**
**- తెలంగాణ రైతులు దేశానికే ఆదర్శంగా ఉండేలా రాష్ట్ర ప్రభుత్వం సరికొత్త ప్రణాళికలు రూపొందిస్తుంది.**
**- తెలంగాణ రాష్ట్ర సాధన కోసం జరిగిన తొలి, మలి దశ ఉద్యమంలో ప్రాణాలు సైతం త్యాగం చేసిన అమర వీరులందరికీ ఘన నివాళులు.**



**నాగర్ కర్నూల్ జూన్ 2(అక్షరం న్యూస్):** తెలంగాణ రైతులు దేశానికే ఆదర్శంగా ఉండేలా రాష్ట్ర ప్రభుత్వం సరికొత్త ప్రణాళికలను రూపొందిస్తోంది, రైతుల సంక్షేమానికి, వ్యవసాయ పురోగతికి అవసరమైన కార్యాచరణ ప్రణాళికను అమలు చేస్తూ రైతు భరోసా, రైతుల రుణమాఫీ పథకాల అమలుతో పాటు వ్యవసాయ కమీషన్ ఏర్పాటు దిశగా ప్రయత్నాలు ప్రారంభించిందని నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ పి ఉదయ్ కుమార్ అన్నారు.
తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలు ఆదివారం నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని పోలీస్ పీరియడ్ గ్రౌండ్ మైదానంలో ఘనంగా జరిగాయి.
జిల్లా కలెక్టర్ ఉదయ్ కుమార్ జాతీయ జెండాను ఆవిష్కరించారు.
అంతకుముందు పోలీసుల గౌరవ వందనం స్వీకరించి, అమరవీరుల స్థూపం వద్ద నివాళులు అర్పించారు.
ఈ సందర్భంగా ముఖ్యఅతిథి కలెక్టర్ ఉదయ్ కుమార్ మాట్లాడుతూ.
తెలంగాణ ప్రజల ఆశలు, ఆకాంక్షలకు అనుగుణంగా ఏర్పడిన తెలంగాణ రాష్ట్రంలో దశాబ్ది ఉత్సవ వేడుకలు జరుపుకుంటున్న శుభ సందర్భంగా విచ్చేసిన ప్రజా ప్రతినిధులకు, ప్రజలకు, ఇతర ప్రముఖులకు, జిల్లా అధికారులకు, అనధికారులకు, పత్రికా విలేఖరులకు మరియు ఎలక్ట్రానిక్ మీడియా సిబ్బందికి కలెక్టర్ హృదయ పూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు.
రాష్ట్ర సాధన కోసం సాగిన మహోద్యమంలో పాలుపంచుకున్న వారందరికి శుభాభినందనలు తెలిపారు.
తెలంగాణ రాష్ట్ర సాధన కోసం జరిగిన తొలి, మలి దశ ఉద్యమంలో ప్రాణాలు సైతం త్యాగం చేసిన అమర వీరులందరికీ ఘన నివాళులు అర్పిస్తున్నాము అన్నారు.
తెలంగాణ రాష్ట్రం అవతరించి నేటికి పది వసంతాలు పూర్తి చేసుకొని పదకొండవ వసంతంలోకి అడుగు పెట్టి నిరంతర ప్రగతిశీల రాష్ట్రంగా యావత్ ప్రపంచ దృష్టిని ఆకర్షిస్తున్నదని చెప్పారు.
తెలంగాణ ఏ ఆశయం తో అయితే ఏర్పడిందో ఆ దిశగా మనందరం అందరి ఆశల మేరకు కృషి చేసి స్వేచ్ఛ, సామాజిక న్యాయం పాటించి రాష్ట్ర అభివృద్ధి కోసం కృషి చేయాలని ఈ దశాబ్ది ఉత్సవాల సందర్భంగా అందరినీ కోరారు.
రాష్ట్రంలో సృష్టిస్తున్న సంపదను సమానత్వం, సామాజిక న్యాయం ప్రాతిపదికగా సమస్త ప్రజానీకానికి పంపిణీ జరగాలనే లక్ష్యంతో ప్రభుత్వం పురోగమిస్తున్నదన్నారు. సకలజనుల సంక్షేమానికి పాటుపడుతున్నది. ప్రణాళికాబద్ధమైన విధానాలు, ఆర్థిక క్రమ శిక్షణ, ప్రజల సహకారంతో అన్ని రంగాలలో మనము కలసి పయనిద్దామని చెప్పారు. తెలంగాణ రైతులు దేశానికే ఆదర్శంగా ఉండేలా రాష్ట్ర ప్రభుత్వం సరికొత్త ప్రణాళికలను రూపొందిస్తోందని, రైతుల సంక్షేమానికి, వ్యవసాయ పురోగతికి అవసరమైన కార్యాచరణ ప్రణాళికను అమలు చేస్తూ రైతు భరోసా, రైతుల రుణమాఫీ పథకాల అమలుతో పాటు వ్యవసాయ కమీషన్ ఏర్పాటు దిశగా ప్రయత్నాలు ప్రారంభించిందన్నారు.యాసంగి పంటకు పెట్టుబడి సాయంగా ప్రభుత్వం రాష్ట్రంలోని రైతులందరికీ రైతు భరోసా నిధులు పంపిణీ చేసిందని, జిల్లాలో 7.38 లక్షల ఎకరాలకు రూ.369.21 కోట్ల నిధులను విడుదల చేసింది. గతంలో ఎన్నడూ లేనంత వేగంగా మే 6వ తేదీలోగా నేరుగా జిల్లాలోని 3 లక్షల 08 వేల మంది రైతుల బ్యాంకు ఖాతాల్లో ఈ నిధులు జమ చేసిందన్నారు.రాష్ట్ర వ్యాప్తంగా రైతుల సమస్యలను పరిష్కరించేందుకు ప్రభుత్వం విన్నూతంగా రైతు నేస్తం కార్యక్రమం చేపట్టింది. తొలి విడతగా జిల్లాలోని 4 అసెంబ్లీ నియోజకవర్గాలలో 4 రైతు వేదికల నుంచి రైతులు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా నేరుగా రాష్ట్ర అధికారులతో పాటు వ్యవసాయ నిపుణులతో ముఖాముఖి మాట్లాడే ఏర్పాట్లు చేసిందన్నారు.ప్రభుత్వ పాఠశాలలను ఆదర్శ పాఠశాలలుగా తీర్చిదిద్దేందుకు రాష్ట్ర ప్రభుత్వం వినూత్న కార్యక్రమాన్ని ప్రారంభించిందని, రాష్ట్రంలోని అన్ని పాఠశాలల్లో అమ్మ ఆదర్శ కమిటీలు ఏర్పాటు చేసి, మన జిల్లాలో 778 పాఠశాలలలో అమ్మ ఆదర్శ కమిటీలు ఏర్పాటు చేయడం జరిగిందని, జూన్ నెలలో పాఠశాలల ప్రారంభానికి ముందే రాష్ట్ర మంతట బడిబాట కార్యక్రమాన్ని చేపట్టిందన్నారు.
గత శాసన సభ మరియు లోక్ సభ ఎన్నికలలో ప్రజలు తమ ఓటు హక్కును అధిక సంఖ్యలో వినియోగించుకున్నందున జిల్లా ప్రజలకు మరియు ప్రశాంతంగా ఎన్నికలు నిర్వహించుటకు సహకరింహిన అన్ని స్థాయిల ఉద్యోగులకు మరియు ప్రజా ప్రతినిధులకు జిల్లా యంత్రాంగం తరపున కలెక్టర్ ధన్య వాదములు తెలియజేశారు.
మన జిల్లాను అభివృద్ధి పథములో ఉంచడానికి గాను, పని చేస్తున్న ప్రభుత్వ యంత్రాంగానికి, దశ దిశ నిర్దేశిస్తున్న గౌరవ జిల్లా ఇంచార్జ్ మంత్రివర్యులకు, జిల్లా మంత్రివర్యులకు, గౌరవ జిల్లా పరిషత్ చైర్ పర్సన్ గారికి, గౌరవ పార్లమెంట్ సభ్యులకు, గౌరవ శాసన మండలి సభ్యులకు మరియు గౌరవ శాసన సభ్యులకు, అభివృద్ధి కార్యక్రమాలలో పూర్తి సహకారము అందిస్తున్న సమస్త ప్రజా ప్రతినిధులకు, ప్రజలకు మరియు శాంతి భద్రతల నిర్వహణలో అహర్నిశలు కృషి చేస్తున్న జిల్లా పోలీస్ యంత్రాంగానికి, జిల్లా అధికారులకు, వారి సిబ్బందికి నా హృదయ పూర్వక ధన్యవాదాలు తెలియజేస్తూ ప్రభుత్వ పథకాల గురించి ప్రజలలో అవగాహన కలిగిస్తూ జిల్లా అభివృద్ధికి పాటు పడుతున్న పత్రికా ప్రతినిధులకు, మీడియా ప్రతినిధులకు మరియు జిల్లా ప్రజానీకానికి తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు.
అనంతరం కలెక్టర్, స్థానిక ఎమ్మెల్యే రాజేష్ రెడ్డి తో కలిసి తెలకపల్లి మండలం పెద్దపల్లి గ్రామానికి చెందిన అమరుడైన జంగం శంకర్ కుటుంబ సభ్యులను కలెక్టర్, ఎస్పీ ఎమ్మెల్యే, అధికారులు పూలమాల శాలువాతో సన్మానించారు.తెలంగాణ సారథి కళాకారుల బృందం అమరవీరులను స్మరిస్తూ వీరుల్లారా వీర వనితల్లారా అనే గేయాన్ని ఆలపించారు.ఈ కార్యక్రమానికి వ్యాఖ్యాతగా గుడిపల్లి నిరంజన్ వ్యవహరించారు.
ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ గైక్వాడ్ రఘునాథ్ వైభవ్, అదనపు కలెక్టర్ కుమార్ దీపక్, నాగర్ కర్నూల్ ఎమ్మెల్యే కూచుకుల్ల రాజేష్ రెడ్డి, వివిధ శాఖల జిల్లా అధికారులు, ప్రజాప్రతినిధులు, పాత్రికేయులు తదితరులు పాల్గొన్నారు.

Printed, Published and Owned by Shaik Yacoob Pasha, at Sri Venkateshwara Printers. Published at 7-4-29, Medarabasti Kothagudem, Bhadradri Kothagudem Districrt-507 101, Districrt : Khammam Editor: Shaik Yacoob Pasha, RNI NO. TELTEL/2018/75419, e-mail: aksharamtsnews@gmail.com. Mobile : 9391690609